RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 270 | బుధవారం 30 - 04 - 2025 | ఎడిటర్ : బొమ్మరబోయున వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు : 08 | వెల : 2 రూ/-

## నగరాన్ని అందంగా మార్చండి,

# అతిథులకు అసౌకర్యం కలిగించకండి

- మే 10న ప్రారంభంకానున్న మిస్ వరల్డ్-2025 పోటీలు
- ఏర్పాట్లపై అధికారులతో సీఎం రేవంత్రెడ్డి సమీక్ష
- పోటీలకు వస్తున్న వారికి అసౌకర్యం లేకుండా చూడాలని దిశానిర్దేశం
- హైదరాబాద్‌లో పెండింగ్లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు.



హైదరాబాద్ : ప్రపంచ సుందరి పోటీలకు సర్వం సిద్ధమవుతోంది. మొట్టమొదటి సారిగా మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనుంది. మిస్ వరల్డ్-2025 పోటీలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. మే 10న హైదరాబాద్‌లో ప్రపంచ సుందరి పోటీలు ప్రారంభం కానున్న నేపథ్యంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు జరిగిన ఏర్పాట్లను అధికారులు సీఎంకు వివరించారు. పోటీల్లో పాల్గొనేందుకు సుమారు 140 దేశాల నుంచి ప్రతినిధులు రానున్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సీఎం తెలిపారు. ఎయిర్ పోర్టు, హోటళ్లు, ఈవెంట్లు జరిగే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మిగతా..2లో

## పాకిస్తాన్ విధానాలనే కాంగ్రెస్ అనుసరిస్తోంది



- దేశానికి కీలక సమయంలో ప్రధాని మోదీని కించపరిచేలా కాంగ్రెస్ నేతలు
- పెహల్గాం ఘటన తరువాత దేశమంతటా కోపావేశం మంటలెత్తుతోందని,
- ప్రధానమంత్రి మోదీ స్పష్టంగా పాక్‌కు దిమ్మతిరిగే సమాధానం ఇస్తామని

పాకిస్తాన్ విధానాలను అనుసరిస్తున్నట్టుగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. మిగతా..2లో

## అలా జరుగలేదంటే..

# రాజీనామాలకు సిద్ధంగా ఉండాలి..




హైదరాబాద్ : బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి అధ్యక్షతన పార్టీ రాష్ట్ర పదాధికారులు సమావేశం జరుగుతోంది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బన్సల్ మాట్లాడుతూ జిల్లాల అధ్యక్షులు, పార్టీ కీలక నేతలపై సీరియస్ అయ్యారు. మండల కమిటీలు ఇంకా పూర్తి చేయకపోవడంపై మండిపడ్డారు. మే 15వ తేదీలోగా మండల కమిటీలన్నీ పూర్తి కావాలని ఆదేశించారు. లేదంటే జిల్లాల అధ్యక్షులు రాజీనామాలు చేయల్సి ఉంటుందని సంచలన హెచ్చరిక చేశారు. నకిలీ క్రియాశీలక సభ్యత్వాలు చేయించడంపైనా మండిపడ్డారు. 13 వేల వరకు నకిలీ సభ్యత్వాలు ఉన్నాయని అన్నారు. మిగతా..2లో

## భారాస నేతల నిర్లక్ష్యమే

# 'కాళేశ్వరం'ని దెబ్బతీసింది

- ఎక్కువ కమీషన్లు వస్తాయని గత ప్రభుత్వ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని ఆరోపించారు.
- మేడిగడ్డ నిర్మాణంలో లోపాలపై భారాస ఉన్నప్పుడు కూడా ప్రాథమిక నివేదిక ఇచ్చారు.
- ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఇచ్చిన తర్వాత కూడా భారాస నేతలు సిగ్గుపడటం లేదని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు.



## చరిత్రలో అతి పెద్ద ఆపరేషన్..

## 1000 మంది మావోయిస్టుల కోసం 24 వేల మంది జవాన్స్..



- మార్చి 31, 2026లోగా దేశంలో మావోయిజాన్ని లేకుండా చేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా
- గుట్టలో తలదాచుకున్న 1000 మంది మావోయిస్టుల కోసం జవాన్లు వెతుకుతున్నారు.

అమరావతి : ఈ కాల్పుల్లో ఏప్రిల్ 24వ తేదీన ముగ్గురు మహిళా మావోయిస్టులు చనిపోయారు. వారి బాడీలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అయితే, విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. ముగ్గురి కంటే ఎక్కువ మంది మావోయిస్టులు చనిపోయి ఉంటారని తెలుస్తోంది.

## పాకిస్థాన్‌కు అనుకూలంగా మాట్లాడితే

# అక్కడికే వెళ్లిపోండి

- పహల్గాం అమరులకు నివాళులర్పించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- మధుసూదన్‌రావు ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించిన పవన్
- ఉగ్రఘటనలో జనసేన ఓ కార్యకర్తను కోల్పోయిందని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు.
- యుద్ధ పరిస్థితులు వచ్చినా సిద్ధంగా ఉండాలని మత కలహాలు సృష్టించే వారిపై అప్రమత్తంగా ఉండి ఎదుర్కోవాలని పవన్




అమరావతి : మత ప్రాతిపదికన 26 మందిని చంపినా పాకిస్థాన్‌కు అనుకూలంగా మాట్లాడటం సరికాదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అలా మాట్లాడాలనుకుంటే పాకిస్థాన్‌కే వెళ్లిపోవాలని అన్నారు. మిగతా..2లో

## దేశ భద్రత కోసం స్పైవేర్ ఉపయోగిస్తే తప్పేంటి?..



- భారతదేశంలో వివాదాస్పదమైన 'పెగాసస్' స్పైవేర్ (నిఘా సాఫ్ట్‌వేర్) తయారు చేసింది కూడా ఈ దేశమే.
- దేశంలో విధ్వంసాలు సృష్టిస్తూ, మారణహోమాలు తలపెట్టిన ఉగ్రమూకకు ఈ గోప్యత హక్కు ఎక్కడిది అని ప్రభుత్వం వాదిస్తోంది.

## 'స్విచ్చాఫ్ లైట్స్'కు పిలుపునిచ్చిన అసదుద్దీన్ ఒవైసీ



- వక్ఫ్ సవరణ చట్టాను వ్యతిరేకిస్తూ నిరసన
- రాత్రి తొమ్మిది గంటలకు 15 నిమిషాల పాటు లైట్లు ఆఫ్ చేయాలని పిలుపు
- వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఏఐఎంపీఎల్‌బీ నిరసన కార్యక్రమాలు

వక్ఫ్ సవరణ చట్టం-2025ని నిరసిస్తూ ఈ నెల 30వ తేదీన దేశవ్యాప్తంగా 'లైట్స్ ఆఫ్'కు మజ్లిస్ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పిలుపునిచ్చారు. ఆ రోజున రాత్రి తొమ్మిది గంటలకు లైట్లను స్విచ్చాఫ్ చేయాలని సూచించారు.


ఏఐఎంపీఎల్‌బీ నిరసన కార్యక్రమాలు

వక్ఫ్ సవరణ చట్టం-2025ను రద్దు చేయాలని డిమాండ్

## టార్గెట్ పాకిస్తాన్.. మోడీ నివాసంలో

# రక్షణ మంత్రి, అజిత్ దోవల్ అత్యున్నత భేటీ..

- పహల్గామ్ ఉగ్రవాద దాడిపై పాకిస్తాన్‌ని సరైన ప్రతిస్పందన ఇస్తామని కేంద్రం వార్నింగ్ ఇచ్చింది.
- పహల్గామ్ ఉగ్రదాడి, పాకిస్తాన్‌పై ప్రతీకార చర్యల్లో భాగంగా ఈ రోజు ప్రధాని నరేంద్రమోడీ నివాసంలో ఉన్నతస్థాయి సమావేశం
- పహల్గామ్ దాడిలో 26 మంది టూరిస్టుల్ని పాకిస్తాన్ ఉగ్రవాదులు కాల్చి చంపిన నేపథ్యంలో ఇప్పటికే పాకిస్తాన్‌కి భారత్ తన దౌత్య దెబ్బని చూపించింది.
- సింధు జలాల ఒప్పందం రద్దుతో పాటు పాకిస్తానీయులకు వీసాలు రద్దు చేసింది.



ఢిల్లి : పహల్గామ్ ఉగ్రదాడి, పాకిస్తాన్‌పై ప్రతీకార చర్యల్లో భాగంగా ఈ రోజు ప్రధాని నరేంద్రమోడీ నివాసంలో ఉన్నతస్థాయి సమావేశం జరుగుతోంది. ఈ సమావేశానికి మిగతా..2లో

## అమరావతిని రాష్ట్ర రాజధానిగా ప్రకటించమని

## పార్లమెంటును కోరతాం..



- హైదరాబాద్ రెండు తెలుగు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా ఉండాలనే గడువు ముగిసిందన్నారు.
- రాజధాని అభివృద్ధిలో మే 2 ఒక మైలురాయి అవుతుందని ఆయన అన్నారు.
- అమరావతి రైతులలో ఆత్మవిశ్వాసం నింపడానికి అమరావతిలో ఒక ఇల్లు నిర్మిస్తున్నట్లు ఆయన చెప్పారు.

తమ ప్రభుత్వం అమరావతిని ఏపీ రాజధానిగా చట్టబద్ధత కోసం ప్రయత్నిస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మిగతా..2లో

## 'స్విచ్ఛాఫ్ లైట్స్'కు పిలుపునిచ్చిన అసదుద్దీన్ ఒవైసీ

చేస్తూ అఖిల భారత ముస్లిం పర్సనల్ లా బోర్డు (ఏఐఎంపీఎల్‌బీ) దేశవ్యాప్త ఆందోళనలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఏప్రిల్ 30న 'లైట్స్ ఆఫ్' పేరుతో నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఆ రోజు రాత్రి 9 గంటలకు దేశవ్యాప్తంగా ప్రజలు తమ ఇళ్లు, వాణిజ్య సముదాయాల్లో 15 నిమిషాల పాటు లైట్లను స్విచ్ ఆఫ్ చేసి, ఈ చట్టంపై తమ వ్యతిరేకతను శాంతియుతంగా తెలియజేయాలని బోర్డు కోరింది. ఇటీవల హైదరాబాద్‌లో మజ్లిస్ సహకారంతో 'వక్ఫ్‌ను రక్షించండి, రాజ్యాంగాన్ని కాపాడండి' పేరిట నిర్వహించిన భారీ బహిరంగ సభ విజయవంతం కావడంతో, ఆందోళనను మరింత ఉద్ధృతం చేయాలని ఏఐఎంపీఎల్‌బీ నిర్ణయించింది. ఆ సభకు వేలాది మంది ప్రజలతో పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్, వైసీపీ, డీఎంకే సహా పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. 'వక్ఫ్ రక్షణ' పేరిట చేపట్టిన ఈ ప్రచార కార్యక్రమం జూలై 13న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో భారీ బహిరంగ సభతో ముగియనుంది. ఈ లోగా, కొత్త చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి, దానిని రద్దు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో పలు కార్యక్రమాలను నిర్వహించాలని ఏఐఎంపీఎల్‌బీ ప్రణాళిక సిద్ధం చేసింది. ప్రచార కార్యక్రమాలను ఎలా నిర్వహించాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే దానిపై బోర్డు తమ రాష్ట్ర, జిల్లా విభాగాలకు స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది. అన్ని కార్యక్రమాలు క్రమశిక్షణతో, అహింసాయుతంగా జరగాలని నొక్కి చెప్పింది. "బీజేపీ, దాని మిత్రపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో, ప్రచారానికి సహకారం లభించే అవకాశం ఉండదని, కాబట్టి వీధి ప్రదర్శనలు లేదా బహిరంగ నిరసనలు నిర్వహించకూడదని నిర్ణయించుకున్నాం" అని ఏఐఎంపీఎల్‌బీ అధికార ప్రతినిధి సయ్యద్ ఖాసిం రసూల్ ఇలియాస్ తెలిపారు.

## నగరాన్ని అందంగా మార్చండి, అతిథులకు అసౌకర్యం కలిగించకండి

రాష్ట్రంలోని చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఏర్పాట్ల పర్యవేక్షణకు విభాగాలవారీగా ప్రత్యేక అధికారులను నియమించాలని ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్‌లో పెండింగ్?లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. మిస్ వరల్డ్-2025 ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకు ఏర్పాట్లు, కార్యక్రమాలపై సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్షలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, ప్రత్యేక సీఎస్ జయేష్ రంజన్, డీజీపీ జితేందర్, పోలీస్ కమిషనర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అలా జరుగలేదంటే.. రాజీనామాలకు సిద్ధంగా ఉండాలి..

అంతేకాదు.. బీజేపీ పోరాటాల్లోనూ వేడి తగ్గిందని.. క్షేత్రస్థాయి పోరాటాల్లో వేగం పెంచాలని చెప్పారు. అనంతరం ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు.

### ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రిపేర్ అవ్వలేదేమో: హరీష్ రావు

జూలైలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉండటంతో అందుకు సిద్ధంగా ఉండాలని.. సీనియర్ల సలహాలు, సూచనలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ విమర్శలకు ఏ విధంగా కౌంటర్ ఇవ్వాలో వంటి అంశాలపైనా చర్చించారు. అంతకుముందు కిషన్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కుట్రపూరితంగా వ్యవహరించాయని సీరియస్ అయ్యారు. పోటీ ఎమ్ఐఎమ్, బీజేపీ మధ్య ఉంటే.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రెండూ ఎమ్ఐఎమ్‌కు మద్దతిచ్చాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని.. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలతోపాటు, అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయమని అన్నారు.

## పాకిస్తాన్ విధానాలనే కాంగ్రెస్ అనుసరిస్తోంది

దేశానికి కీలక సమయంలో ప్రధాని మోదీని కించపరిచేలా కాంగ్రెస్ నేతలు సోషల్ మీడియాలో పోస్టులు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. పెహల్గాం ఘటన తరువాత దేశమంతటా కోపావేశం మంటలెత్తుతోందని, ఈ సమయంలో ప్రతిపక్షంగా బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన కాంగ్రెస్ పార్టీ మాత్రం పాకిస్తాన్ మంత్రులు మాట్లాడే భాషలో మాట్లాడుతుండటం దురదృష్టకరమని అన్నారు. పాక్ మంత్రుల మాటల్ని కాంగ్రెస్ నేతలు సమర్థించడమే కాకుండా, వారి ట్వీట్లు పాకిస్తాన్ లోనివారు రీట్వీట్ చేయడమే ఇందుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి మోదీ స్పష్టంగా పాక్‌కు దిమ్మతిరిగే సమాధానం ఇస్తామని చెప్పారని, ఈ సమయంలో దేశ సైన్యం, కేంద్ర ప్రభుత్వానికి అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కానీ కాంగ్రెస్ మాత్రం ప్రధానిని టార్గెట్ చేస్తూ అసభ్యంగా సోషల్ మీడియా పోస్టులు చేస్తోందని, 'గాయబ్' అంటూ పోస్టర్ రూపొందించడం కాంగ్రెస్ లో పెరుగుతున్న అసహనాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీకి బీఆర్ఎస్, కాంగ్రెస్ మద్దతివ్వడాన్ని గుర్తుచేసిన కిషన్ రెడ్డి, మజ్లిస్‌ను ఎదుర్కొనే సత్తా బీజేపీకే ఉందని అన్నారు. రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో మజ్లిస్ - బీజేపీ మధ్యనే ప్రధాన పోటీ ఉంటుందని స్పష్టం చేశారు. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు తరువాత అభివృద్ధి బాటలోకి వెళ్లిందని, కానీ దేశంలోని కొన్ని అంతర్గత శక్తులు మరియు పాక్ శక్తులు ఈ శాంతిని అంగీకరించలేకపోతున్నాయన్నారు. పెహల్గాం ఘటనలో నిర్దోషులైన హిందూ, ముస్లిం పౌరుల్ని కిరాతకంగా హత్య చేయడం దేశాన్ని ఒక్కటిగా కలిపిందన్నారు. దేశం శాంతి, ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిస్తూ, ఉగ్రవాదంపై భారత్ పోరాటం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

## టార్గెట్ పాకిస్తాన్.. మోడీ నివాసంలో రక్షణ మంత్రి, అజిత్ దోవల్ అత్యున్నత భేటీ..

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో పాటు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ హాజరయ్యారు.త్రివిధ దళాధిపతులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి ప్రధాని మోడీ అధ్యక్షత వహిస్తున్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిపై పాకిస్తాన్‌ని సరైన ప్రతిస్పందన ఇస్తామని కేంద్రం వార్నింగ్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. జాతీయ భద్రతపై అత్యున్నత నిర్ణయాధికార సంస్థ అయిన "క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ(సీసీఎస్)" భేటీ జరిగిన కొన్ని రోజుల తర్వాత ఈ సమావేశం జరుగుతోంది. ఈ సమావేశం తర్వాత రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశం జరగనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. దీనికి కూడా ప్రధాని మోడీ అధ్యక్షత వహిస్తారు. ఈ భేటీకి ఐదుగురు సభ్యులు సీసీఎస్‌తో పాటు రవాణా మంత్రి, ఆరోగ్య మంత్రి, వ్యవసాయ మంత్రి , రైల్వే మంత్రి కూడా హాజరవుతారని తెలుస్తోంది. సీసీఎస్‌లో ప్రధానితో పాటు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హెూం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఉన్నారు. పహల్గామ్ దాడిలో 26 మంది టూరిస్టుల్ని పాకిస్తాన్ ఉగ్రవాదులు కాల్చి చంపిన నేపథ్యంలో ఇప్పటికే పాకిస్తాన్‌కి భారత్ తన దౌత్య దెబ్బని చూపించింది. సింధు జలాల ఒప్పందం రద్దుతో పాటు పాకిస్తానీయులకు వీసాలు రద్దు చేసింది. అట్టారి వాఘా బోర్డర్ ని మూసేస్తున్నట్లు ప్రకటించింది.

## భారాస నేతల నిర్లక్ష్యమే 'కాళేశ్వరం'ని దెబ్బతీసింది: ఉత్తమ్



'ఎన్‌డీఎస్ఏ ఎవరు..? వాళ్లెవరు నివేదిక ఇవ్వడానికి' అని కించపరిచేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎక్కువ కమీషన్లు వస్తాయని గత ప్రభుత్వ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల ఎన్‌డీఎస్ఏ ఇచ్చిన నివేదికపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కమీషన్ల కోసం ప్రాజెక్టు అంచనాను భారీగా పెంచుకుంటూ పోయారని మండిపడ్డారు. రూ.80వేల కోట్లకు అనుమతులు తీసుకుంటే.. ఇప్పటికే రూ.లక్ష కోట్లు దాటిపోయిందన్నారు. "వివిధ పేర్లతో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రుణాలు తీసుకున్నారు. అధికశాతం వడ్డీకి స్వల్పకాలిక రుణాలు తీసుకున్నారు. భారాస హయాంలోనే ప్రాజెక్టు నిర్మించారు. వాళ్ల హయాంలోనే కూలిపోయింది. ఎన్‌డీఎస్ఏ అనేది పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పడింది. చట్టం చేసినప్పుడు భారాస ఎంపీలు మద్దతిచ్చారు. బ్యారేజీల భద్రతపై ఎన్‌డీఎస్ఏ అత్యున్నత బోర్డు. దేశంలోని 700 బ్యారేజీల భద్రతను పరిశీలిస్తోంది. వివిధ అంశాల్లో అంతర్జాతీయ స్థాయి నిపుణులతో ఈ బోర్డు ఏర్పాటైంది. తుమ్మడిహట్టి కాదని మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు నిర్మించడమే ప్రధాన లోపమని ఎన్‌డీఎస్ఏ చెప్పింది. మేడిగడ్డ ప్రతిపాదనను సీడబ్ల్యూసీ ప్రారంభంలోనే తోసిపుచ్చింది. బ్యారేజీ పూర్తయిన తొలి ఏడాదిలోనే లోపాలు బయటపడ్డాయి. లోపాలు ఉన్నాయని ఇంజినీర్లు చెప్పినా సరే.. పట్టించుకోకపోవడంతో నష్ట తీవ్రత పెరిగింది. మేడిగడ్డ నిర్మాణంలో లోపాలపై భారాస ఉన్నప్పుడు కూడా ప్రాథమిక నివేదిక ఇచ్చారు. బ్యారేజీ లోపలి భాగంలో నీళ్లు భూమిలోకి పోయి బ్యారేజీ వెలుపలకు వస్తున్నాయి. బ్యారేజీ నిర్మాణానికి మట్టి పరీక్షలు, నాణ్యత పరీక్షలు చేయలేదు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లోనూ సీపేజీ ఉందని ఎన్‌డీఎస్ఏ నివేదిక చెబుతోంది. నిర్మాణం మొదలుపెట్టిన 6 నెలల తర్వాత సీడబ్ల్యూసీకి డీపీఆర్ పంపించారు. ప్రాజెక్టును తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్చవద్దని ఐదుగురు విశ్రాంత ఇంజినీర్లతో కేసీఆర్ ఏర్పాటు చేసిన నిపుణుల బృందమే చెప్పింది. సీడబ్ల్యూసీకి ఇచ్చిన డీపీఆర్‌లో కూడా తర్వాత ఇష్టారాజ్యంగా మార్పులు చేశారు. డీపీఆర్‌కు విరుద్ధంగా కేసీఆర్ ఎలా చెప్తే అలా నిర్మించేశారు. భారాస నేతల నిర్లక్ష్యం, కక్కుర్తి, అవినీతి వల్ల ప్రాజెక్టు పనికిరాకుండా పోయింది" అని ఉత్తమ్ మండిపడ్డారు.

## పాకిస్థాన్‌కు అనుకూలంగా మాట్లాడితే అక్కడికే వెళ్లిపోండి: పవన్ కల్యాణ్

మొదటి పేజీ తరువాయి

మత ప్రాతిపదికన చంపడం సరికాదని అన్నారు. ఇటీవల జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో హాలులో జనసేన పార్టీ తరపున నివాళుల కార్యక్రమం నిర్వ హించారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ఉగ్రవాదం, హింసపై అందరూ ఒకేలా స్పందించాలని అన్నారు. కశ్మీర్ భారత్‌లో భాగమని, ఇలాంటి విషయాలపై ఓట్లు, సీట్ల కోసం మాట్లాడకూడదని చెప్పారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలికి చెందిన మధుసూదన్‌రావు కుటుంబానికి పార్టీ తరఫున రూ.50 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించారు. ఉగ్రఘటనలో జనసేన ఓ కార్యకర్తను కోల్పోయిందని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. సత్యం మాట్లాడాలంటే చాలా ధైర్యం కావాలని చెప్పారు. చనిపోయిన మధుసూదన్‌రావు ఎవరికి హాని చేశారని కుటుంబాన్ని తీసుకొని కశ్మీర్‌కు వెళ్తే చంపేశారని పవన్ అన్నారు. గుర్తింపుకార్డు అడిగి కాల్చి చంపారు: కశ్మీర్ మనది కాబట్టే అక్కడికి వెళ్లామని అలానే ఉగ్రవాదులు గుర్తింపుకార్డు అడిగి కాల్చి చంపారు మధు భార్య చెప్పారని పవన్ తెలిపారు. హిందువులకు ఉన్న దేశం ఇదొక్కటేనని పవన్ తెలిపారు. ఇక్కడ కూడా ఉండొద్దంటే ఎక్కడికి పోవాలని అన్నారు. యుద్ధ పరిస్థితులు వచ్చినా సిద్ధంగా ఉండాలని మత కలహాలు సృష్టించే వారిపై అప్రమత్తంగా ఉండి ఎదుర్కోవాలని పవన్ కల్యాణ్ అన్నారు. కశ్మీర్‌లో జరిగితే ఆ ప్రకంపనలు మనకు తగిలాయని సరిహద్దు నియంత్రణ వద్ద విధులు చాలా కష్టమని అన్నారు. ఉగ్రవాదులను ఎలాంటి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దని వివరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. ఉగ్రవాదుల ఏరివేతలో ప్రతి ఒక్కరూ ఎన్డీయేకు మద్దతుగా నిలవాలి. దేశంలో సహనం ఎక్కువైంది అతి సహనం మంచిది కాదు. కొత్త వ్యక్తుల కదలికలపై నిఘా ఉండాలి.




ఇప్పటికైనా ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలి. తప్పు జరిగినప్పుడు తప్పు అని చెప్పాలి. ముస్లింలపై వివక్ష చూపిస్తే ఇంతమంది ఇక్కడ ఎలా ఉంటారు. శరణార్థులు దేశానికి అదనపు భారం

## చరిత్రలో అతి పెద్ద ఆపరేషన్.. 1000 మంది మావోయిస్టుల కోసం 24 వేల మంది జవాన్స్..

మొదటి పేజీ తరువాయి

మార్చి 31, 2026లోగా దేశంలో మావోయిజాన్ని లేకుండా చేస్తామని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ దిశగా బలంగా అడుగులు ముందుకు సాగుతున్నాయి. మావోయిస్టుల పతనమే లక్ష్యంగా జవాన్లు అరణ్యంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. తెలంగాణ-ఛత్తీస్‌ఘర్ సరిహద్దు ప్రాంతంలోని కర్రెగుట్టలో మావోయిస్టుల కోసం భారీ సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. దాదాపు 24 వేల మంది జవాన్లు కర్రెగుట్టను చుట్టుముట్టారు. 800 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉన్న ప్రాంతం మొత్తం జవాన్ల ఆధీనంలోకి వెళ్లిపోయింది. గుట్టలో తలదాచుకున్న 1000 మంది మావోయిస్టుల కోసం జవాన్లు వెతుకుతున్నారు. లొంగిపోవాలని.. లేకపోతే ముప్పు తప్పదని గుట్టలో దాక్కున్న మావోయిస్టులకు ఇప్పటికే హెచ్చరికలు జారీ అయ్యాయి. జవాన్లు కర్రెగుట్టలోని పలు మావోయిస్టుల స్థావరాలను కనిపెట్టారు. గత వారం రోజుల నుంచి



మావోయిస్టులు, జవాన్ల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి. ఈ కాల్పుల్లో ఏప్రిల్ 24వ తేదీన ముగ్గురు మహిళా మావోయిస్టులు చనిపోయారు. వారి బాడీలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అయితే, విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. ముగ్గురి కంటే ఎక్కువ మంది మావోయిస్టులు చనిపోయి ఉంటారని తెలుస్తోంది. భద్రతా దళాలు అత్యాధునికమైన టెక్నాలజీని ఉపయోగించి ముందుకు సాగుతున్నారు. మావోయిస్టులు, నక్సల్స్ ఉచ్చుల నుంచి తప్పించుకుని సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ తెలంగాణ స్టేట్ కమిటీ ది పీపుల్స్ లిబరేషన్ గోరిల్లా ఆర్మీ , బెటాలియన్ నెంబర్ వన్‌తో పాటు మిగిలిన మావోయిస్టుల గ్రూపుల్ని తుదముట్టించడమే లక్ష్యంగా ఈ సెర్చ్ ఆపరేషన్ సాగుతోంది. 800 చదరపు కిలోమీటర్ల పరిధిలోని ఏరియా మొత్తం మావోయిస్టు ఫ్రీ జోన్ అయ్యే వరకు ఈ సెర్చ్ ఆపరేషన్ కొనసాగనుంది. ఈ సెర్చ్ ఆపరేషన్ సందర్భంగా కమాండో బెటాలియన్ ఫర్ రెసల్యూట్ యాక్షన్, స్పెషల్ టాస్క్ ఫోర్స్, డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్‌లకు చెందిన ముగ్గురు జవాన్లు గాయపడ్డారు. ఐఈడీ పేలుళ్లు సంభవించటంతో వారికి గాయాలు అయ్యాయి. డీ హైడ్రేషన్ కారణంగా మరో ఆరుగురు జవాన్లు ఆస్పత్రి పాలయ్యారు. మావోయిస్టు కదలికలను గుర్తించేందుకు డ్రోన్లు సైతం రంగంలోకి దిగాయి.

## దేశ భద్రత కోసం స్పైవేర్ ఉపయోగిస్తే తప్పేంటి?..

మొదటి పేజీ తరువాయి

నిఘా, గూఢచర్యం.. ఈనాటివి కావు. రాజుల కాలం నుంచే ఇవి ఉన్నాయి. శత్రు దేశ పన్నాగాలను ముందే పసిగట్టడం, ఎత్తుకు పైఎత్తు వేస్తూ తమ దేశాన్ని రక్షించుకోవడం కోసం ప్రతి రాజు, పాలకుడు ఈ గూఢచర్య వ్యవస్థను ఉపయోగించుకున్నారు. అది నేటి ఆధునిక ప్రపంచంలోనూ కొనసాగుతోంది. అలాంటి వ్యవస్థ లేకపోతే అన్ని దిక్కులా శత్రు దేశాలను పెట్టుకున్న ఇజ్రాయిల్ వంటి చిన్న దేశాలు మనుగడ సాగించలేవు. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన నిఘా వ్యవస్థ కలిగిన దేశంగా ఇజ్రాయిల్ అవతరించడానికి బహుశా ఇది కూడా ఒక కారణం కావొచ్చు. ఈ ఉపోద్ఘాతం అంతా ఎందుకు అంటే.. భారతదేశంలో వివాదాస్పదమైన 'పెగాసస్' స్పైవేర్ (నిఘా సాఫ్ట్‌వేర్) తయారు చేసింది కూడా ఈ దేశమే. నిఘా సంస్థలకు బలమైన ఆయుధంగా మారిన ఈ స్పైవేర్‌ను కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ తన రాజకీయ ప్రత్యర్థులు, జర్నలిస్టులు, యాక్టివిస్టులపై ప్రయోగిస్తుంది అంటూ నాలుగేళ్ల క్రితం దేశంలో నానా రచ్చ జరిగింది. కొందరు దీనిపై సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టును సైతం ఆశ్రయించగా.. అది ఇప్పుడు తాజాగా మరోసారి తెరపైకి వచ్చింది. ఈసారి స్పైవేర్ వినియోగాన్ని సమర్థిస్తూ సుప్రీంకోర్టు వ్యాఖ్యానించడం చర్చనీయాంశంగా మారింది.

### 'పెగాసస్' వివాదం.. పుట్టు పూర్వోత్తరాలు

పెగాసస్ అనేది అత్యంత ఆధునిక, శక్తివంతమైన నిఘా సాఫ్ట్‌వేర్. దీని ద్వారా దేశ వ్యతిరేక శక్తుల కమ్యూనికేషన్ ఏ రూపంలో ఉన్నా సరే ట్రాక్ చేయవచ్చు. తద్వారా వారి కుట్రలు, పన్నాగాలను ముందుగానే పసిగట్టి జాగ్రత్తలు చేపట్టవచ్చు. అయితే ఈ పెగాసస్ అస్త్రాన్ని బీజేపీ తన రాజకీయ ప్రత్యర్థులైన కాంగ్రెస్ సహా వివిధ విపక్ష పార్టీలపై ప్రయోగిస్తుందని, ఆ జాబితాలో జర్నలిస్టులు, సోషల్ యాక్టివిస్టులతో పాటు మరికొందరు ప్రముఖులు కూడా ఉన్నారని పేర్కొంటూ 2021లో ఒక అంతర్జాతీయ పత్రిక కథనం ప్రచురించింది. దీంతో దేశమంతటా ప్రతిపక్ష రాజకీయ పార్టీలు, కొన్ని మీడియా సంస్థలు గగ్గోలు పెట్టాయి. తమ వ్యక్తిగత గోప్యతకు భంగం వాటిల్లేలా కేంద్ర



ప్రభుత్వం వ్యవహరిస్తోందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఆందోళనలు జరిగాయి. కొందరు ఈ విషయాన్ని సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొస్తూ పిటిషన్లు దాఖలు చేశారు. ఆ కేసు నాలుగేళ్లుగా కొనసాగుతూ తాజాగా మంగళవారం విచారణకు వచ్చింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్. కోటీశ్వర్ సింగ్‌తోకూడిన ధర్మాసనం అన్ని పిటిషన్లపై విచారణ జరిపింది. ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు.

### దేశద్రోహులపై స్పైవేర్ ప్రయోగిస్తే తప్పేంటి?

కేసు గత విచారణలో భాగంగా పెగాసస్ స్పైవేర్ వినియోగం, దుర్వినియోగంపై సాంకేతిక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు నివేదికను అందజేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. 2022 ఆగస్టులో నిపుణుల బృందం ఈ అంశంపై సమగ్రంగా అధ్యయనం చేసి నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించింది. అయితే కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ ఆ నివేదికను బహిర్గతం చేయడం లేదని ఆరోపిస్తూ పిటిషనర్ తరఫు న్యాయవాదులు ధర్మాసనం దృష్టికి తీసుకొస్తూ.. వెంటనే ఆ నివేదికను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ జోక్యం చేసుకుంటూ.. "దేశ భద్రత కోసం స్పైవేర్ వినియోగిస్తే తప్పేంటి?" అని ప్రశ్నించారు. దేశ వ్యతిరేక శక్తులపై ఈ నిఘా సాఫ్ట్‌వేర్ ప్రయోగిస్తే ఎలాంటి తప్పులేదని, అయితే దాన్ని ఎవరిపై ప్రయోగిస్తున్నారన్నదే ఇక్కడ ప్రశ్న అని అన్నారు. దేశ భద్రత విషయంలో ఏమాత్రం రాజీపడకూడదని కూడా ఆయనన్నారు. ఉగ్రవాదులు గోప్యత హక్కును కోరలేరని, అయితే సామాన్య పౌరుల గోప్యతకు భంగం వాటిల్లితే తాము దర్యాప్తు జరిపిస్తామని పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి ఘటనను ధర్మాసనం పరోక్షంగా ప్రస్తావించింది. ప్రస్తుతం దేశం ఎలాంటి పరిస్థితుల్లో ఉందో గమనిస్తూ.. మనం అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు వెల్లడించింది. దేశ భద్రత, సార్వభౌమాత్వానికి సంబంధించిన నివేదిక, సమాచారాన్ని బహిర్గతం చేయడం సరికాదని ఘాటుగా స్పందించింది. ఎట్టిపరిస్థితుల్లో ఈ నివేదిక ప్రజా సమూహంలో చర్చించుకునే పబ్లిక్ డాక్యుమెంట్‌గా మారకూడదని అభిప్రాయపడింది.

### పెగాసస్ స్పైవేర్ అంటే ఏమిటి?

పెగాసస్ అనేది ఇజ్రాయిల్ దేశానికి చెందిన గ్రూప్ రూపొందించిన అత్యంత అధునాతన స్పైవేర్. ఇది స్మార్ట్‌ఫోన్‌లలోకి చొరబడి కాల్స్, మెసేజ్‌లు, ఈ-మెయిళ్లు, ఫొటోలు, లొకేషన్ డేటాను సేకరించగలదు. ఇది "జీరో-క్లిక్" దాడులను నిర్వహించగలదు. అంటే యూజర్ ఎటువంటి లింక్‌ను క్లిక్ చేయకుండానే ఫోన్ హ్యాక్ అవుతుంది. ఈ సాఫ్ట్‌వేర్ ఉగ్రవాదాన్ని ఎదుర్కోడానికి, దేశ వ్యతిరేక కుట్రలను ముందే పసిగట్టడానికి మాత్రమే తాము ప్రభుత్వాలకు అందజేస్తున్నామని గ్రూపు తెలియజేసింది. మొత్తమ్మీద భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రసాదించిన వ్యక్తిగత గోప్యత హక్కును ఈ స్పైవేర్ ఉల్లంఘిస్తుంది అనేది పిటిషనర్ల వాదన కాగా.. దేశంలో విధ్వంసాలు సృష్టిస్తూ, మారణహెూమాలు తలపెట్టిన ఉగ్రమూకకు ఈ గోప్యత హక్కు ఎక్కడిది అని ప్రభుత్వం వాదిస్తోంది. సుప్రీంకోర్టు సైతం కేంద్ర ప్రభుత్వ వాదనను సమర్థిస్తూ ఉగ్రవాదులకు గోప్యత హక్కు లేనే లేదని తెగేసి చెప్పింది. అయితే దీన్ని ఎక్కడైనా దుర్వినియోగం చేస్తే తాము దర్యాప్తు జరిపించి తగిన చర్యలు తీసుకుంటామని పిటిషనర్లకు భరోసా ఇచ్చింది.

## అమరావతిని రాష్ట్ర రాజధానిగా ప్రకటించమని పార్లమెంటును కోరతాం..

మొదటి పేజీ తరువాయి

ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం వివరాలను తనిఖీ చేస్తామని, అమరావతిని రాష్ట్ర రాజధానిగా ప్రకటించమని పార్లమెంటును కోరతామన్నారు. బాబు అమరావతి రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఈ విషయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. హైదరాబాద్ రెండు తెలుగు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా ఉండాలనే గడువు ముగిసిందన్నారు. అమరావతిని ఏపీ రాజధానిగా ప్రకటించడంలో ఎలాంటి అడ్డంకులు ఉండకపోవచ్చని చంద్రబాబు అన్నారు. ఉండవల్లిలోని తన ఇంట్లో అమరావతి రైతులు మరియు మహిళలతో సీఎం సమావేశమయ్యారు. అమరావతి పనులను తిరిగి ప్రారంభించే కార్యక్రమానికి రైతులు, వారి కుటుంబాలను సీఎం ఆహ్వానించారు. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అమరావతిని ఏపీ ఏకైక రాజధానిగా మార్చాలని రైతులు బాబును అభ్యర్థించారు. కూటమిలో భాగస్వాములుగా ఉన్నందున మోదీ బాబు మాట వింటారని రైతులు విశ్వాసం వ్యక్తం చేశారు. అది వారి పరిధిలోని అంశం కాదని బాబు వారికి చెప్పారు. మేము డిమాండ్ చేయలేము, కానీ పరస్పర చర్చల ద్వారా దానిని పొందుతామని బాబు అన్నారు. రాజధాని అభివృద్ధిలో మే 2 ఒక మైలురాయి అవుతుందని ఆయన అన్నారు. వారి త్యాగాలను రాబోయే సంవత్సరాల్లో ప్రజలు గుర్తుంచుకుంటారని ఆయన రైతులకు చెప్పారు. సమావేశంలో రైతుల వివిధ సందేహాలను కూడా ముఖ్యమంత్రి నివృత్తి చేశారు. అమరావతి రైతులలో ఆత్మవిశ్వాసం నింపడానికి అమరావతిలో ఒక ఇల్లు నిర్మిస్తున్నట్లు ఆయన చెప్పారు. పొరుగు గ్రామాల్లో అదనపు భూములు సేకరించడం గురించి రైతులు ప్రస్తావించినప్పుడు, అంతర్జాతీయ విమానాశ్రయం మరియు క్రికెట్ స్టేడియం కోసం అది అవసరమని బాబు అన్నారు. ఈ సేకరణ భూమి ధరలను పెంచుతుందని, హైదరాబాద్‌లో కోసం అదనపు భూమిని సేకరించినప్పుడు, అది శంషాబాద్ చుట్టూ ఉన్న రియాల్టీకి సహాయపడిందని చంద్రబాబు హామీ ఇచ్చారు. రైతుల ప్రయోజనాలకు హాని కలిగించేలా ఏమీ చేయబోమని చంద్రబాబు చెప్పారు. కృష్ణా నదిపై మరో 3-4 వంతెనలు, లోపలి, బయటి రింగ్ రోడ్లు త్వరలో వస్తాయని ఆయన చెప్పారు. అమరావతి కోసం మరణించిన రైతుల కోసం స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలని రైతులు అడిగినప్పుడు, శాతవాహనుల నుండి రైతుల పోరాటం వరకు ప్రయాణాన్ని ప్రదర్శించే మ్యూజియం నిర్మిస్తామని బాబు చెప్పారు.

## తులసి ఆకులతో కషాయం

తులసి ఆకులతో కషాయం ఇలా తయారు చేసి తరచూ తాగండి.. ఎన్నో వ్యాధులను తగ్గించుకోవచ్చు.. సీజన్లు మారినప్పుడు సహజంగానే చాలా మందికి దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తుంటాయి. కొందరు జ్వరంతో కూడా బాధపడుతుంటారు. అయితే రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటే ఇలాంటి చిన్నపాటి అనారోగ్య సమస్యలు రాకుండా ముందుగానే జాగ్రత్త పడవచ్చు. కరోనా సమయంలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారిపై కోవిడ్ మహమ్మారి ఎలాంటి ప్రభావం చూపించిందో అందరికీ తెలిసిందే. కనుక ఎప్పుడైనా సరే ఇమ్యూనిటీ పవర్ అధికంగా ఉంటే రోగాలకు ఎలాంటి భయం చెందాల్సిన పనిలేదు. ఈ క్రమంలోనే రోగ నిరోధక శక్తిని పెంచే ఒక కషాయం గురించి ఇప్పుడు తెలుసుకుందాం. దీన్ని తయారు చేయడం చాలా సులభం. మన వంట ఇంట్లో లభించే పదార్థాలతోనే సహజసిద్ధంగా ఈ కషాయాన్ని తయారు చేసి తరచూ తాగవచ్చు. దీంతో ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. ఇక ఆ కషాయం ఎలా తయారు చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. నాలుగు గ్లాసుల నీటిలో అర టీస్పూన్ పసుపు, ఒక చిన్న దాల్చిన చెక్క ముక్క, నాలుగైదు తులసి ఆకులు, కొన్ని మిరియాలు, 2 లవంగాలు, కొద్దిగా వాము, యాలకులు వేసి ఆ నీటిని స్టవ్‌పై పెట్టి బాగా మరిగించాలి. నీరు 2 గ్లాసులు అయ్యే వరకు మరిగిస్తే చిక్కని కషాయం రెడీ అవుతుంది. దీన్ని రోజుకు ఒక కప్పు మోతాదులో తాగాలి. ఈ కషాయం చేయడం చాలా సులభం. ఒకసారి తయారు చేసి 4 రోజుల వరకు నిల్వ చేసి దాన్ని రోజూ కాస్త వేడి చేస్తూ తాగవచ్చు. ఇందులో వాడే పదార్థాలు అన్నీ సహజసిద్ధమైనవే. కనుక ఈ కషాయాన్ని తాగితే మనకు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉండవు. ఈ కషాయాన్ని తాగితే అనేక ప్రయోజనాలు పొందవచ్చని ఆయుర్వేదం చెబుతోంది.

తులసి కషాయాన్ని తాగడం వల్ల శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా శరీరం పోరాటం చేస్తుంది. ముఖ్యంగా సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ సమస్యల నుంచి బాధపడుతున్నవారు ఇంగ్లిష్ మెడిసిన్లను వాడే బదులు ఈ కషాయాన్ని తయారు చేసి రోజుకు 2 సార్లు తాగితే ఫలితం ఉంటుంది. తులసి కషాయాన్ని సేవిస్తుంటే గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం పోతుంది. శ్వాస మార్గాల్లో ఉండే అడ్డంకి పోయి గాలి సరిగ్గా ఆడుతుంది. ఊపిరితిత్తుల వాపు తగ్గుతుంది. ఈ కషాయంలో విటమిన్లు ఎ, సి, కె అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. దీంతో రోగాల నుంచి రక్షణ లభిస్తుంది.

తులసి కషాయాన్ని తాగడం వల్ల జీర్ణ వ్యవస్థకు సైతం ఎంతో మేలు జరుగుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆకలి పెరుగుతుంది. తులసి కషాయాన్ని తాగితే ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది.

# కింది స్థాయిలో కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించడం బాధ్యత

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లో నిజాయితీగా పనిచేసిన వారిని గుర్తించి అవకాశం కల్పించాలి

పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలి

రాష్ట్రంలో ప్రభుత్వం ఎన్నో అద్భుతమైన పథకాలు అమలు చేస్తుంది

బిఆర్ఎస్ గత 10 సంవత్సరాలు అబద్దాలతో అధికారం లో ఉంది

బిఆర్ఎస్ ,బిజెపి సోషల్ మీడియా ప్రచారాలను తిప్పి కొట్టాలి

ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 29 :** కింది స్థాయిలో కష్టపడిన కార్యకర్తలను, గుర్తించడం నాయకుల బాధ్యత అని , ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి బోధించారు . మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ క్రియాశీల కార్యకర్తల సమావేశం లో పాల్గొని ప్రసంగించారు.ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ మాట్లాడుతూ,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ,పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త నిరంతరం కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం ఇప్పటివరకు ఎన్నికల లో నిజాయితీగా పనిచేసిన నాయకులు ,కార్యకర్తలను గుర్తింపు ఇచ్చి అవకాశం కల్పించాలన్నారు.పార్టీలో వారికి సముచిత స్థానం కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు.బీఆర్ఎస్ గత పది సంవత్సరాలు అబద్ధాలు చెప్పి అధికారం చలాయించింది అని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో ఎన్నో అద్భుతమైన పథకాలు అమలు చేస్తుందని గుర్తు చేశారు. ప్రజలలోకి తీసుకుపోయి విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు.ముఖ్యంగా సన్న బియ్యం పథకం అద్భుతంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, రాజీవ్ యువ వికాసం వంటి అద్భుతమైన పథకాలు రాబోతున్నాయని, ఇటువంటి ప్రభుత్వ పథకాల్ని ప్రజల లో కి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకులు కార్యకర్తలది అని సూచించారు. ఇంకా ఎన్నో ప్రజలకు ఉపయోగపడే పథకాలు త్వరలో రాబోతున్నాయని తెలిపారు.గ్రామ స్థాయిలో నుంచే పార్టీలో ఎలాంటి లోపాలు లేకుండా నాయకులు, కార్యకర్తలు పరిశీలిస్తూ, బ్లాక్ స్థాయి నుంచి కమిటీలు ఏర్పాటు చేసి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్, బీజేపీలు సోషల్ మీడియాలో చేస్తున్న అసత్య ప్రచారాలను నాయకులు, కార్యకర్తలు కలిసి తిప్పికొట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి తుంగతుర్తి ఎమ్మెల్యే లు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , మందల సామ్యేల్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ లు బర్రె జహంగీర్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు జిల్లాలోని ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కష్టపడి పని చేస్తే గుర్తింపు లభిస్తుంది



**బన్సీలాల్ పేట్, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 29 :** సమయం విలువ తెలుసుకొని, కష్టపడి పని చేస్తే ప్రతి ఒక్కరూ సక్సెస్ కావచ్చని, అలాంటి వారికి తప్పకుండా తగిన గుర్తింపు లభిస్తుందని రెయిన్ బో డెవలపర్స్ అండ్ ఆగ్రో ఫార్మ్స్ మార్కెటింగ్ డైరెక్టర్ బెల్లి జనార్ధన్ అన్నారు. సంస్థ కార్యాలయంలో మంగళవారం గత నెలలో చక్కటి ప్రతిభ కనబరిచిన మార్కెటింగ్ సిబ్బందిని ఆయన సన్మానించి అభినందనలు తెలిపారు. ప్రతి వ్యక్తికి జీవితంలో ఏదైనా సాధించాలని లక్ష్యం ఉండాలని, అందుకోసం ప్రణాళిక బద్ధంగా, సీనియర్ల సలహాలను తీసుకొని పనిచేస్తే అద్భుతమైన సేల్స్ చేయవచ్చని ఆయన సూచించారు. మార్కెటింగ్ లో సరికొత్త విధానాలను అవలంబించాలని, తమ ప్రతిభతో విజయం సాధించినప్పుడు లభించే సంతృప్తి ఎంతో గొప్పదని ఆయన అన్నారు. ఏదైనా సాధించాలంటే నిరంతర ప్రయత్నం కొనసాగించాలని, ఎదురయ్యే సవాళ్లను దీటుగా ఎదుర్కోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లీడర్లు బి కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, స్వామి, హరికృష్ణ, సభ్యులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ పై స్పందించిన మంత్రి సీతక్క



**ములుగు తెలంగాణ సేన :** ఆదివాసీల ప్రయోజనాల దృష్టిలో ఆపరేషన్ కగార్ ను తక్షణం నిలిపివేయాలి.శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యం గా ఉండాలి.తెలంగాణ చత్తీస్గఢ్ సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం నెలకొనాలి.మధ్య భారతంలోని ఆదివాసి ప్రాంతాలు రాజ్యాంగం లోని షెడ్యూల్ 5 పరిధిలోకి వస్తాయి.అక్కడ ఆదివాసీలకు ప్రత్యేక హక్కులుంటాయి.ఆదివాసి ప్రాంతాల్లో ప్రత్యేక పరిపాలన విధానాలు ఉంటాయి.అందుకే ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి వారి శాంతియుత జీవన విధానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలి.ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడే వ్యవహరించాలి.బల ప్రయోగంతో కాకుండా, చర్చల ద్వారా సమస్య పరిష్కారం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలనీ ఆదివాసి బిడ్డగా కోరుకుంటున్నాను.ఆదివాసీల హక్కులను ఎవరూ కాలరాయవద్దు.ఆ జాతి బిడ్డగా ఆది వాసులకు అండగా నిలుస్తాను.ఆపరేషన్ కగార్ తో ఆదివాసీలు తీవ్రభయాందోళనతో ఉన్నారు.మావోయిస్టుల శాంతి చర్చల ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించాలి.రెండు వైపుల ప్రాణ నష్ట నివారణకు శాంతి చర్చలు మార్గం చూపుతాయని మంత్రి సీతక్క అన్నారు.

# వరదరాజ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు ముస్తాబు



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం వరదరాజపురంలో వెలసిన పురాతన ఆలయం వరదరాజస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు శరవేగంగా పనులు కొనసాగుతున్నాయి, ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ప్రొద్దుటూరు బాలకృష్ణ మాట్లాడుతూ వరదరాజస్వామి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని పురాతన ఆలయం శ్రీ వరదరాజస్వామి ఆలయం పునర్నిర్మాణంలో భాగంగా, ఆలయంలో విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమ మహోత్సవం వైభవంగా నిర్వహించడం జరుగుతుందని కంచి లో ఉన్నటువంటి స్వామిని పోలిన విగ్రహాలను ఇక్కడ, వేద పండితుల ఆధ్వర్యంలో పునః ప్రతిష్ట చేయడం జరుగుతుందని మంగళవారం నుండి ప్రారంభమయ్యే ఆలయ బ్రహ్మోత్సవాలు వారం రోజులు వేడుకలు జరుగుతాయని, వరదరాజస్వామి విగ్రహ పునః ప్రతిష్ట మహోత్సవంలో అందరు పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు.

# అన్నదాతలకు అండగా నిలబడాలి. ఇది ప్రతి ఒక్కరి బాధ్యత గా గుర్తించాలి

కలెక్టర్ హనుమంతరావు

కొనుగోలు చేసిన ధాన్యం ను ఎగుమతి సత్వరమే చేపట్టాలి

**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 29 :** అన్నదాతలకు అండగా నిలబడడం ఇది ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని కలెక్టర్ హనుమంతరావు పిలుపునిచ్చారు.వలిగొండలో కలెక్టర్ చే అభినందనలతో పాటు సన్మానం పొందిన ఆదర్శ రైతులు వెంకటేష్ తో పాటు తండ్రి అంజయ్య. వేసవికాలంలో తోటి అన్నదాతలకు నేనున్నానని అంటూ కలెక్టర్ పిలుపుతో స్వయంగా ముందుకు వచ్చి ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో కొనుగోలు కేంద్రంలో ఉన్న రైతులకు, హమాలీలకు సిబ్బందికి చల్లని మజ్జిగ ఇచ్చేందుకు ముందుకు వచ్చిన ఆదర్శ రైతు వెంకటేష్.రైతు వెంకటేష్ ఏర్పాటు చేసిన మజ్జిగను స్వయంగా రైతులకు అందించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు.ఈ సందర్భంగా అన్నదాతలైన వెంకటేష్ తో పాటు , తండ్రి అంజయ్య ని సన్మానం చేసి ప్రత్యేకంగా అభినందనలు తెలిపిన జిల్లా కలెక్టర్.కొనుగోలు కేంద్రాలలో ప్రత్యేకంగా అన్నదాతలకు మజ్జిగ ఇచ్చేందుకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చిన కలెక్టర్ తేమశాతం 17 వచ్చేవరకు రైతులు కొనుగోలు కేంద్రాలలోనే పడిగాపులు కాస్తారని, వేసవికాలం అయినందున ఎండ తీవ్రతకు వడదెబ్బ తగలకుండా చల్లని మంచినీరు ఏర్పాటు చేశాం.కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రవాణా చేయాలి.ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల తీరు మరింత మెరుగుపరచుకోవాలని సూచించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు మంగళవారం వలిగొండ మండలం ఎదుల్లగూడెం లోని పిఏసిఎస్ కేంద్రం , రామన్నపేట మండలం బోగారం లోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలను జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి రైతులతో మాట్లాడారు.ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఆరబెట్టుకున్న నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తేవాలన్నారు. ధాన్యం నిల్వలు పెరుకుపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కాంటావేసిన ధాన్యాన్ని ఎగుమతి సత్వరమే చేపట్టాలన్నారు. హమాలీలు కొరత లేకుండా కొనుగోలు కేంద్రాల నిర్వహకులు చర్యలు తీసుకుంటూ కాంటాలు పెట్టి ధాన్యం సకాలంలో రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.రైతులు తెచ్చిన ధాన్యం తేమ శాతాన్ని కలెక్టర్ స్వయంగా మాయిశ్చర్ మీటర్ ద్వారా పరిశీలించారు. తేమ శాతాన్ని పరిశీలిస్తూ రైతులను ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిర్వహణ తీరు ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు.కొనుగోళ్ల నిర్వహణను సిబ్బంది సజావుగా నిర్వహిస్తున్నారా, ఏమైనా ఇబ్బందులు పెడుతున్నారా, అని ప్రశ్నించారు. వేసవికాలంలో నీడకు టెంట్, త్రాగునీరు తప్పనిసరిగా ఏర్పాటు చేస్తామన్నారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వడదెబ్బ తగలకుండా ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్, మజ్జిగ ఏర్పాటు చేయాలని సంబందిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన వెంటనే అధికారుల దృష్టికి తేవాలని కలెక్టర్ రైతులకు సూచించారు.కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం వివరాలను సిబ్బంది రికార్డులలో నమోదు చేస్తూ తేమశాతం వచ్చే వరకు రోజువారీగా రైతుకు తెలియ పరచాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాబ్ లో తక్షణమే నమోదు చేయాలన్నారు.కలెక్టరు వెంట ఆదర్శ రైతు వెంకటేష్, అంజయ్య, ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ పరుశురామ జయంతి వేడుకలు



**తెలంగాణ సేన :** శ్రీ పరుశురామ జయంతి పురస్కరించుకుని మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ సత్యసాయి బాబా ఆలయంలో,గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య ఆధ్వర్యంలో శ్రీ పరుశు రామ జయంతి వేడుకలు నిర్వహించారు, బ్రహ్మశ్రీ తిగుళ్ల సనాతన సారథి శర్మ కృష్ణ యజుర్వేద పండితులు ఆధ్వర్యంలో ధార్మిక ప్రవచనాలు నిర్వహించారు, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు మహా అన్న ప్రసాదం అందజేశారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణ సంఘం సమాఖ్య అధ్యక్షులు దేశపతి శంకర్ శర్మ, కార్యదర్శి ఆర్ రవీందర్ రావు,కోశాధికారి కృష్ణమూర్తి శర్మ, యువ వాణి పరిషత్ అధ్యక్షులు విఠల సాయి, కృష్ణ శర్మ, కోశాధికారి నందగిరి శ్యాం ప్రసాద్ శర్మ ,కోశాధికారి రాఘవెంధర్ రావు,పురోహితులు దేశపతి రాజశేఖర్ శర్మ, విటాల నరసింహారామ శర్మ, చాడ నంద బాబా శర్మ, అమరవాది నిరంజన్ శర్మ , రాయరావు విశ్వేశ్వరరావు,బ్రాహ్మణ సంఘం సమాఖ్య సభ్యులు,మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం..పేద రైతుల చుట్టం..

భూభారతితో భూ వివాదాలన్నీ పరిష్కారం.

నవాబ్ పేట్ సదస్సులో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి గారు, అడిషనల్ కలెక్టర్ గారు, ఆర్డీవో గారు.జడ్చర్ల ఏప్రిల్ 29, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న భూభారతి చట్టం పేదల రైతులు, ప్రజల చుట్టం అనీ, దీని ద్వారా రాష్ట్రంలోని భూ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం నవాబ్ పేట్ మండల కేంద్రంలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో అప్పటి ఎమ్మెల్యేలు నిరుపేదల భూములను కబ్జాలు చేసి వేలకోట్లు సంపాదించారని విమర్శించారు. పేద ప్రజల భూములకు పట్టా పాస్ బుక్ లు ఇవ్వకుండా ఎన్నో రకాలుగా వారిని ఇబ్బందులకు గురి చేశారని గుర్తు చేశారు. భూభారతి చట్టం రైతుల చట్టం, భూ వివాదల శాశ్వత పరిష్కారానికి తెచ్చిందే భూ భారతి చట్టం అని పేర్కొన్నారు.ప్రతి వ్యక్తికి ఆధార్ లాగా, ప్రతి భూమికి భూదార్ కార్డుని ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు.భూమి రికార్డులను మోసపూరితంగా మార్చి ప్రభుత్వ ,భూధాన్, అసైన్డ్, దేవాదాయ, భూములను ఎవరైనా పట్టా చేసుకుంటే వాటిని రద్దు చేసేలా సీసీఎల్ఏ కి అధికారాలు ఉంటాయన్నారు. కొత్త చట్టంలో అప్పీలు వ్యవస్థ తెచ్చామని, ఎవరి భూమి అయిన వేరే వాళ్ళకు తప్పుగా నమోదైతే ఎమ్మార్వో, ఆర్డీవో, జేసీ, కలెక్టర్ కు అప్పీలు చేసుకొని పరిష్కరించుకోవచ్చొని అన్నారు. ప్రతి సమస్య పరిష్కారానికి నిర్ణీత గడువు ఉంటుందని, ఆ గడువులోపుగానే సమస్యలు పరిష్కారమౌతాయని, అందుకే భూ భారతి చట్టం వచ్చాక రైతులు తమ భూ సమస్యల పరిష్కారానికి అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని అభిప్రాయపడ్డారు. ప్రతి గ్రామానికి గ్రామ పరిపాలన అధికారులను నియమించడంతో రైతులకు అన్ని సమస్యలు గ్రామంలోనే పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. జూన్ నెలలో ప్రతి గ్రామంలో అధికారులు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసి రైతులకు, ప్రజలకు అన్ని సేవలు అందించేలా ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకొచ్చిందని అనిరుధ్ రెడ్డి వివరించారు. ధరణి వల్ల రైతులు, భూ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త ఆర్ఓఆర్ చట్టం భూభారతితో సులభంగా పరిష్కారం అవుతుందన్నారు. ధరణి రిజిస్ట్రేషన్ లో పొరపాటు జరిగిన సరిదిద్దుకునే అవకాశం ఉండేది కాదని, పేద రైతులు కోర్ట్ల చుట్టూ తిరగాల్సి వచ్చేదాని వ్యాఖ్యానించారు. ధరణి వల్ల అన్నదమ్ములు, కుటుంబ సభ్యుల మధ్య తగాదాలు పెట్టిందని వివరించారు. ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టం మొత్తం పారదర్శకంగా ఉంటుందని అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఈ చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని, తమ సమస్యలను పరిస్కరించుకోవాలని కోరారు. వచ్చే వారం నుండి ప్రతి సోమవారం ఒక్కొక్క మండల కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకుంటానని అన్నారు.

# దాతలు ముందుకు వచ్చి రైతుల కు మజ్జిగ అందించి దాతృత్వాన్ని చాటుకోవాలి

పంపిణీకి ముందుకు వచ్చిన ఆదర్శ రైతు వెంకటేష్ అతని తండ్రి అంజయ్య ను అభినందించి సన్మానించారు.

కలెక్టర్ హనుమంతరావు




**భువనగిరి ప్రతినిధి,తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 29 :** దాతలు ముందుకు వచ్చి రైతుల కోసం ప్రత్యేకంగా మజ్జిగ అందించి ,దాతృత్వాన్ని చాటుకోవాలని ,కలెక్టర్ హనుమంతరావు పిలుపునిచ్చారు. మంగళవారం పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి , రైతులకు స్వయంగా మజ్జిగ పంపిణీ చేసారు.కలెక్టర్ పిలుపుమేరకు రైతులకు మజ్జిగ పంపిణీ చేసేందుకు ఆదర్శ రైతు వెంకటేష్ ముందుకు రావడం అభినందనీయమన్నారు.వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా.మజ్జిగ ఉపయోగ పడుతుందన్నారు.తోటి రైతులు రైతు వెంకటేష్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు రావాలన్నారు.ఈ సందర్భంగా ఆదర్శంగా నిలిచిన రైతు వెంకటేష్ ను అభినందిస్తూ వెంకటేష్ తో పాటు అతని తండ్రి అంజయ్య ని కలిపి కలెక్టర్ సన్మానించారు. ఎండాకాలంలో రైతులు ఇబ్బంది పడకుండా ఉండాలంటే తోటి రైతుల సహకారం ఎంతో అవసరం అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులు ధాన్యం దగ్గరే ఉండి ధాన్యాన్ని చూసుకుంటారని రైతులు బయటికి వెళ్లే పరిస్థితి ఉండదని, అందుకోసం వేడిని తట్టుకునేలా మజ్జిగ ద్రావణం అవసరమన్నారు. రైతుల కోసం ప్రత్యేకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నీడ, చల్లని మంచినీరు, ఓ.ఆర్.ఎస్.ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ విస్తృతస్థాయి సమావేశం




**తెలంగాణ సేన న్యూస్ :** ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించడం జరిగినది. ఈ సదస్సుకు స్వాగత ఉపన్యాసం డాక్టర్ వెంకటీ గల్ల వెంకట్, సభా అధ్యక్షత గాదే వెంకట్ వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గడ్డం మల్లేష్ మాజీ యూజీసీ డీన్, పానుగోటి కృపాకర్ మాదిగ సీనియర్ నాయకులు, విద్యా కమిషన్ నెంబర్ చారకొండ వెంకటేష్, సి.బి. ప్రసాద్,డాక్టర్ మేడి రమణ మాదిగ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, డాక్టర్ నంద్రు నరసింహ రావు మాదిగ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు,ఉపకులాల రాష్ట్ర అధ్యక్షులు బైరి వెంకటేష్ తదితరులు హాజరై వారు మాట్లాడుతూ వర్గీకరణ తర్వాత మాదిగ, మాదిగ ఉపకులాలు ఆర్థిక రాజకీయ ఉద్యోగ రంగాలలో అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని ఈ వర్గీకరణ ద్వారా విద్యా, ఉద్యోగ అవకాశాలు మాత్రమే చదువుకున్నవారికి మాత్రమే ఉపయోగపడుతుంది. మిగతా చదువులేని వర్గాలు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలో పూర్తిస్థాయిలో వినియోగించుకొని అభివృద్ధి పనులు అభివృద్ధి చెంది తన యొక్క బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని వివరించడం జరిగింది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు, ఈ యొక్క మాదిగల బతుకులను చూసి చెలించి 30 సంవత్సరాల వర్గీకరణ అంశాన్ని అసెంబ్లీలో ఆమోదింపజేసినందుకు వారికి మరియు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు, వర్గీకరణ అంశాన్నీ పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించినటువంటి ఆరోగ్యశాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ గారికి ప్రత్యేక ధన్యవాదాలు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘాలు నాయకులు, విద్యార్థులు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ గురించి ముఖ్య అతిథులు వివరించడం జరిగింది. వర్గీకరణ అవకాశాలను ఎలా అందుపుచ్చుకోవాలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమ నిర్వాహకులు, దర్శనం జాన్, హరినాథ్ గోపాల్ దాస్, డాక్టర్ దూడపాక సురేష్, కొమ్ము అంబేద్కర్,డాక్టర్ జిల్లేపల్లి నాగేశ్వరరావు,ఎడవెల్లి గోపి, నవీన్ రాజు, కాంపాటి వెంకన్న, డాక్టర్ మాదుగుల నరసింహ మాట్లాడుతూ తదితర విద్యార్థి నాయకులు విద్యార్థులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు




**తెలంగాణ సేన : తానూర్ :** తానూర్ మండలంలోని వాడోనా గ్రామం లో సోమవారం బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.జయంతి వేడుకల్లో భాగంగా అంబేద్కర్ గౌతమ బుద్ధుని చిత్రప టాలకు నివాళులర్పించి త్రిషరణ పంచశీలను ఆచరించి పంచరంగుల జెండాని ఆవిష్కరి ంచారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ నవభారత నిర్మాణానికి ఆద్యం పోసిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన సేవలను కొనియాడారు. భారతదేశ ప్రజలందరూ ఆర్థికంగా ,సామాజికంగా ఎదిగి సమానత్వం ,స్వేచ్ఛను కలిగి ఉండాలని సూచించిన మహోన్నత వ్యక్తన్నారు. వారి దూరదృష్టి, ఆలోచన విధానంతోనే నేటి భారతసమాజం ఏకతాటిపై ఉందని గుర్తుచేశారు.ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధించవచ్చని భారతీయులందరూ ఒకటేనని నినాదించిన ఓ గొప్ప ప్రజ్ఞశాలి అన్నారు.ప్రతి భారత పౌరుడు ఆయనను ఆదర్శంగా తీసుకుని వారి అడుగుజాడల్లో నడవాలని కోరారు.ఈ కార్యక్రమం లో అధ్యక్షులు హౌజెకర్ బాబు:గంగాధర్:కపిల్ మరియు దళిత సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత ఆదివాసి వికాస్ పరిషత్ ( ఎబిఎవిపి) జిల్లా అధ్యక్షులుగా వెంక గారి భూమయ్య



**నిర్మల్ టౌన్ :ఏప్రిల్ 29:తెలంగాణ సేన న్యూస్ :** అఖిలభారత ఆదివాసి వికాస్ పరిషత్ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు వెంక గారి భూమయ్య ను నియమించినట్లు అఖిలభారత ఆదివాసి హక్కుల పరిషత్ జాతీయ అధ్యక్షులు చెందాల లింగయ్య ప్రకటన విడుదల చేశారని జిల్లా అధ్యక్షునిగా ఎన్నిక కావడం పట్ల తనపై ఎంతో బాధ్యత పెట్టారని తాను చేసిన పోరాటాలకు గుర్తుగా అఖిలభారత ఆదివాసి వికాస్ నన్ను గుర్తించిందన్నారు. ఇకముందు ఆదివాసి సమస్యలపై మరిన్ని పోరాటాలు చేస్తామని, జాతీయ స్థాయిలో కూడా జిల్లా సమస్యలపై చర్చకు తీసుకొస్తామని వెంకగారి భూమయ్య అన్నారు.

# రాజాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీకి చుక్కెదురు

కాంగ్రెస్ పార్టీలో చేరిన చొక్కంపేట్ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఉప సర్పంచ్ మంచాల శాంతయ్య, నాయకులు మంచాల నర్సింలు,చెన్నయ్య



**జడ్చర్ల, తెలంగాణ సేన న్యూస్ :** జడ్చర్ల నియోజకవర్గంలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై రాజాపూర్ మండలంలోని చోక్కంపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఉప సర్పంచ్ మంచాల శాంతయ్య, నాయకులు మంచాల నర్సింలు, చెన్నయ్య గార్లు నేడు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆవులమంద లక్ష్మయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.


# నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట తెలంగాణ సేన :** నూతనంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గా నియమితులైన రామకృష్ణ రావు ని కలిసి వారితో భేటీ అయిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

# రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

తండా బాలకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**తెలంగాణ సేన :** రేణుక ఎల్లమ్మ కరుణాటాక్షాలతో అందరూ బాగుండాలని సామాజిక కార్యకర్త తాండ బాలకృష్ణ గౌడ్ అన్నారు మంగళవారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, సామాజిక కార్యకర్త తండా బాలకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ మాతకు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా బాలకృష్ణ గౌడ్ మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ కరుణాకటాక్షాలతో,సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండి,పండిన పంటలకు గిట్టుబాటు ధర రావాలని అందరూ సంతోషంగా ఉండాలని అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి భక్తులకు మహా అన్న ప్రసాదం అందజేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ పాండుగౌడ్ గౌడ్,తాజా మాజీ సర్పంచ్ తిరుమల రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండా కనకయ్య గౌడ్,నాయకులు, తండా స్వామి గౌడ్, గౌడ సంఘం సభ్యులు,యువకులు, మహిళలు ,చిన్నారులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అర్థ రహితం దోష భరితం



సోషల్ మీడియాలో పూటకో కొత్త రూపు సంతరించుకుంటున్నా, ఓటీటీ సంచనాలు సృష్టిస్తున్నా.. స్మార్ట్ దునియాలో ఇప్పటికైతే యూట్యూబ్‌దే హవా! గిగాబైట్ల కొద్దీ ఎంటర్‌టైన్మెంట్ పంచుతున్న యూట్యూబ్ అడ్డాగా బాగుపడ్డవాళ్లు ఎందరో! కానీ, ఇదే యూట్యూబ్ వేదికగా విశృంఖల, విపరీత పైత్యాన్ని ప్రదర్శిస్తున్నారు కొందరు. ఘనాపాఠిని ఇంటర్వ్యూ చేసినా, మేటి నటిని పలకరించినా, గాన కోకిలతో ముచ్చటించినా.. వాళ్లు చెప్పే సంగతుల్లోని అసలు విషయాన్ని పక్కదారి పట్టించే మాయదారి థంబ్‌నెయిల్స్ పెడుతూ పబ్బం గడుపుకొంటున్నారు. అదేమిటంటే.. నెగెటివ్ థంబ్ నెయిల్స్ పెడితే హిట్లు ఎక్కువగా వస్తాయని వ్యాఖ్యానిస్తున్నారు. దశాబ్దాలపాటు తెలుగువారిని అలరించిన ఓ ప్రముఖ గాయనిని మరో విశిష్ఠ యాంకర్ ఇంటర్వ్యూ చేసింది. అందులో చాలా విషయాలు చర్చకు వచ్చాయి. ఆ ఇంటర్వ్యూను ముక్కలు ముక్కలుగా యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేశారు. ఇంతవరకు బాగానే ఉంది. ఒక్కోదానికీ ఒక్కో చెత్త థంబ్ నెయిల్ పెట్టారు. వీటిలో జాతిరత్నం 'అసహ్యమైన పాటలు పాడించేవాడు' అన్నది. తీరా వీడియోలోకి వెళ్తే అన్నీ మంచి విషయాలే! యాంకర్ అడిగే ప్రతి ప్రశ్నకూ.. ఆ గాయని హుందాగా, సహేతుకంగా సమాధానం చెప్పింది. 'పిల్లలకు పాడాను, అబ్బాయి గొంతులా పాడాను, కొన్నిసార్లు చాలా అసహ్యంగా పాడాల్సిన పాటలూ ఉంటాయి. ఇళయరాజాకు ఎన్ని రకరాల వెరైటీలు పాడాను నేను' అని చెప్పుకొచ్చింది. ఈ వీడియోకు 'అసహ్యమైన పాటలు పాడించేవాడు' అని థంబ్ నెయిల్ తగిలించి, ఇళయరాజా చిత్తరువును ఇన్‌సర్ట్ చేశారు. అక్కడ ఆమె అన్నదేంటి? వీళ్లు పెట్టిదేంటి? పాట ఉన్నంత కాలం చెరగని కీర్తి మూటగట్టుకున్న ఆ మహాగాయని ప్రతిష్ఠకు భంగం వాటిల్లుతుందన్న ఇంగితం కూడా లేకుండా నీచమైన థంబ్‌నెయిల్ పెట్టి పైశాచిక ఆనందం పొందడం ఎందుకో అర్థం కాదు! మరో థంబ్‌నెయిల్ 'ఇళయరాజాకి నేను పాడాను అంటే వచ్చి గొడవ చేసేవారు' అని ఉంది. ఆ యూట్యూబర్ భావన 'పాడను' అంటే.. కానీ, తప్పును కూడా పద్ధతిగా చేయలేని దుస్థితిలో ఉండటం గర్హనీయం. ప్రముఖ గాయని ఇంటర్వ్యూలోనే ఇన్ని అర్థరహితాలు, దోషభరితాలు ఉంటే%ౌ% ఓ మోస్తరు కళాకారుల విషయంలో ఇంకెంతటి వైపరీత్యాలు ప్రదర్శిస్తున్నారో ఊహించుకోవచ్చు.


# కరెంట్ మీటర్



మనుషులను శుభ్రం చేసే వాషింగ్ మెషీన్ ఇటీవల వార్తల్లో నిలిచింది. దీనిని రూపొందించిన సంస్థ ఏది? ప్రపంచంలోనే అరుదుగా కనిపించే ఓ పక్షి.. మహబూబాబాద్ జిల్లాలోని భీమునిపాదం జలపాతం దగ్గర ఓ వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రాఫర్ కెమెరాకు చిక్కింది. ఆ పక్షి పేరేంటి? శ్రీనగర్‌లోని దాల్ సరస్సులో విహరించే 'షికారా' చెక్క పడవలను తమ యాప్ ద్వారా బుక్ చేసుకునే సదుపాయాన్ని కల్పించిన సంస్థ ఏది? హైదరాబాద్ చరిత్రలో అంతర్భాగమైన ఓ భవనం.. జాతీయ స్థాయి మేధో సంపత్తి హక్కుల పరిరక్షణ విభాగంలో 'ట్రేడ్‌మార్క్' పొందనున్నది. దక్షిణ భారతదేశంలో తొలిసారిగా ఈ ఘనత సాధించనున్న ఆ భవనం ఏది? రాష్ట్రంలోని ట్రాన్స్‌జెండర్ల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్లినిక్‌ల పేరేంటి? సూర్యుడి వెలుపలి వలయమైన 'కరోనా'పై లోతైన పరిశోధనలు చేయడానికి ఐరోపా అంతరిక్ష సంస్థ ఇటీవల ఓ వినూత్న ప్రయోగం చేపట్టింది. ఆ ప్రయోగాన్ని ఏమని పిలుస్తున్నారు? సైబర్ నేరగాళ్లు తెరుస్తున్న 'మ్యూల్ అకౌంట్స్'ను ఏరివేయడమే లక్ష్యంగా ఆర్బీఐ ఆవిష్కరించిన ఏఐ మోడల్ ఏది? భోపాల్ నగరాన్ని మృత్యుదిబ్బగా మార్చిన 'గ్యాస్ దుర్ఘటన'కు ఇటీవలే 40 ఏళ్లు పూర్తయాయి. ఏ కర్మాగారం నుంచి గ్యాస్ లీకై.. వేల మంది మరణాలకు కారణమైంది? టీ20ల్లో 40 బంతుల్లోపు రెండు శతకాలు సాధించిన తొలి ఆటగాడిగా తాజాగా రికార్డు సృష్టించిన యువ క్రికెటర్ ఎవరు? భారత అమ్ముల పొదిలోకి ఓ సరికొత్త అస్త్రం వచ్చి చేరింది. స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఆ అధునాతన సెల్ఫ్ డిస్ట్రాయ్ డ్రోన్ ఏది?

### బరువు తగ్గాలని అనుకుంటున్నారా

# అయితే ఈ తప్పులు అస్సలు చేయొద్దు



నేటితరం మహిళల్ని వేధిస్తున్న అతిపెద్ద సమస్య.. అధిక బరువు. దీనివెంటే.. కీళ్లనొప్పులు, గుండె జబ్బులు, రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలూ పలకరిస్తాయి. కాబట్టి, ఎలాగైనా బరువు తగ్గాల్సిందేనని కంకణం కట్టుకుంటారు. ఇక యువతులైతే నాజూగ్గా కనిపించేందుకు ప్రయత్నిస్తుంటారు. అలా.. 'బరువు'ను కంట్రోల్ చేసేందుకు 'స్ట్రిక్ట్ డైట్' పాటిస్తుంటారు. ప్రతిరోజూ రకరకాల వ్యాయామాలు చేస్తుంటారు. అయినా.. కొందరుమాత్రం బొద్దుగానే కనిపిస్తుంటారు. ఒళ్లు హూనమయ్యేలా వర్కవుట్స్ చేస్తున్నా.. నోరు కట్టేసుకుని హెల్తీ డైట్ పాటిస్తున్నా.. బరువెందుకు తగ్గడం లేదని బాధ పడుతుంటారు. అయితే, వారికి తెలియకుండానే చేసే కొన్ని తప్పులు.. బరువు తగ్గకుండా చేస్తాయని వ్యాయామ నిపుణులు చెబుతున్నారు. వాటిని గుర్తించి, పునరావృతం కాకుండా చూసుకుంటే.. 'బరువు'ను నియంత్రణలో ఉంచుకోవచ్చని సూచిస్తున్నారు. బరువు తగ్గేందుకు భారీ వ్యాయామాలు చేయవద్దనీ, అలా చేయడం వల్ల కండరాలు మరింత బలాన్ని పొందుతాయని చెబుతున్నారు. ఎక్కువ ఒత్తిడికి గురైనా బరువు పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని అంటున్నారు. ఇక రాత్రిపూట ఆలస్యంగా భోజనం చేయడం, అందులోనూ కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం కూడా బరువు పెరగడానికి కారణం అవుతాయి. ఇక మహిళల్లో అంతర్లీనంగా ఉండే కొన్ని ఆరోగ్య సమస్యలు కూడా వారి బరువును ప్రభావితం చేస్తాయని నిపుణుల మాట. ముఖ్యంగా.. ఆడవాళ్లలో హార్మోన్ల అసమతుల్యత వల్ల జీవక్రియలు నెమ్మదించి, బరువు పెరిగే అవకాశం ఉంటుంది. ఇక పీసీఓడీ, పీసీఓఎస్ సమస్యలు కూడా బరువును పెంచేవే! మెనోపాజ్ సమయంలోనూ కొందరు బరువు పెరుగుతుంటారు. ఇలాంటి సమస్యలు ఎదుర్కొనేవారు.. బరువును నియంత్రణలో ఉంచుకోవడం కొంచెం కష్టమే! నిద్రలేమి కూడా బరువు పెరగడానికి ఓ కారణం! రాత్రిపూట ఆరుగంటల కన్నా తక్కువ నిద్రపోయే వారి శరీరంలో.. కొవ్వు ఎక్కువగా పెరిగిపోతుందట. నిద్రలేమి వల్ల శరీరంలో కార్టిసోల్, ఇన్సులిన్ హార్మోన్లు ఎక్కువగా ఉత్పత్తి అవుతాయనీ, ఇవి శరీర బరువు పెరిగేలా చేస్తాయని వైద్యులు చెబుతున్నారు. ఈ సమస్యలను గుర్తించి, పరిష్కార మార్గాలను ఫాలో అయితే.. బరువు తగ్గేందుకు అవకాశం ఉంటుందని సూచిస్తున్నారు.

# ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కలిసిన వంగపల్లి అంజయ్య స్వామి



**తెలంగాణ సేన :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అనిత దంపతులను మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బిర్ల ఐలయ్య అనిత దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ వేములవాడ రాజరాజేశ్వర స్వామి, శ్రీ మల్లికార్జున స్వామి, లడ్డు ప్రసాదం అందజేయడం జరిగిందని అన్నారు వారితోపాటు మాజీ ఏఎంసి డైరెక్టర్ ఎడ్ల రామిరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా తెలంగాణ గాన కోకిల బెల్లి లలిత జయంతి వేడుకలు



**భువనగిరి, తెలంగాణ సేన న్యూస్ :** తెలంగాణ గాన కోకిల, తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకురాలు బెల్లి లలితక్క జయంతి వేడుకలను యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం బరి గీసి కొట్లాడిన వీర వనిత బెల్లి లలితక్క అని, ఆమె ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంచినీళ్ల కోసం ఫ్లోరైడ్ సమస్య, వ్యభిచార నిర్మూలన కోసం ,సమ సమాజ స్థాపన కోసం అహర్నిశలు శ్రమించి తన పాటల ద్వారా ప్రజలను చైతన్యం చేసిన గొప్ప మహా ప్రజా నాయకురాలని అన్నారు. తన పాటల ద్వారా తెలంగాణ ప్రజలలో వస్తున్న చైతన్యన్నీ తట్టుకోలేక కొన్ని దుష్టశక్తులు 17 ముక్కలుచేసి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అమరవీరుల పేరుపైన భవనం నిర్మించి, బెల్లి లలితక్క విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసి ఆమె స్మారకార్థం ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. పాఠ్య పుస్తకాలలో లలితక్క జీవిత చరిత్రను చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు మరియు తంగల్లపల్లి రవికుమార్ గారు, బెల్లి చంద్రశేఖర్ యాదవ్, గుండెబోయిన సురేష్ యాదవ్, ర్యాకాల రమేష్ యాదవ్, బాలన్న, కైరంకొండ వెంకటేష్ , బీసుకుంట్ల సత్యనారాయణ,సబర్కర్ వెంకన్న, కూర శివ,పర్వతి దశరథ యాదవ్, రంజిత్ యాదవ్, ముత్తు , మధుకర్ యాదవ్, పుట్ట శివ యాదవ్, భాగ్యరాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## సంస్థాన్ నారాయణపురం మండల నూతన తాహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన పానుగోతు తరుణ్ నాయక్



**తెలంగాణ సేన :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థ నారాయణపురం మండల ఎమ్మార్వో బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువ తో, సన్మానించిన పానుగోతు తరుణ్ నాయక్ మరియు లింగవారిగూడెం గ్రామ వాజీ సర్పంచ్ కత్తుల సురేష్.ఈ కార్యక్రమంలో ఆర్ఐ కట్ట పండు, మీసేవ శేఖర్, ధరణి వంశీ, ఏ టు జెడ్ ఆన్లైన్ సర్వీస్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమర కళాకారుల త్యాగాలు వెలకట్టలేము

పాశం యాదగిరి



**బషీర్ బాగ్, హైద్రాబాద్ , తెలంగాణ సేన న్యూస్ :** ఉద్యమ అమర కళాకారుల త్యాగం వెలకట్టలేము అని సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి అన్నారు.బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ప్రజా ఉద్యమ కళాకారుల సంస్మరణ సభ ను సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి వేముల యాదగిరి, డోలక్ యాదగిరి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, గద్దర్ కుమారులు సూర్యం, దరువు అంజన్న, టీయూజేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, సెక్రెటరీ జనరల్ తుమ్మల ప్రఫుల్ రాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి బతుల సోమన్న, టీజేఎఫ్ మోహన్ బైరాగి, కే సి ఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పాశం యాదగిరి మాట్లాడుతూ.. ప్రజా ఉద్యమాలలో కళాకారుల పాత్ర మరువలేమనీ తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుంచి తొలి దశ, మలి దశ ఉద్యమాలలో కళాకారుల పాత్ర ఎంతో గొప్పదని తెలిపారు. ప్రాజెక్టుల నిర్మాణంతో ప్రజలు నిర్వాసితులు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వం వచ్చినా ప్రజల కోసం పని చేయాలన్నారు. కళాకారులు అణగారిణ వర్గాలకు మద్దతుగా పాటలు పాడాలని, నోరు లేనోళ్ళకు కళాకారులు గొంతుకగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో షేక్ షావలి, మార్వాడి సుదర్శన్, కోలా జనార్ధన్,గంగి రాజు, బోగే పద్మా, తదితరులు పాల్గొన్నారు.

# మే డే పోస్టర్ ఆవిష్కరణ

**హైద్రాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** తెలంగాణ భవన నిర్మాణ చైతన్య కార్మిక యూనియన్ %ഒ% కార్మిక హక్కుల పోరాట సంఘం ద్వారా రుపొందించిన కార్మికులు డిమాండ్స్ తో కూడిన మే-డే పోస్టర్ను ముఖ్య అథిది సీనియర్ జర్నలిష్టు పాశం యాదగిరి %ఖజీూజ% ప్రధాన కార్య -దర్శి బత్తుల సోమయ్య ఆధ్వర్యంలో ఆవిష్క రించడం జరిగింది.ఈకార్యక్రమంలో తెలంగాణ భవన నిర్మాణ చైతన్య కార్మిక యూనియన్ ప్రధాన కార్యదర్శి కే.సి.యస్ ప్రసాద్ ఇ.బాబు . కార్మిక హక్కుల పోరాట సంఘం అధ్యక్షులు సురుగు ప్రభాకర్ ప్రధాన కార్యదర్శి క్రిష్టపర్, సెక్రటరీ జర్నల్ తుమ్మల ప్రఫుల్ రామిరెడ్డి, బోగి పద్మ, మార్వాడి సుదీర్ఘన్,నాయకులు మోహన్ బైరాగి జర్నలిష్ట ఆంజనేయులు, రచయిత ఇంద్రవెల్లరమేష్ కళాకారులు యాదగిరిలు పాల్గొన్నారు. నాయకులు వెంకట మల్లయ్య, కార్మి. నాయకులు షేక్ షావలి మొదలగువారు పాలుగొన్నారు.

## తెలంగాణ త్యాగయోధురాలు బెల్లి లలితక్క 51వ జయంతిని సాగరం గ్రామంలో ఘనంగా నిర్వహించిన యువత




**తెలంగాణ సేన :** తెలంగాణ రాష్ట్రం కోసం తన ప్రాణాలను అర్పించిన విప్లవ యువతియైన బెల్లి లలితక్క 51వ జయంతిని స్మరించుకుంటూ సాగరం గ్రామంలో గ్రామ యువత, పెద్దలు ఐక్యంగా కలిసి ఘనంగా నిర్వహించారు.తెలంగాణ ఉద్యమం హింసాత్మక మలుపులు తిరిగే సమయంలో అసంఖ్యాక యువతతో కలిసి ముందుండి పోరాడిన బెల్లి లలితక్క, ప్రజల గోసల్ని శాసనసభలో వినిపించాలనే తపనతో ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. ఆ తపన ఆమెను తుది శ్వాస వరకు ఉద్యమ బాటలో నడిపించింది.ఈ జయంతి కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి, ప్రజలందరూ గౌరవనివాళులు అర్పించారు. "లలితక్క పోరాటం వృథా కాదు... తెలంగాణ వచ్చినా, ఆమె కలలు మాత్రం ఇంకా నెరవేరలేదు" అని యువత భావోద్వేగంగా వ్యాఖ్యానించారు.పాత తరం పోరాట స్ఫూర్తికి నూతన తరం అంకితభావం తోడై, ఈ జయంతి కార్యక్రమం గ్రామంలో ఉద్యమ ఆలోచనలకు తిరిగి వేడి పుట్టించిన సంఘటనగా నిలిచింది.

# జగిత్యాల జిల్లాలో భూభారతి చట్టంతో సాదా బైనామాలకు పరిష్కారం



**కరీంనగర్ :** 29-04-2025, మంగళవారం జగిత్యాల జిల్లాలో భూ సమస్యల గురించి ప్రవేశపెట్టిన కార్యక్రమం నిర్వహించారు.భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్ ఓ ఆర్ భూభారతి చట్టం ద్వారా సాదా బయానామా దరఖాస్తులకు పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు.రాయికల్ మండలంలోని పద్మశాలి కళ్యాణ ఫంక్షన్ హాల్ లో మంగళవారం భూభారతి చట్టం అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధుసూదన్, తాసిల్దార్ అబ్దుల్ ఖయూం పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లాలో హత్య కేసు వివరాలు వెల్లడించిన డీసీపీ



**కరీంనగర్ :** 29-04-2025, మంగళవారం, పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో సోమవారం జరిగిన హత్య కేసు కు సంబంధించి వివరాలను పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ వెల్లడించారు. నిందితుడు సంతోష్ భార్యతో మృతుడు కుమార్ కు వివాహేతర సంబంధం ఉందని డీసీపీ తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని, దర్యాప్తు అనంతరం మరిన్ని వివరాలు బయటకు వస్తాయని పేర్కొన్నారు.

# వర్చువల్ భ్రాంతి వాస్తవానికి అశాంతి

లైక్‌లే నిజాలు అనుకుంటున్నారా? కామెంట్లే కొలమానాలుగా భావిస్తున్నారా? రోజుకో డీపీ మార్చుకుంటూ%ౌ% వర్చువల్ ఇమేజ్‌ను పెంచుకుంటూ పోతున్నారా? ఇలాంటి లక్షణాలు ఉన్నాయంటే.. మీరు బిల్డప్ బుల్లెమ్మలే! డిజిటల్ చట్రంలో ఇరుక్కుపోతే ఎప్పుడో ఫేక్ అయిపోతారు జాగ్రత్త!! ఈ తరం యువతీయువకుల్లో ఈ ఫేక్ ఐడెంటిటీ భావన వారికి తెలియకుండానే ముదిరిపోతున్నదట! లేనివి ఉన్నట్టుగా ఊహించుకుంటూ, తమ వాస్తవ పరిస్థితిని అసహ్యించుకునే స్థాయికి వెళ్లిపోతున్నారట. వర్చువల్ లైఫ్, రియల్ లైఫ్‌ను బ్యాలెన్స్ చేయలేక మనోవ్యథకు గురవుతున్నారట!! శ్రావ్య కాస్త బొద్దుగా ఉంటుంది. ముద్దుగానే ఉంటుంది. కానీ, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్‌లో మాత్రం స్లిమ్‌గా, హాట్‌గా కనిపించే పిక్‌లు పెడుతుంది. వాటికొచ్చే లైక్‌లు, కామెంట్లు చూసుకొని మురిసిపోతుంది. వర్చువల్ ఇమేజ్ కోసం సోషల్ మీడియాలో తెగ యాక్టివ్‌గా ఉంటుంది. కానీ, నిజమేంటో ఆమెకు తెలుసు. ఆ నిజం ఆమెను ఒత్తిడికి గురిచేస్తున్నది!! విశాల్ మధ్యతరగతి అబ్బాయి. ఒకరోజు ఫ్రెండ్ బైక్ మీద ట్కస్టైల్‌గా రేబాన్ కళ్లజోడు పెట్టుకుని తీసుకున్న సెల్ఫీ ప్రొఫైల్ పిక్‌గా పెట్టాడు. ఏఐ ఎడిటింగ్స్‌తో సాదాసీదా బాడీకి ఫిట్‌నెస్ కూడా అద్దాడు. హీరోలా కనిపించేసరికి విపరీతంగా లైక్‌లు వచ్చిపడ్డాయి. అమాంతంగా వచ్చిన స్టార్‌డమ్‌ను ఎంజాయ్ చేయాలనుకున్నాడు. ఫ్రెండ్స్‌తో షాపింగ్ మాల్స్ చుట్టేస్తూ, కారులో విహరిస్తూ.. దిగిన ఫొటోలు అప్‌లోడ్ చేస్తూ పోయాడు. ఫాలోవర్లూ పెరిగారు. కానీ, అతను పెట్టుకున్న కళ్లజోడు, తిరుగుతున్న కారు.. ఇవేవీ తనవి కావు. కానీ, సోషల్ మీడియాలో చూసేవారంతా విశాల్ రేంజ్ వేరని ఫిక్సయ్యారు. అంతేకాదు, తనని కూడా అలా ఫిక్సయ్యేలా భ్రమ కల్పించారు. కానీ, విశాల్ మనసులో ఏదో ఒక మూల తెలియని అశాంతి. దీంతో తను ఇష్టంగా తొక్కే సైకిల్‌తో సెల్ఫీ తీసుకోలేని పరిస్థితికి వచ్చేశాడు. వర్చువల్ ప్రపంచంలో విహరిస్తున్న యువతీయువకులు కూడా అచ్చం శ్రావ్య, విశాల్ లాగానే ప్రవర్తిస్తున్నారు. ఫేక్ ఐడెంటిటీని మాస్క్‌లా తగిలించుకొని సోషల్ దునియాను దున్నేస్తున్నామని భావిస్తున్నారు. ముఖ్యంగా యువతులు ఈ డిజిటల్ అట్రాక్షన్స్‌కు ఎక్కువగా గురవుతున్నారని పలు సర్వేలు హెచ్చరిస్తున్నాయి. తమను తాము ఓ బ్రాండ్‌గా ప్రొజెక్ట్ చేసుకోవాలనే తపనే.. చాలామంది అమ్మాయిలను సోషల్ లైఫ్‌కు దగ్గర చేస్తున్నదని మానసిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వాస్తవ ప్రపంచంలో ఒకలా, సోషల్ మీడియాలో మరొకలా వ్యవహరిస్తూ.. ఒక్కరిలోనే ఇద్దరు ఉంటున్నారు. మీలోనూ ఆ ఇద్దరు ఉన్నారా? సోషల్ మీడియాలో ఇన్‌ఫ్లుయెన్సర్‌గా మారాలని చాలామంది ఆరాటం. బయట ఎలా ఉన్నా.. ఎఫ్‌బీ, ఇన్‌స్టాల్లో ఆదర్శభావాలను వల్లిస్తుంటారు. ఎక్కడో బ్రౌజింగ్‌లో కనిపించిన కొటేషన్లను స్టేటస్‌గా పెట్టేసి గొప్పగా ఫీలవుతారు. దాన్ని ఎంతమంది చూశారు, ఎవరెలా రెస్పాండ్ అయ్యారు అని తరచూ చెక్ చేసుకుంటూ ఉంటారు. నాలుగు లైక్‌లు రాగానే నెట్టింట్లో అందరూ తమనే ఫాలో అవుతున్నారని ఊహించుకుంటారు. కానీ నిజ జీవితానికి వచ్చేసరికి ఆ కొటేషన్‌లో చెప్పిన ఆదర్శభావాలు పాటిస్తున్నామా అన్న ప్రశ్న ఉదయించగానే మానసిక సంఘర్షణకు గురవుతున్నారు. ఈ క్రమంలో డిజిటల్ ప్రపంచంలో సంపాదించుకున్న డమ్మీ ఇమేజ్‌ను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుంటారు కానీ, తమ రియల్ లైఫ్‌ను అంగీకరించలేరు.

### పరిధి దాటొద్దు

వాస్తవ ప్రపంచంలో అయినా.. సోషల్ వరల్డ్ లో అయినా.. స్థిమితంగా ఉండటం అవసరం. పదే పదే డీపీ మార్చేయడం, అదేపనిగా స్టేటస్ చెక్ చేయడం.. లాంటి వైఖరులు సోషల్‌లైఫ్‌లో మీరు స్థిరంగా లేరన్న దానికి సంకేతంగా భావించాలి. ఎవరిదో బెంజి కారు పార్క్ చేసి ఉంటే సెల్ఫీ తీసుకుని సోషల్ మీడియాలో పోస్టు చేస్తుంటారు కొందరు. దానికొచ్చే లైక్‌లు, కామెంట్లతో ఎంజాయ్ చేస్తారు. ఈ ఆర్భాటం మీ జీవితాన్ని అగాథంలోకి నెట్టే ప్రమాదం ఉంది. లేనిది ఉన్నట్టుగా చూపించాలనుకోవడం ప్రమాదకరం. వర్చువల్ లైఫ్‌ను ఆస్వాదించడం మొదలైతే.. వాస్తవ జీవితంలోకి రావడానికి ధైర్యం సరిపోదు. ఎందుకంటే.. రకరకరాల ఫిల్టర్లు, కెమెరా ఆప్షన్లు వాడి మీ అసలు ముఖాన్ని చెరిపేశారు. మీ ఫాలోవర్లు మీ వాస్తవ రూపం చూడాలనుకుంటే మీరెలా స్పందిస్తారు? ఆ పరిస్థితే వస్తే ఫేస్ చేయగలరా? ఆ ఒత్తిడిని తట్టుకోగలరా? మీరో బ్రాండ్ అవ్వడం అంటే.. మీదైన ప్రత్యేకతను చాటుకోవాలి. అంతేకానీ, అరువు తెచ్చుకున్న అందాలను అద్దుకొని మురిసిపోవడం కాదు! మీకున్న టాలెంట్‌తో సోషల్ వేదికల్లో పరిచయమవ్వండి. నిజాయతీగా ప్రయత్నిస్తే ఎప్పటికైనా మీరు ఆశించిన సెలెబ్రిటీ హోదా దక్కుతుంది. మరో మాట పనివేళల్లో, ఆఫీస్ కంప్యూటర్స్‌లో సోషల్ మీడియా సర్వీసులను యాక్సెస్ చేయొద్దు. సామాజిక మాధ్యమాల్లో లైక్‌లే పరమావధిగా ఏది పడితే అది షేర్ చేయొద్దు. ఓ పరిధి మేరకే విషయాలను పంచుకోవాలన్న విషయాన్ని గ్రహించాలి. వర్చువల్‌లో ధరించిన ఫేక్ ముసుగు.. రియల్ వరల్డ్‌లో మీ ఇమేజ్‌ని అమాంతం నేలకు దించేస్తుందని మర్చిపోవద్దు.

### ఎడిటింగ్ మాయ కొంత

సోషల్ మీడియా మయసభను మించిన మాయా ప్రపంచం! కృత్రిమ మేధకు దత్త సంతతిలా పుట్టుకొచ్చిన ఎడిటింగ్ ఫీచర్లు అస్త్రాలుగా చాలామంది రకరకాల గిమ్మిక్కులు చేస్తున్నారు. ఫేక్ పోస్టింగులు పెడుతున్నారు. లావుగా ఉన్నవాళ్లు మెరుపుతీగలా కనిపించేలా మాయ చేస్తున్నారు. బానపొట్టతో ఉన్న పురుషుడి ఫొటో ఏఐ సాయంతో సిక్స్‌ప్యాక్‌లోకి మారిపోతున్నది. వీటిని ఫాలో అయ్యేవారు ఆ క్షణం మురిసిపోయి లైక్ కొట్టి ఊరుకుంటారు.



అక్కడితో వాళ్ల పాత్ర ముగిసిపోతుంది. ఆ లైక్‌ల ప్రభావంతో ఇమేజ్ చట్రంలో ఇరుక్కుపోతున్నారు కొందరు. అయితే ఈ ఫేక్ ఎన్నోరోజులు నిలబడదు. సోషల్ మీడియా అకౌంట్‌లో ఉన్న మీరు.. అసలైన మీరు కాదని ప్రపంచానికి తెలియకపోవచ్చు. కానీ, ఏదో ఒకరోజు.. 'అది నేను కాదు!' అన్న నిజాన్ని మీరు అంగీకరించక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. అప్పుడు మనసు, మెదడూ రెండూ ప్రశ్నిస్తాయి. మీరు 'ఒక్కరా? ఇద్దరా?', 'నీ నిజ స్వరూపం ఏది?' అని. అప్పటికైనా వాస్తవం గుర్తించగలిగితే ఫర్వాలేదు. ఇంకా భ్రమల్లోనే ఉంటామంటే మిమ్మల్ని మీరు మోసం చేసుకున్నట్టే!

తెలంగాణ సేన TELANGANA SENA TELUGU DAILY
బుధవారం 30 - 04 - 2025

## ఈ టైమ్‌లో నడిస్తే బరువు ఇట్టే తగ్గుతారు

వరైనా సరే సులభంగా చేసే ఈ వ్యాయామంతో ఇంకా అనేక ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. కానీ, చాలా మందికి మార్నింగ్ వాకింగ్ లేదా సాయంత్రపు నడక బెటరా? ఎప్పుడు వాకింగ్ చేస్తే మంచిది అనే సందేహం వస్తుంది. కానీ, ప్రతి రోజూ మార్నింగ్ వాకింగ్ చేయడం గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. మార్నింగ్ వాకింగ్ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..ఆరోగ్యంగా ఉండడానికి శారీరక శ్రమ చాలా ముఖ్యం అంటున్నారు వైద్య ఆరోగ్య నిపుణలు. ముఖ్యంగా గుండె ఆరోగ్యానికి వాకింగ్ ఎంతగానో సాయపడుతుందని చెబుతున్నారు. ఎవరైనా సరే సులభంగా చేసే ఈ వ్యాయామంతో ఇంకా అనేక ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. కానీ, చాలా మందికి మార్నింగ్ వాకింగ్ లేదా సాయంత్రపు నడక బెటరా? ఎప్పుడు వాకింగ్ చేస్తే మంచిది అనే సందేహం వస్తుంది. కానీ, ప్రతి రోజూ మార్నింగ్ వాకింగ్ చేయడం గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. మార్నింగ్ వాకింగ్ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..మార్నింగ్ వాక్ రక్త ప్రసరణను మెరుగుపరిచి.. అధిక రక్తపోటును తగ్గిస్తుందని వైద్య నిపుణులు వెల్లడిస్తున్నారు. ఇంకా ఎక్కువ శారీరక శ్రమ లేకుండానే గుండె కండరాలను బలోపేతం చేస్తుందని వివరిస్తున్నారు. ముఖ్యంగా ఉదయాన్నే నడవడం వల్ల శరీరంలో పేరుకుపోయిన కొవ్వు కరిగిపోతుందని వివరిస్తున్నారు. ప్రతిరోజూ ఖాళీ కడుపుతో 30 నిమిషాలు నడిస్తే బెల్లీ ఫ్యాట్ ఈజీగా బర్న్ అవుతుంది. అలాగే జీర్ణక్రియ పనితీరు మెరుగుపడుతుందని అంటున్నారు.మార్నింగ్ వాక్ చేయటం వల్ల బీపి కంట్రోల్ అవుతుంది. దీంతోపాటు గుండెజబ్బులు, స్ట్రోక్స్ వంటి సమస్యల్ని కూడా దూరం చేసుకోవచ్చు అంటున్నారు. వాకింగ్‌తో బాడీలో కేలరీలు బర్న్ అవుతాయి. దీంతో పాటు బరువు కూడా తగ్గుతారు. ముఖ్యంగా ఖాళీ కడుపుతో ఉదయాన్నే నడిస్తే శక్తి పెరుగుతుంది. బాడీతో పాటు మైండ్ రీఫ్రెష్ అవుతుంది. యాక్టివ్‌గా ఉంటారు.




## బీర్ లవర్స్ ఇది మీ కోసమే
## చల్లటి బీర్లు తెగ తాగేస్తున్నారా.. మీ బాడీ షెడ్డుకే



చలికాలంలో ఐస్ క్రీమ్ తినేవాడు రొమాంటిక్ ఫెలో ఇది ఒక సినిమా డైలాగ్. మరి ఎండాకాలంలో మిట్ట మధ్యాహ్నం చల్లటి బీర్ తాగేవాడు ఏమవుతాడో ఈ స్టోరీలో చూడండి. ఎండాకాలం వచ్చిందంటే బీర్లకు డిమాండ్ భారీగా పెరుగుతుంది. ఆ వివరాలు ఇలా..చలికాలంలో ఐస్ క్రీమ్ తినేవాడు రొమాంటిక్ ఫెలో ఇది ఒక సినిమా డైలాగ్. మరి ఎండాకాలంలో మిట్ట మధ్యాహ్నం చల్లటి బీర్ తాగేవాడు ఏమవుతాడో ఈ స్టోరీలో చూడండి. ఎండాకాలం వచ్చిందంటే బీర్లకు డిమాండ్ భారీగా పెరుగుతుంది. చల్లటి బీరు నోట్లో పడగానే హుషారు ఎక్కువై టెంపరేచర్లు పడిపోయిన ఫీలింగ్ వచ్చేస్తుంది. ఇలా వేసవికాలంలో బీర్లను మంచినీళ్లలో లేపడం మద్యం ప్రియులకు అలవాటైన పని. ఇక యువతరం గురించి అయితే చెప్పాల్సిన పనిలేదు. చల్లటి బీర్ల కోసం కొన్ని కిలోమీటర్లు వెళ్లి అయిన తెచ్చుకుంటారు. అసలే 40 డిగ్రీలు దాటుతున్న ఈ ఎండల్లో చల్లటి బీరు తాగడం మంచిదేనా.? ఒకవైపు ఎండలు మండిపోతుంటే చల్ల చల్లని బీరును శరీరంలోకి పంపించడం ఎంతవరకు సేఫ్.? టెంపరేచర్లు హెవీగా ఉన్నప్పుడు చల్లని బీర్ తాగడం వల్ల ఆరు రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయి.

## మరణం తర్వాత ఆత్మ ప్రయాణం ఎలా ఉంటుందో తెలుసా..?



గరుడ పురాణం కేవలం మతపరమైన విషయాలను మాత్రమే కాకుండా మన జీవిత ప్రయాణాన్ని ఎలా పవిత్రంగా మార్చుకోవాలో కూడా మార్గదర్శనం

చేస్తుంది. మరణం తర్వాత ఆత్మ పరిస్థితి, కర్మ ఫలితాల గురించి గరుడ పురాణంలో వివరించబడింది. జీవితం సార్థకం కావాలంటే ధర్మబద్ధంగా ఉండాలని గరుడ పురాణం స్పష్టంగా చెబుతుంది.గరుడ పురాణం కేవలం మతపరమైన విషయాలను మాత్రమే కాకుండా.. ఆధ్యాత్మిక శాంతిని పొందడానికి కూడా ఒక మార్గదర్శిగా నిలుస్తుంది. మరణం తర్వాత నిజం ఏంటి, అబద్ధం ఏంటి అనే విషయాలను ఇది స్పష్టంగా తెలియజేస్తుంది. గరుడ పురాణం మరణం తర్వాత జరిగే విషయాలను, కర్మ ఫలాలను, జీవితం అసలైన ఉద్దేశాన్ని వివరంగా తెలిపింది. సరైన ప్రవర్తన అవసరమని, ధర్మ మార్గాన్ని అనుసరించాలని గరుడ పురాణం చెప్పింది. గరుడ పురాణంలోని ముఖ్యమైన విషయం ఏంటంటే.. మనిషి తన జీవితంలో పొందిన అనుభవాల ద్వారానే మరణానంతర జీవితాన్ని కూడా అర్థం చేసుకోగలడు.

## బార్లీ నీళ్లతో బీపీ, షుగర్ కంట్రోల్ ఇంకా బోలెడు బెనిఫిట్స్ తెలిస్తే అసలే వదిలిపెట్టరు..!



ఎండలు మండిపోతున్నాయి. మండుతున్న ఎండలకు ఉక్కపోత, డీహైడ్రేషన్ వంటివి సమస్యలు ప్రతి ఒక్కరినీ ఇబ్బందిపెడుతుంటాయి. వేసవి తాపాన్ని తట్టుకునేందుకు ప్రజలు ఎక్కువగా చల్లనీ పానీయాలు, కొబ్బరి బోండాలు, నిమ్మకాయ నీళ్లు, మజ్జిగ వంటివి తీసుకుంటూ ఉంటారు. అయితే, వేసవిలో బార్లీ నీళ్లు కూడా



అద్భుతంగా ఔషధంగా పనిచేస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఎండలకు శరీరంలో నీరు ఆవిరైపోయి డీహైడ్రేషన్ కు గురయ్యేవారికి బార్లీ నీరుతో ఉపశమనం కలుగుతుంది. యాంటి ఆక్సిడెంట్ లు, పోషకాలు బార్లీ నీటిలో అధికంగా ఉంటాయి. బార్లీ నిటి ఉపయోగాలేంటో ఇక్కడ తెలుసుకుందాం... బార్లీ వాటర్ చాలా హెల్దీ డ్రింక్ అంటున్నారు పోషకాహార నిపుణులు. ఇందులో ఫైబర్, పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ బార్లీనీరు జీర్ణ వ్యవస్థకి మంచి టానిక్‌లా పనిచేస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. బార్లీ నీటిలో శీతలీకరణ గుణాలు ఉన్నాయి. ఇది వేసవిలో శరీర ఉష్ణోగ్రతను కంట్రోల్ చేస్తుంది. బార్లీ వాటర్ చాలా హెల్దీ డ్రింక్ అంటున్నారు పోషకాహార నిపుణులు. ఇందులో ఫైబర్, పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ బార్లీనీరు జీర్ణ వ్యవస్థకి మంచి టానిక్‌లా పనిచేస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. బార్లీ నీటిలో శీతలీకరణ గుణాలు ఉన్నాయి. ఇది వేసవిలో శరీర ఉష్ణోగ్రతను కంట్రోల్ చేస్తుంది.

**1 / 5**

బార్లీ నీరు జీర్ణ సమస్యలకి ఓ టానిక్‌లా పనిచేస్తుంది. ఇందులోని ఫైబర్ కంటెంట్ జీర్ణవ్యవస్థని సరిచేస్తుంది. మలబద్ధకానికి మందులా పనిచేస్తుంది. బార్లీనీటిలో డైటరీ ఫైబర్ ఉంటుంది. కాబట్టి, ఇది గట్ ఫ్రెండ్లీ డ్రింక్ అని చెప్పొచ్చు. బార్లీ నీరు జీర్ణ సమస్యలకి ఓ టానిక్‌లా పనిచేస్తుంది. ఇందులోని ఫైబర్ కంటెంట్ జీర్ణవ్యవస్థని సరిచేస్తుంది. మలబద్ధకానికి మందులా పనిచేస్తుంది. బార్లీనీటిలో డైటరీ ఫైబర్ ఉంటుంది. కాబట్టి, ఇది గట్ ఫ్రెండ్లీ డ్రింక్ అని చెప్పొచ్చు.

**2 / 5**

బార్లీ నీటిలో ఫైబర్ తగిన మోతాదులో ఉండటం వలన రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్ చేస్తుంది. కాబట్టి డయాబెటిస్ తో బాధపడేవారు బార్లీ నీటిని తాగడం వలన ఉపయోగాలే తప్ప ఎలాంటి హాని ఉండదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు..అధిక రక్తపోటు తో బాధ పడుతున్న వారికి కూడా బార్లీ నీరు తాగడం వలన హై బీపీని కంట్రోల్ చేస్తుంది. బార్లీ నీటిలో ఫైబర్ తగిన మోతాదులో ఉండటం వలన రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్ చేస్తుంది. కాబట్టి డయాబెటిస్ తో బాధపడేవారు బార్లీ నీటిని తాగడం వలన ఉపయోగాలే తప్ప ఎలాంటి హాని ఉండదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు..అధిక రక్తపోటు తో బాధ పడుతున్న వారికి కూడా బార్లీ నీరు తాగడం వలన హై బీపీని కంట్రోల్ చేస్తుంది.

**3 / 5**

అధిక బరువుతో ఇబ్బంది పడుతున్న వారు బార్లీ నీరు తీసుకోవడం వలన అధిక బరువుని నియంత్రించవచ్చు. అంతేకాదు. బార్లీ నీరు తాగడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణక్రియ పనితీరు మరింత మెరుగుపడుతుంది. ఛాతీలో మంట ,గ్యాస్ సమస్యతో బాధ పడేవారికి ఈ బార్లీ నీటిని తాగితే కాస్త ఉపశమనం కలుగుతుంది. అధిక బరువుతో ఇబ్బంది పడుతున్న వారు బార్లీ నీరు తీసుకోవడం వలన అధిక బరువుని నియంత్రించవచ్చు. అంతేకాదు. బార్లీ నీరు తాగడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణక్రియ పనితీరు మరింత మెరుగుపడుతుంది. ఛాతీలో మంట ,గ్యాస్ సమస్యతో బాధ పడేవారికి ఈ బార్లీ నీటిని తాగితే కాస్త ఉపశమనం కలుగుతుంది.

# రాజస్థాన్‌లోని టోంక్.. ఫ్యామిలీ టూర్?కి బెస్ట్.. ఏమి చూడాలంటే.?











జైపూర్ నగరానికి సమీపంలో ఉన్న ఒక చిన్న పట్టణం, టోంక్ రాజస్థాన్‌లోని అత్యంత ఆసక్తికరమైన ప్రదేశాలలో ఒకటి. పాత హవేలీలు, మసీదులకు ప్రసిద్ధి చెందింది. 17వ శతాబ్దంలో స్థాపించబడిన టోంక్ పట్టణం అనేక భవనాలు, మసీదులు. బ్రిటిష్ వలస భవనాలకు ఆతిథ్యమిచ్చింది. ఈ క్రాస్-సాంస్కృతిక పట్టణం రాజ్‌పుత్ భవనాలు, ముస్లిం వాస్తుశిల్పాల మిశ్రమం, ఇది ఈ పట్టణాన్ని ఇతరుల నుండి వేరు చేస్తుంది. సాంస్కృతిక వారసత్వం మరియు అద్భుతమైన నిర్మాణాలతో సమృద్ధిగా ఉన్న టోంక్ ప్రపంచం నలుమూలల నుండి పర్యాటకులను ఆకర్షిస్తుంది.హాతీ భాటా: టోంక్-సవాయి మాధోపూర్ హైవే నుండి 20-30 కిలోమీటర్ల దూరంలో హాథీ భాటా ఉంది. ఇది ఒకే రాయి నుండి చెక్కబడిన ఒక అద్భుతమైన ఏనుగు శిల్పం. ఇది చాలా ప్రసిద్ధ పర్యాటక ఆకర్షణ. సవాయి రామ్ సింగ్ పాలనలో రామ్ నాథ్ స్లాట్ దిన్ని నిర్మించారు. ఈ స్మారక చిహ్నం నల, దమయంతి కథను వివరించే శాసనాన్ని కలిగి ఉంది హాతీ భాటా: టోంక్-సవాయి మాధోపూర్ హైవే నుండి 20-30 కిలోమీటర్ల దూరంలో హాథీ భాటా ఉంది. ఇది ఒకే రాయి నుండి చెక్కబడిన ఒక అద్భుతమైన ఏనుగు శిల్పం. ఇది చాలా ప్రసిద్ధ పర్యాటక ఆకర్షణ. సవాయి రామ్ సింగ్ పాలనలో రామ్ నాథ్ స్లాట్ దిన్ని నిర్మించారు. ఈ స్మారక చిహ్నం నల, దమయంతి కథను వివరించే శాసనాన్ని కలిగి ఉంది.

1 / 5

బిసాల్దియో ఆలయం: టోంక్ నుండి 60-80 కిలోమీటర్ల దూరంలో ఉన్న బిసల్పూర్, 12వ శతాబ్దం చహమనా పాలకుడు విగ్రహరాజా %×ఎ% చేత స్థాపించబడింది. బిసల్ పూర్ గోకర్ణేశ్వర ఆలయం చాలా ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది. దీనిని బిసల్ డియోజి ఆలయం అని కూడా పిలుస్తారు. ఇది గోకర్ణ (శివుడు) భక్తుడైన విగ్రహరాజే నిర్మించబడింది. ఆలయం లోపలి గర్భగుడిలో శివలింగం ప్రతిష్టింపబడి ఉంటుంది. ఈ ఆలయంలో ఒక అర్ధగోళ గోపురం ఉంది. ఎనిమిది ఎత్తైన స్తంభాలపై పూల శిల్పాలు ఉన్నాయి.బిసాల్దియో ఆలయం: టోంక్ నుండి 60-80 కిలోమీటర్ల దూరంలో ఉన్న బిసల్పూర్, 12వ శతాబ్దం %ూా.ఐ%.లో చహమనా పాలకుడు విగ్రహరాజా చేత స్థాపించబడింది. బిసల్ పూర్ గోకర్ణేశ్వర ఆలయం చాలా ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది. దీనిని బిసల్ డియోజి ఆలయం అని కూడా పిలుస్తారు. ఇది గోకర్ణ (శివుడు) భక్తుడైన విగ్రహరాజే నిర్మించబడింది. ఆలయం లోపలి గర్భగుడిలో శివలింగం ప్రతిష్టింపబడి ఉంటుంది. ఈ ఆలయంలో ఒక అర్ధగోళ గోపురం ఉంది. ఎనిమిది ఎత్తైన స్తంభాలపై పూల శిల్పాలు ఉన్నాయి.

2 / 5

డిగ్గీ కళ్యాంజీ దేవాలయం: 5600 సంవత్సరాల నాటి ఈ ఆలయం పురాతనమైన, క్రియాత్మకమైన హిందూ దేవాలయాలలో ఒకటి. విష్ణువు శ్రీ కళ్యాణజీ అవతారంలో ఇక్కడ కొలువై ఉన్నారు. వారి కష్టాల నుండి విముక్తి కోసం దేశం నలుమూలల నుండి ప్రజలు ఇక్కడకు వస్తారు. టోంక్ నుండి దాదాపు 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ఆలయం పురాతన కాలం నాటి నైపుణ్యానికి నిదర్శనం. ఆలయం శిఖరం 16 స్తంభాలతో నిలబడి అద్భుతమైన దృశ్యాన్ని అందిస్తుంది.డిగ్గీ కళ్యాంజీ దేవాలయం: 5600 సంవత్సరాల నాటి ఈ ఆలయం పురాతనమైన, క్రియాత్మకమైన హిందూ దేవాలయాలలో ఒకటి. విష్ణువు శ్రీ కళ్యాణజీ అవతారంలో ఇక్కడ కొలువై ఉన్నారు. వారి కష్టాల నుండి విముక్తి కోసం దేశం నలుమూలల నుండి ప్రజలు ఇక్కడకు వస్తారు. టోంక్ నుండి దాదాపు 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ఆలయం పురాతన కాలం నాటి నైపుణ్యానికి నిదర్శనం. ఆలయం శిఖరం 16 స్తంభాలతో నిలబడి అద్భుతమైన దృశ్యాన్ని అందిస్తుంది.

3 / 5

జలదేవి ఆలయం: ఇది ఆలయం రాజస్థాన్‌లోని టోంక్‌లోని తోడరైసింగ్ నగరానికి సమీపంలో ఉన్న బావాడి గ్రామంలో ఉంది. ఈ ఆలయం జల్?దేవికి అంకితం చేయబడిన 250 సంవత్సరాల పురాతనమైనదిగా చెబుతారు. జల్?దేవి విగ్రహం ఆలయంలో పెట్టడానికి ముందు సమీపంలోని బావిలో ఉండేదని స్థానికుల నమ్మకం. చైత్ర పూర్ణిమ సందర్భంగా, ఆలయంలో మూడు రోజుల పాటు జాతర జరుగుతుంది. ఇది ఈ ప్రదేశం ప్రత్యేక ఆకర్షణ.జలదేవి ఆలయం: ఇది ఆలయం రాజస్థాన్‌లోని టోంక్‌లోని తోడరైసింగ్ నగరానికి సమీపంలో ఉన్న బావాడి గ్రామంలో ఉంది. ఈ ఆలయం జల్?దేవికి అంకితం చేయబడిన 250 సంవత్సరాల పురాతనమైనదిగా చెబుతారు. జల్?దేవి విగ్రహం ఆలయంలో పెట్టడానికి ముందు సమీపంలోని బావిలో ఉండేదని స్థానికుల నమ్మకం. చైత్ర పూర్ణిమ సందర్భంగా, ఆలయంలో మూడు రోజుల పాటు జాతర జరుగుతుంది. ఇది ఈ ప్రదేశం ప్రత్యేక ఆకర్షణ.

4 / 5

హదీ రాణి బావోరి: ఈ మెట్ల బావి 12వ శతాబ్దంలో నిర్మించబడిందని భావిస్తున్నారు. ఇది దీర్ఘచతురస్రాకారంలో పడమటి వైపున డబుల్-అంతస్తుల కారిడార్‌లతో ఉంటుంది. ఈ కారిడార్‌లలో ప్రతి ఒక్కటి వంపుతో కూడిన ద్వారంతో ఉంటుంది. బ్రహ్మ, గణేశ, మహిషాసురమర్దిని చిత్రాలు క్రింది అంతస్తులలో గూళ్ళలో ప్రతిష్టించబడ్డాయి. సూపర్ స్టార్లు అమితాబ్ బచ్చన్ , షారుఖ్ ఖాన్ నటించిన బాలీవుడ్ చిత్రం పహేలీలోని కొన్ని సన్నివేశాలను ఇక్కడ చిత్రీకరించారు. ఈ మెట్ల బావి టోంక్ నుండి 2 గంటల ప్రయాణంలో ఉంటుంది.హదీ రాణి బావోరి: ఈ మెట్ల బావి 12వ శతాబ్దంలో నిర్మించబడిందని భావిస్తున్నారు. ఇది దీర్ఘచతురస్రాకారంలో పడమటి వైపున డబుల్-అంతస్తుల కారిడార్‌లతో ఉంటుంది. ఈ కారిడార్‌లలో ప్రతి ఒక్కటి వంపుతో కూడిన ద్వారంతో ఉంటుంది. బ్రహ్మ, గణేశ, మహిషాసురమర్దిని చిత్రాలు క్రింది అంతస్తులలో గూళ్ళలో ప్రతిష్టించబడ్డాయి. సూపర్ స్టార్లు అమితాబ్ బచ్చన్ , షారుఖ్ ఖాన్ నటించిన బాలీవుడ్ చిత్రం పహేలీలోని కొన్ని సన్నివేశాలను ఇక్కడ చిత్రీకరించారు. ఈ మెట్ల బావి టోంక్ నుండి 2 గంటల ప్రయాణంలో ఉంటుంది.

# సెకండ్ హ్యాండ్ కారు తీసుకొంటున్నారు ముందుగా ఇవి తెలుసుకోండి..!










సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు ఈ ముఖ్యమైన విషయాలను చెక్ చేసుకోండి. లేకుంటే మీరు పశ్చాత్తాపపడవలసి వస్తుంది. సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. లేకుంటే లక్షల్లో నష్టం వాటిల్లవచ్చు. ఈ టిప్స్ తెలుసుకొని ఆచరిస్తే సమస్య నుంచి బయటపడవచ్చు.సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు ఈ ముఖ్యమైన విషయాలను చెక్ చేసుకోండి. లేకుంటే మీరు పశ్చాత్తాపపడవలసి వస్తుంది. సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. లేకుంటే లక్షల్లో నష్టం వాటిల్లవచ్చు.సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు ఈ ముఖ్యమైన విషయాలను చెక్ చేసుకోండి. లేకుంటే మీరు పశ్చాత్తాపపడవలసి వస్తుంది. సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. లేకుంటే లక్షల్లో నష్టం వాటిల్లవచ్చు.

1 / 5

సెకండ్ హ్యాండ్ కొనుగోలు చేసే ముందు సర్వీస్ హిస్టరీ, ఇంటీరియర్, ఎక్స్‌టీరియర్, టైర్లు, ఇంజన్, ఫ్రేమింగ్, మైలేజ్, ఓడోమీటర్, టెస్ట్ డ్రైవ్, ఇంజిన్, ఇన్సూరెన్స్ పేపర్లు చెక్ చేసుకోవాలి.సెకండ్ హ్యాండ్ కొనుగోలు చేసే ముందు సర్వీస్ హిస్టరీ, ఇంటీరియర్, ఎక్స్‌టీరియర్, టైర్లు, ఇంజన్, ఫ్రేమింగ్, మైలేజ్, ఓడోమీటర్, టెస్ట్ డ్రైవ్, ఇంజిన్, ఇన్సూరెన్స్ పేపర్లు చెక్ చేసుకోవాలి.

2 / 5

మీకు నచ్చిన కారు కొన్న తర్వాత, మీరు దాని పరిస్థితిని తనిఖీ చేయాలి. లోపలి భాగాన్ని తనిఖీ చేయండి. బాడీతోపాటు ఫ్రేమింగ్ ఏమిటో క్షుణ్ణంగా పరిశీలించాలి. ఓడోమీటర్, టెస్ట్ డ్రైవ్, ఇంజిన్ కాకుండా, అన్ని ఇతర ముఖ్యమైన వాస్తవాలను తనిఖీ చేయాలి.మీకు నచ్చిన కారు కొన్న తర్వాత, మీరు దాని పరిస్థితిని తనిఖీ చేయాలి. లోపలి భాగాన్ని తనిఖీ చేయండి. బాడీతోపాటు ఫ్రేమింగ్ ఏమిటో క్షుణ్ణంగా పరిశీలించాలి. ఓడోమీటర్, టెస్ట్ డ్రైవ్, ఇంజిన్ కాకుండా, అన్ని ఇతర ముఖ్యమైన వాస్తవాలను తనిఖీ చేయాలి.

3 / 5

సర్వీస్ చరిత్రను తనిఖీ చేయడం మనం చాలాసార్లు మరచిపోతాం. దీనివల్ల భవిష్యత్తులో పెద్ద సమస్యలు తలెత్తుతాయి. కారు కొనడానికి వెళ్లినప్పుడు, ఖచ్చితంగా కారు సర్వీస్ చరిత్రను తనిఖీ చేయండి.సర్వీస్ చరిత్రను తనిఖీ చేయడం మనం చాలాసార్లు మరచిపోతాం. దీనివల్ల భవిష్యత్తులో పెద్ద సమస్యలు తలెత్తుతాయి. కారు కొనడానికి వెళ్లినప్పుడు, ఖచ్చితంగా కారు సర్వీస్ చరిత్రను తనిఖీ చేయండి.

4 / 5

ఇప్పటికే ఉన్న ఇన్సూరెన్స్ పేపర్లను క్షుణ్ణంగా తనిఖీ చేయండి. టెస్ట్ డ్రైవ్‌కు కూడా వెళ్లండి. గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో కారును నడపడానికి ప్రయత్నించండి. ఇవన్నీ చేస్తే మీరు మంచి సెకండ్ హ్యాండ్ కారును తీసుకోవచ్చు.ఇప్పటికే ఉన్న ఇన్సూరెన్స్ పేపర్లను క్షుణ్ణంగా తనిఖీ చేయండి. టెస్ట్ డ్రైవ్‌కు కూడా వెళ్లండి. గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో కారును నడపడానికి ప్రయత్నించండి. ఇవన్నీ చేస్తే మీరు మంచి సెకండ్ హ్యాండ్ కారును తీసుకోవచ్చు.

# ఈసారి ఇలా చేసి చూడండి
# మీ పిల్లలు కాకరకాయ రెసిపీని తప్పకుండా తింటారు

ఈసారి ఇలా చేసి చూడండి.. మీ పిల్లలు కాకరకాయ రెసిపీని తప్పకుండా తింటారు..! చిన్న పిల్లలు కాకరకాయ తినటానికి ఇష్టపడరని అనుకోవడం సాధారణం. కానీ సరైన పదార్థాలతో సరైన పద్ధతిలో తయారు చేస్తే పిల్లలు కూడా కాకరకాయను ఆసక్తిగా తింటారు. ఈ రుచికరమైన కాకరకాయ రెసిపీ ద్వారా చేదు తగ్గించి చిన్నారులకు అనుకూలంగా సులభంగా ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం. కాకరకాయను పెద్దలు మాత్రమే ఇష్టంగా తింటారు. కానీ పిల్లలు అస్సలు తినరు. దీనికి కారణం పిల్లలకి చేదుగా ఉన్న ఈ కూర నచ్చకపోవడం. అయితే సరైన పదార్థాలు ఉపయోగించి రుచిగా తయారుచేస్తే.. చిన్న పిల్లలు కూడా ఇష్టంగా తింటారు. తేలికైన పద్ధతిలో తయారు చేస్తే కాకరకాయకు ఉన్న చేదు తక్కువై పిల్లలకు కూడా తినడానికి అనుకూలంగా ఉంటుంది. ఇప్పుడు ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం. మొదట కాకరకాయను బాగా కడగాలి. తర్వాత ఉప్పు వేసిన నీటిలో కొంతసేపు ఉంచాలి. ఇది కాకరకాయలో ఉండే చేదును కొంతమేర తగ్గిస్తుంది. ఆపై కాకరకాయ తొక్కను తీసి చిన్న గుండ్రని ముక్కలుగా కట్ చేసుకోవాలి. విత్తనాలను తీసేయాలి. తరువాత ఉల్లిపాయను కూడా కాకరకాయ పరిమాణానికి సమానంగా చిన్న ముక్కలుగా కోయాలి. ముక్కలు ఒకే సైజులో ఉండేలా చూసుకోవడం ముఖ్యం తద్వారా మిశ్రమం బాగా కలుస్తుంది. దీఇప్పుడు కాకరకాయ ముక్కలు, ఉల్లిపాయ ముక్కలను నీటిలో వేసి సుమారు రెండు నిమిషాలు మరిగించాలి. మరిగిన తర్వాత కాకరకాయ మెత్తబడుతుంది. వెంటనే గ్యాస్ ఆపి, మిశ్రమాన్ని పక్కకు పెట్టి చల్లబరచాలి. చల్లబడ్డాక ఒక పాన్ తీసుకుని అందులో నూనె వేసి బాగా వేడి చేయాలి. నూనె వేడయ్యాక కాకరకాయ ముక్కలు వేసి జీలకర్ర జత చేయాలి. కొద్దిగా పసుపు కూడా వేసి కలిపి మిశ్రమం నూనె పసుపు రంగులోకి మారే వరకు వేయించాలి. కాకరకాయ కూరను మరింత రుచిగా చెయ్యడానికి ఉడికించిన కాకరకాయ ముక్కలు, ఉల్లిపాయ ముక్కలు ఒక గిన్నెలో వేసుకొని కొంచెం నూనెలో మధ్య మంట మీద వేయించాలి. తర్వాత వేయించిన



సోంపు పొడి, జీలకర్ర పొడి, కొత్తిమీర పేస్ట్, కారం కూడా వేసి కలపాలి. దీనివల్ల కూరకు మంచి వాసన వస్తుంది. ఇప్పుడు రుచికి సరిపడా ఉప్పు వేయాలి. కొంచెం అమ్చూర్ పొడి కూడా వేసి బాగా కలపాలి. అన్ని కలిసిన తర్వాత కొద్దిగా చక్కెర వేసి కలిపితే కాకరకాయ కొంచెం తియ్యగా కూడా ఉంటుందిఈసారి ఇలా చేసి చూడండి.. మీ పిల్లలు కాకరకాయ రెసిపీని తప్పకుండా తింటారు..! చిన్న పిల్లలు కాకరకాయ తినటానికి ఇష్టపడరని అనుకోవడం సాధారణం. కానీ సరైన పదార్థాలతో సరైన పద్ధతిలో తయారు చేస్తే పిల్లలు కూడా కాకరకాయను ఆసక్తిగా తింటారు. ఈ రుచికరమైన కాకరకాయ రెసిపీ ద్వారా చేదు తగ్గించి చిన్నారులకు అనుకూలంగా సులభంగా ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం. కాకరకాయను పెద్దలు మాత్రమే ఇష్టంగా తింటారు. కానీ పిల్లలు అస్సలు తినరు. దీనికి కారణం పిల్లలకి చేదుగా ఉన్న ఈ కూర నచ్చకపోవడం. అయితే సరైన పదార్థాలు ఉపయోగించి రుచిగా తయారుచేస్తే.. చిన్న పిల్లలు కూడా ఇష్టంగా తింటారు. తేలికైన పద్ధతిలో తయారు చేస్తే కాకరకాయకు ఉన్న చేదు తక్కువై పిల్లలకు కూడా తినడానికి అనుకూలంగా ఉంటుంది. ఇప్పుడు ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం. మొదట కాకరకాయను బాగా కడగాలి.

# ప్రజలకు భరోసా, ప్రజాద్రోహులకు దడ



బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సారాంశాన్ని, సందేశాన్ని ఒక్క మాటలో చెప్పాలంటే అది ప్రజలకు భరోసా, ప్రజా ద్రోహులకు దడ. ఆదివారం నాటి సభలో పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ఏమి మాట్లాడారన్నది సరే. కానీ, ఆ సభకు తెలంగాణ నలుమూలల నుంచి ప్రజలు అనూహ్యమైన రీతిలో అంత పెద్ద ఎత్తున కదలిరావటం, రాలేనివారంతా టీవీలకు అంకితమైపోవటం జరిగిందంటే తిరిగి కష్టాలలో చిక్కుకున్న తెలంగాణ సమాజం తన తరఫున ఒక స్టేట్‌మెంట్ ఇచ్చిందన్న మాట. కాంగ్రెస్ ప్రభుత్వ అధ్వాన్నపు పాలనపై అది వారి జడ్జిమెంట్ అన్న మాట. ఆ స్టేట్‌మెంట్‌పై, జడ్జిమెంట్‌పై కేసీఆర్ ప్రసంగం ఆమోదముద్ర వేసింది. కేసీఆర్ దశాబ్దాలుగా తన పాదాలను నేలపై మోపి, వేర్లను ప్రజల మధ్యకు వ్యాపింపజేసి, వారి నాడిని పట్టుకున్న నాయకుడు. కనుకనే తదనంతర కాలపు అభివృద్ధి, సంక్షేమాలకు నాంది అనదగిన ఆలోచనలు, ప్రజాప్రతినిధిగా చర్యలు అప్పటినుంచే మొదలయ్యాయి. ప్రజల ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలను పసిగట్టడం నుంచి ఆరంభించి, వారిని ఏకంజేసి, ఎన్నెన్ని కష్టనష్టాలూ సవాళ్లూ ఎదురైనా ప్రజలను రాజీలేకుండా లక్ష్యసిద్ధి వైపు నడపటం వరకు ప్రతిఫలించాయి. అటువంటి బలమైన పునాదులు ఉన్నందువల్లనే ఇప్పుడు ప్రజలకు, తెలంగాణకు ఎదురవుతున్న మరొక పరీక్షా సమయంలో ఆ ప్రజలను, తెలంగాణను మరొకమారు ఇంత బలంగా, వళ్లు జలదరించే రీతిలో ఉప్పెన వలె కదిలించగలిగారు. 2001లో పార్టీ స్థాపన నుంచి, 2025లో రజతోత్సవం వరకు గల మొత్తం క్రమాన్ని ఒకసారి సింహావలోకనం చేసినట్టయితే, ఈ ఘనత ఎటువంటిదో కరడుగట్టిన ప్రత్యర్థులైనా తమ మనసులలో అంగీకరించక తప్పదు. మొత్తం భారతదేశ రాజకీయ చరిత్రలో ఎన్నదగిన అధ్యాయాలలో ఇది ఒకటి. దేశాన్నంతా పరికించి చూస్తే బలమైన ప్రాంతీయ పార్టీలు ఏడెనిమిది వరకు ఉన్నాయి. కానీ, వాటిలో తృణమూల్ కాంగ్రెస్ మినహా తక్కినవన్నీ ప్రస్తుత నాయకులకు తమ పెద్దల నుంచి వారసత్వంగా వచ్చినవే. కేసీఆర్ స్వయంగా నెలకొల్పి, ప్రజల ఆకాంక్షలను వారి భాగస్వామ్యంతో ఒక భీషణమైన సుదీర్ఘ ఉద్యమం ద్వారా సాధించి, పాలించి, ఇప్పుడు తిరిగి సమాయత్తం చేస్తున్న క్రమంలో రజతోత్సవపు మైలురాయికి చేర్చిన పార్టీ బీఆర్ఎస్. అదీ ఆ పార్టీ విశిష్టత, చారిత్రాత్మకత. ఆ విధంగా వరంగల్ సభ తెలంగాణ ప్రజలు, కేసీఆర్ కలిసి చేసిన జాయింట్ స్టేట్‌మెంట్, లేదా ఉమ్మడి ప్రకటన. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై చెప్పిన ఉమ్మడి తీర్పు. ఇక తెలంగాణ చేయనున్నది ఈ సంకల్ప బలంతో ముందుకు కదలటమే. తన నేలను తిరిగి తన అధీనం చేసుకోవటమే. పార్టీ అధ్యక్షుని ప్రసంగాన్ని గమనిస్తే అది ఒక వ్యూహం ప్రకారం, ప్రణాళికాబద్ధంగా సాగినట్టు అర్థమవుతుంది. సభ సందర్భంలో ప్రధానమైన అంశాలు నాలుగున్నాయి. ఒకటి, ఇది రజతోత్సవం అయినందునా పార్టీ చరిత్రను, అందులో భాగంగా తెలంగాణ కడగండ్లు, ఉద్యమం, ఆ కడగండ్లకు కారణమైన కాంగ్రెస్, ఉద్యమకాలంలోనూ ఎన్నెన్ని సమస్యలు సృష్టించిందో ప్రజలకు గుర్తుచేయటం. రెండు, బీఆర్ఎస్ పాలనలో ఏమేమి మంచి జరిగి ప్రజల జీవితాలు మెరుగుపడ్డాయో, మొత్తం దేశంలోనే రాష్ట్రం పలు రంగాలలో అగ్రస్థానాలకు చేరిన తీరేమిటో తెలియజెప్పటం. మూడు, అంతకుమించి నూటొక్కటి చేయగలమన్న హామీలతో ఓటర్లను మభ్యపెట్టి గెలిచిన కాంగ్రెస్ చూస్తూ చూస్తుండగానే ప్రజలను ఎట్లా మోసగిస్తున్నదో ఆ ప్రజల సమక్షంలో వారితో కలిసిచెప్పుకోవటం. నాలుగు, సాధించుకున్న స్వరాష్ట్రం కండ్లముందే తెర్లవుతూ అన్ని తరగతుల ప్రజలు బాధలు పడుతుండగా తానిక మౌనంగా ఉండలేనని, ప్రజలతో పాటు తిరిగి కదిలి విపత్తు నిర్మూలనకు సాగుతానని పూర్తి భరోసానివ్వటం. ఆ ప్రకారం కేసీఆర్ ఏమి మాట్లాడారో చూసేముందు రెండు మాటలు చెప్పుకోవాలి. ఒకటి, వరంగల్ సభ సందర్భంగా ప్రజలు ఎటువంటి కేసీఆర్‌ను చూడాలనుకుంటున్నారో అటువంటి నాయకుడు వారికి కన్పించారు. ఆయన నుంచి ఏమి మాటలు వినాలని కోరుకుంటున్నారో ఆ మాటలు, అదే శైలిని చూశారు. తనను చూసి, విని ప్రేరణ పొందేందుకు పాతికేండ్లుగా అలవాటుపడినవారు, పార్టీ రజతోత్సవ వేళ అదే ఆశించి, చూసి, సంతృప్తి చెందారు. ఈ రెండున్నర దశాబ్దాల కాలంలో ఆయన ఉద్యమకారుడా, పాలకుడా, ప్రతిపక్ష నాయకుడా అన్న తేడాలు వారికి తోచలేదు. ఆ విధంగా రజతోత్సవ సందర్భం కేసీఆర్ నాయకత్వాన్ని, బీఆర్ఎస్ పార్టీని ఒక బలమైన శక్తిగా, ప్రజా పక్షపాతిగా సుస్థిరపరిచింది. ఈ వాస్తవాలు తెలిసి, మనసులో గుర్తించి కూడా 'ఆయన పని, ఆ పార్టీ పని అయిపోయి'దంటూ పైకి రాజకీయాల కోసం బీరాలు మాట్లాడే కాంగ్రెస్, బీజేపీలు, కొందరు మహా మేధావులు, తమకు వరంగల్ సభ కలిగించిన దిగ్భ్రాంతి నుంచి కొంతకాలం వరకు కోలుకోలేరు. పోతే, 'ఆపరేషన్ కగార్'ను కేంద్రం వెంటనే నిలిపివేసి నక్సలైట్లను చర్చలకు పిలవాలని కేసీఆర్ కోరటం గమనార్హమైన విశేషం. అక్కడ జరుగుతున్నది గిరిజనులను, యువకులను, ఊచకోత కోయటమని, అది ధర్మం కాదని అన్నారాయన. 'బలం ఉంది కదానని చంపుకుంట పోవుడు కాదు. అది ప్రజాస్వామ్యం కాదు%ఔ% నక్సలైట్లను పిలిచి చర్చలు జరపండి. వాళ్లు ఏమి మాట్లాడుతరో చూడండి. అదిగూడ తెల్లనా నల్లనా దేశం ముందరికి రానీయండి. అట్ల కాదు, మొత్తం నరికి పారేస్తం, కోసి పారేస్తం అంటే ఎట్లా? మిలిటరీ మీ దగ్గర ఉంది కాబట్టి కొడుతరు. కానీ, అది ప్రజాస్వామ్యం అనిపించుకోదు. అది ధర్మం కాదు' అన్న ఆయన, ప్రజలు ఆమోదించినట్టయితే ఆ మేరకు తీర్మానించి కేంద్రానికి లేఖ పంపగలమని ప్రకటించారు. ఈ సభా సందర్భంలో కేసీఆర్ 'ఆపరేషన్ కగార్' ప్రస్తావన తేవటం, ఆ చర్యలను వ్యతిరేకిస్తూ అంతగా మాట్లాడటం ఊహించనిదే గాక, ఆశ్చర్యాన్ని కూడా కలిగించింది. కాని కొంత ఆలోచిస్తే, అది సహజమైన స్పందన అనాలి. ఎందుకంటే, నక్సలైట్ ఉద్యమ సిద్ధాంతంతో, హింసతో ఎంతమాత్రం ఏకీభవించకపోయినా, ఆ ఉద్యమ కారణాలు సామాజిక సమస్యలతో, పేదరికంతో ముడిబడి ఉన్నటువంటివని కేసీఆర్‌కు పూర్తి అవగాహన మొదటినుంచి ఉంది. ప్రజాస్వామికవాదులందరి అవగాహన అది. ఇంకా చెప్పాలంటే, ఉద్యమాన్ని అణచివేస్తూ వస్తున్నవారికి కూడా ఆంతరంగికంగా తెలిసిందే. అందువల్లనే పేదరికం తొలగింపు అని కనీసం మాటలలోనైనా అంటారు. మరొక స్థాయిలో, ఒకప్పుడు రైతాంగ సాయు ధ పోరాటానికి, తర్వాత నక్సలైట్ ఉద్యమానికి తెలంగాణే కేంద్ర స్థానం. ప్రస్తుతం ఆపరేషన్ కగార్‌లో అక్కడ ప్రాణాలు కోల్పోతున్నవారు, ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్నవారు పలువురు తెలంగాణ వారు. మాజీ ఉద్యమకారులు, కళాకారుల పాత్ర తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో చాలా పెద్దది. బీఆర్ఎస్ అధికారానికి రాకముందు తెలంగాణలో ఎన్‌కౌంటర్ల పరిస్థితి ఏమిటో తెలిసిందే. తర్వాత, కేసీఆర్ విదేశాలలో ఉండగా, ఆయనకు తెలియకుండా జరిగిన ఒక ఘటన మినహా అవి పూర్తిగా ఆగిపోయాయి. తనకు నక్సలైట్లతో ఏకీభావం ఉందనలేము గాని, ఆ సామాజిక సమస్యల పట్ల, అందులోని ప్రజాస్వామిక వేదన పట్ల సానుభూతి ఉంది. అందువల్లనే వరంగల్ వంటి కేంద్రంలో ఆ వైఖరి తీసుకున్నారనాలి. అందులో గమనించదగ్గ మాటలు 'చర్చలకు పిలవండి, ఏమి మాట్లాడుతారో చూడండి, అది దేశానికి తెలియనివ్వండి, బలం ఉంది కదానని చంపేస్తామనటం ప్రజాస్వామ్యం కాదు, ధర్మం కాదు' అన్నవి. ఈ హేతుబద్ధమైన సూచనను కేంద్రం ఆమోదించగలదని భావించాలి. బీఆర్ఎస్ అధ్యక్షుని ప్రసంగపు ప్రధానాంశాలకు తిరిగివస్తే, అవన్నీ ప్రజలు ప్రత్యక్ష ప్రసారంలో విన్నవి, పత్రికలలో చదివినవే అయినందున ఇక్కడ వివరంగా రాయవలసిన అవసరం లేదు. కానీ, ఒక దృక్కోణం తీసుకొని కొంత విశ్లేషించుకోవాలి. ఆ విధంగా ఆయన మొదట చేసింది, దేశ స్వాతంత్ర్యానంతరం ప్రత్యేకంగా ఉండిన తెలంగాణను 1956లో ఆంధ్ర రాష్ట్రంతో బలవంతంగా విలీనం చేయటం నుంచి మొదలుకొని, ఈ నేలకు అన్యాయాలు, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాల అణచివేతలు, మలివిడత ఉద్యమకాలంలోనూ చేసిన మోసాలు, వీటన్నింటిలో నెహ్రూ, ఇందిరల నుంచి ఆరంభించి ఆ వంశీకులు, వారి పార్టీ, ఇక్కడి కాంగ్రెస్‌వాదులు చేసిన దగా, చివరికి 2014లో విధి లేక రాష్ట్రాన్ని సృష్టించినా ఇప్పుడు అధికారానికి వచ్చి ఏడాదిన్నర అయినా తిరగకముందే చేస్తున్న నష్టాలను అసమర్థ పాలనను ప్రజల దృష్టికి తేవటం ఒకటి. ఆ విధంగా మొదటినుంచి ఇప్పటివరకు తెలంగాణకు కాంగ్రెస్సే మొదటి విలన్ ఎట్లా అయిందనే చరిత్ర విడమరిచి చెప్పారు. రెండవ అంశం బీజేపీ. దాని శక్తి తెలంగాణలో స్వల్పమే గనుక, పైగా గత దశాబ్దాల కాలంగా దాని పాత్ర అంటూ లేనందున, ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్నా, ఇక్కడి నుంచి ఎంపీలు గెలిచినా, రాష్ట్రం కోసం చేసింది కూడా స్వల్పమేనని ఎత్తిచూపారు. అదే సమయంలో, ప్రధానమంత్రి మోదీ ఇంకా అధికారానికి రాకముందు ప్రచారకాలంలో ఆ తర్వాత కూడా 'తల్లిని చంపి బిడ్డను బతికించా'రంటూ తెలంగాణను అవమానించటాన్ని గుర్తుచేశారు. మోదీ దృష్టిలో ఉమ్మడి రాష్ట్రం తల్లి అన్న మాట. ఆయన పదే పదే కీర్తించిన ఆ తల్లి తన తెలంగాణ 'బిడ్డ'ను యాభై ఏండ్లకు పైగా ఎట్లా గొంతు నులుముతూ వచ్చిందో మాత్రం ఆయనకు పట్టలేదు. లేదా, అట్లా గొంతు నులిమితే ఆ 'తల్లి' ద్వారా తన ప్రయోజనాలు నెరవేరగలవని ఆయన ఆశించి ఉంటారనుకోవటం సరైనదవుతుందేమో. మూడవ అంశం రైతులు, నాల్గవది మహిళలు, అయిదవది యువకులు, ఆరవది సకల జనుల సంక్షేమ పథకాలు, ఏడవది పరిశ్రమలు, ఎనిమిదవది ఐటీ తదితర సర్వీస్ రంగాలు, తొమ్మిదవది రియల్ ఎస్టేట్, పదవది తెలంగాణ అనేక విధాలు గా వెనుకబడుతూ ఇతర రాష్ట్రాలతో పోల్చినప్పు డు బీఆర్ఎస్ పాలనా కాలపు ర్యాంకులు దిగజారుతుండటం. చివరిగా కేసీఆర్ అన్నది, ఇంతలోనే ఇట్లా జరుగుతుందనుకోలేదు. ఇది చూసి బాధ, దుఃఖం కలుగుతున్నాయి. కడుపులో కాలుతున్న ది. తెలంగాణ తిరిగి విజయపథంలో సాగి అందరి ముఖాలలో నవ్వు కనిపించాలి. అందుకోసం ఇక స్వయంగా క్షేత్రస్థాయిలో ప్రజల మధ్యకు రాగలనని ప్రకటించారాయన. ఒక ఉపమానం చెప్పవచ్చునో లేదో తెలియదు గానీ, రోగి కోరుకున్నది, వైద్యుడు సూచించింది రెండూ ఒకటే అయ్యా యి. అనగా, తెలంగాణలో ఇక ప్రజోద్యమ రాజకీయ రంగాన్ని చూస్తామన్న మాట.

# గబ్బు పడుతున్న గవర్నర్ వ్యవస్థ




దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాధినేతలు వర్సెస్ రాజ్యాంగాధినేతల మధ్య తలెత్తుతున్న ఘర్షణ వాతావరణం చర్చనీయాంశమవుతున్నది. కేంద్ర, రాష్ట్రాల్లో విభిన్న ప్రభుత్వాలున్నప్పుడు ఈ ఘర్షణ అనివార్యమవుతున్నది. అధికారాల విషయంలో ఎప్పుడూ ఏదో ఒక అలజడి రేగుతున్నది. కేరళ, తమిళనాడు ఇలా ఒక్కో రాష్ట్రంలో గవర్నర్ వ్యవస్థ వివాదమవుతున్నది. రాష్ట్రాలలో గవర్నర్లు, నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీతో సహా కేంద్ర భూభాగాల్లో లెఫ్టినెంట్ గవర్నర్లు లేదా అడ్మినిస్ట్రేటర్ ఉన్నారు. గవర్నర్ నామమాత్రపు అధిపతిగా వ్యవహరిస్తారు, అయితే నిజమైన అధికారం రాష్ట్రాలలో రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వారి మంత్రమండలికి, కేంద్ర పాలిత ప్రాంతాల్లో లెఫ్టినెంట్ గవర్నర్ లేదా అడ్మినిస్ట్రేటర్ వద్ద ఉంటుంది. ఢిల్లీ, పుదుచ్చేరి మినహా గవర్నర్ ఒక ముఖ్యమంత్రి నేతృత్వంలోని మంత్రుల మండలి సలహా ఆధారంగా పరిశీలన కొనసాగిస్తారు. ఆర్టికల్-153 ప్రకారం ప్రతి రాష్ట్రానికి ఓ గవర్నర్ ఉంటారు. గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లను రాష్ట్రపతి నియమిస్తారు. ఆర్టికల్ 154 ప్రకారం రాష్ట్ర గవర్నర్‌కు కార్యనిర్వాహక అధికారం ఉంటుంది. పరోక్షంగా మంత్రి పండలి ద్వారా పరిపాలన చేయవచ్చనేది దీనర్థం. గవర్నర్ వ్యవస్థ బ్రిటిష్ పాలన నుంచే ఉన్నది. బ్రిటిష్ చట్టాలకు అనుగుణంగా నాడు ఏర్పడిన ఈ వ్యవస్థ ఇప్పటికీ కొనసాగుతున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య గవర్నర్ వ్యవస్థ వారధిలా ఉండాలనే ఉద్దేశమే దానికి కారణం. కానీ, ఈ గవర్నర్ వ్యవస్థను ఆసరా చేసుకొని కేంద్రం రాష్ట్రాలపై ఆధిపత్యం చెలాయిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఓ బిల్లును ఆమోదించినప్పుడు స్పష్టత కోరే అధికారం గవర్నర్‌కు ఉన్నది. అయినా అమలుచేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే. దేశంలోని గవర్నర్లకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు మధ్య వివాదాలు కొత్తేమీ కాదు. గతంలో ఇలాంటి వివాదాలు తారస్థాయికి వెళ్లాయి. ఉదాహరణకు ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్ వర్సెస్ అక్కడి లెఫ్టినెంట్ గవర్నర్ మధ్య వివాదం. అసలు గవర్నర్ పదవి అనేది ఫెడరల్ వ్యవస్థలో ప్రధాన పాత్ర పోషించాల్సిన బాధ్యతాయుతమైన స్థానం. ఇక్కడ బాధాకరమైన విషయమేమంటే రాష్ట్రాల్లో ప్రత్యర్థి పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు, కేంద్రంలోని అధికార పార్టీకి అనుకూలంగా ఉన్న గవర్నర్లు ప్రభుత్వ విధానాలను అడ్డుకుంటున్నారనే ఆరోపణలు అంతకంతకూ అధికమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు ఒక చరిత్రాత్మకమైనదిగా మిగిలింది. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి వ్యవహారంపై ఇచ్చిన తీర్పులో, రాష్ట్ర శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్ తిరస్కరించినా, మళ్లీ అవే బిల్లులు తిరిగి రెండోసారి ఆమోదించి పంపినప్పుడు వాటిని రాష్ట్రపతికి పంపకుండా తన వద్దే ఉంచుకోవడాన్ని కోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రభావం చూపే అంశంగా ఉన్నదని, గవర్నర్ తన పదవి ద్వారా శాసనాధికారాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించవద్దని హెచ్చరించింది. బిల్లులను ఆమోదించడంలో ఆలస్యం చేయకూడదని, మూడు నెలల్లోనే నిర్ణయం తీసుకోవాలని సూచించింది. వైస్ చాన్స్‌లర్లు, ఇతర విద్యావ్యవస్థ సంబంధిత నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలపై జాప్యం చేయకూడదని ఈ తీర్పులో చెప్పింది. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు కేంద్ర, రాష్ట్ర సంబంధాల్లో స్పష్టత రావడంతో పాటు, ఫెడరల్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేవిధంగా ఉన్నది. కాబట్టి ఇప్పటికైనా గవర్నర్ల వ్యవహారశైలి మారకపోతే, ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లే ప్రమాదం ఉన్నది. కేంద్రంలో ప్రభుత్వం మారిన ప్రతీసారి రాష్ట్రాల్లో తమ ఇష్టానుసారంగా గవర్నర్లను మార్చే చర్యల వల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు గవర్నర్ వ్యవస్థ ఇబ్బందికరంగా మారింది. అందులో భాగంగానే మోదీ ప్రభుత్వం గవర్నర్లను అడ్డుపెట్టుకొని రాష్ట్రాల హక్కుల మీద, రాజ్యాంగంలోని ఫెడరల్ సూత్రాల మీద తీవ్ర దాడి చేయడం 2014 నుంచి జరుగుతున్నది. మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, తమిళనాడు, అరుణాచల్‌ప్రదేశ్, గోవా, కర్ణాటక, కేరళలో ఈ దాడులను చూశాం. రాజ్యాంగం ఇచ్చిన కొన్ని విచక్షణాధికారాలను ఉపయోగించుకొని గవర్నర్లు సమాంతర అధికార కేంద్రాలుగా మారడానికి ప్రయత్నిస్తున్నారు. కాబట్టి, గవర్నర్ పదవి వివాదాస్పదం కాకుండా కొన్ని మార్పులు చేయాల్సిన అవసరం ఉన్నది. 1. రాజకీయ రంగంతో సంబంధం లేని, పాలనలో నిష్ణాతుడిని గవర్నర్‌గా నియమించాలి. 2. గవర్నర్ నియామకానికి ముందు రాష్ట్రపతి సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ సలహాలను తీసుకోవాలి. 3. ప్రస్తుత రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉండని వ్యక్తిని నియమించాలని సూచించిన సర్కారియా, పూంఛీ కమిషన్ సిఫారసులను పాటించాలి. 4. గవర్నర్‌ను తొలగించడానికి మహాభియోగ తీర్మానం పద్ధతిని తీసుకురావాలి. 5. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలలో చొరబడి పెత్తనం చేయకుండా గవర్నర్‌ను సంతకాలకే పరిమితం చేయాలి. రాష్ట్రాల్లో వర్సిటీల చాన్స్‌లర్లుగా గవర్నర్లు ఉంటున్నారు. ఈ అధికారం వారికి రాజ్యాంగం కల్పించింది కాదు. రాష్ట్ర శాసనసభలు, చట్టాలు కల్పించాయి. ఈ అధికారాన్ని కూడా గవర్నర్లు దుర్వినియోగం చేస్తూ బీజేపీయేతర రాష్ట్ర ప్రభుత్వాలపై రాజకీయ దాడికి ఉపయోగించుకుంటున్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన శాసనసభ నిర్ణయాలను కేంద్రం చేత నామినేట్ చేయబడిన గవర్నర్ నిరాకరించడం ప్రజాస్వామ్యం మీద దాడిగానే పరిగణించాలి. రాజ్యాంగంలోని అన్ని మౌలిక అంశాల మీద అంటే లౌకికత్వం, ప్రజాస్వామ్యం ముఖ్యంగా పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఏ మాత్రం ప్రాధాన్యం లేకుండా ఆరో వేలుగా ఉండి, అసలు ప్రజాస్వామ్యాన్నే పెను ప్రమాదంలోకి నెడుతున్న ఈ గవర్నర్ వ్యవస్థ మన దేశానికి అవసరమా? అనే కోణంలో ఆలోచించాలి.

## ఇంజనీర్ల సలహా మండలి తక్షణావసరం!

కూతురు పెళ్లి, గంగ జాతర, పంట నూర్పిళ్లు, కుమ్మూ దుమ్మూ అన్నీ ఒకేసారి వచ్చి పడ్డాయనే సామెత ఉంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో సాగునీటి రంగం%-% ప్రధానంగా అంతర్ రాష్ట్ర జల వివాదాలు%-% ఇలాంటి దురవస్థనే ఎదుర్కొంటున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా అంతర్ రాష్ట్ర జల వివాదాలపై అవసరమైన మేరకు దృష్టి పెట్టడం లేదు. రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో అంతర్ రాష్ట్ర జల వివాదాల్లో సమగ్ర అవగాహన గల ఇంజనీరింగ్ వింగ్ ఉండాలి. సాధారణంగా ఇటువంటి వింగ్ జల వనరుల శాఖ కన్నా ముఖ్యమంత్రి అధీనంలో వుండాలి. కేసీఆర్ వ్యవహార సరళి అందరికీ నచ్చకున్నా గతంలో తెలంగాణలో అటువంటి వింగ్ ముఖ్యమంత్రి అధీనంలో పని చేసేది. ఆ సమయంలో మన రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కేసీఆర్‌తో చెట్టాపట్టాలేసుకు తిరిగినా ఆయన హయాంలోనూ ఈ విధానం అమలులో లేదు. ఇప్పుడు కూడా చంద్రబాబు నాయుడు వద్దా ఇది లేదు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి బనకచర్ల అనుసంధానం లాంటి భారీ సాగునీటి పథకం అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సకల యత్నాలు చేస్తున్నా ఇటువంటి ఏర్పాటు లేకపోవడంతో కొన్ని ఇబ్బందులు తప్పడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ తదుపరి రాష్ట్ర జల వనరుల శాఖలో పని చేసి ఉద్యోగ విరమణ చేసిన పలువురు నిపుణులైన ఇంజనీర్లు మనకు ఉన్నారు. వీరి సేవలు రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకొంటే మెరుగైన సత్ఫలితాలు పొందవచ్చు. వాస్తవంలో గోదావరి బనకచర్ల అనుసంధాన పథకాన్ని నవ్యాంధ్ర రిటైర్డ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రప్రథమంగా తెరమీదకు తెచ్చింది. గోదావరి కృష్ణ అనుసంధానం అంటూ కేసీఆర్, జగన్మోహన్‌రెడ్డి డ్రామాలాడిన సమయంలో అసోసియేషన్ తరపున ఈ ప్రతిపాదనతో జగన్మోహన్‌రెడ్డికి లేఖ రాశారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గోదావరి బనకచర్ల అనుసంధానం ప్రముఖంగా తెర మీదకు తెచ్చినపుడు కూడా ఈ అసోసియేషన్ విలువైన సూచన చేస్తూ ముఖ్యమంత్రికి లేఖ రాసింది. ఇలా మనకు గతంలో ఇరిగేషన్ శాఖలో పని చేసి ఉద్యోగ విరమణ చేసిన ప్రముఖులైన ఇంజనీర్లు ఉన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవ తీసుకొని ఇలాంటి వారితో సలహా మండలి ఏర్పాటు చేస్తే ఎంతో ఉపయుక్తం. కొత్త పథకాలకు డీపీఆర్‌లు రూపొందించే సమయంలోనూ, ట్రిబ్యునల్ వద్ద గాని గ్రీన్ ట్రిబ్యునల్ సుప్రీంకోర్టుల్లో కేసుల విచారణ సందర్భంలో సలహా మండలి సభ్యుల సేవలు ఉపయోగపడతాయి. కూటమి ప్రభుత్వం తన హయాంలో ఎన్నెన్నో భారీ సాగునీటి ప్రాజెక్టులు చేపట్టినా బచావత్ ట్రిబ్యునల్ అవశేష ఆంధ్రప్రదేశ్‌కు చేసిన కేటాయింపులు కాపాడుకోవడంపైనే రాష్ట్ర సాగునీటి రంగం భవిష్యత్తు ఆధారపడి ఉంది. ఇందులో ఏం తప్పిదం జరిగినా రాష్ట్ర ప్రభుత్వం నింద మోయవలసి ఉంది. పైగా జగన్మోహన్‌రెడ్డి, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ముందు ముద్దాయిలుగా నిలబడవలసి ఉంటుంది. గోదావరి బనకచర్ల అనుసంధానం, పోలవరం లాంటి పది ప్రాజెక్టులు కూడా బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపుల ముందు దిగదుడుపే. ఇప్పటివరకు వెలువడిన వార్తల మేరకు ట్రిబ్యునల్‌లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరఫున వాదనలు సమర్థవంతంగా వినిపించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి స్థాయిలో సమీక్షా సమావేశం జరగలేదు. అవతల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు సమావేశాలు, జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి రెండు సమీక్షా సమావేశాలు నిర్వహించారు. తుదకు ఆంధ్ర ప్రదేశ్‌లో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రైనా అలాంటి సమావేశం నిర్వహించినట్లు వార్తలు వెలువడలేదు. మరోవేపు అసలు ట్రిబ్యునల్ నియామకాన్నే సుప్రీంకోర్టులో సవాల్ చేసిన కేసు ఆ మధ్య విచారణకు వచ్చింది. కాని తర్వాత ఏమైనదీ తెలియదు. రాష్ట్ర విభజన చట్టం మేరకు రెండు రాష్ట్రాల మధ్య జల వివాదాలు పరిష్కారం కావలసి వుండగా **1956** అంతర్ రాష్ట్ర జల వివాద చట్టం కింద ట్రిబ్యునల్ నియామకం సరికాదనే వాదనతో కేసు నడుస్తోంది. అతి ముఖ్యమైన ఈ కేసులను ఢిల్లీ స్థాయిలో పర్యవేక్షణకు నిపుణులైన ఇంజనీరింగ్ అధికారులు నియమింప బడినట్లు కించిత్తు సమాచారం కూడా లేదు. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గోదావరి బనకచర్ల అనుసంధాన పథకాన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేస్తామని ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రకటించారు. ముఖ్యమంత్రి ఇంత పట్టుదలగా ఉన్న ఈ పథకం గురించి సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం కెవియట్ వేయవలసి ఉంది. వంశధార ట్రిబ్యునల్ తీర్పు గురించి ఇటీవల కేంద్ర జలశక్తి శాఖకు చెందిన ఒక డాక్యుమెంట్ సరికొత్త సమాచారం తెలియజేసింది. వంశధార ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టులో కేసులు నడుస్తున్నాయి. గాని సుప్రీంకోర్టు స్టే ఇవ్వలేదు. అయినా ట్రిబ్యునల్ తీర్పు గెజెట్ నోటిఫికేషన్ జరగలేదు. ఒకింత ఆశ్చర్యమే. **2010**లో నియమింపబడిన ట్రిబ్యునల్ **2017** సెప్టెంబర్‌లో మధ్యంతర తీర్పు ఇచ్చింది. **2018**లో ఒడిషా సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. కాని స్టే ఇవ్వలేదు. తిరిగి ట్రిబ్యునల్ తన తీర్పుకు వివరణ ఇస్తూ **2019**లో మరో తీర్పు ఇచ్చింది. ఆ వెంటనే ఒడిషా మరో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. అంతిమంగా ట్రిబ్యునల్ **2021** జూన్‌లో తుది తీర్పు ఇస్తే ఒడిషా ప్రభుత్వం మరో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. కాని సుప్రీంకోర్టు స్టే ఇవ్వలేదు. **2021**లో ట్రిబ్యునల్ తుది తీర్పు వచ్చిన తర్వాత ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి కేంద్ర జల వనరుల శాఖ మంత్రికి సెప్టెంబర్‌లో లేఖ రాసి చేతులు దులుపుకున్నారు. ఇప్పటికీ ఇదే పరిస్థితి కొనసాగుతోంది. వంశధార ట్రిబ్యునల్ ఆంధ్రప్రదేశ్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. నేరెడి వద్ద బ్యారేజీతో పాటు సైడ్‌వేర్ నిర్మాణానికి అనుమతి ఇచ్చింది. ఈ తీర్పు అమలు జరిగితే స్వల్ప వ్యయంతో వంశధార నాగావళి నదుల అనుసంధానం సులభతరమౌతుంది. రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ కెవి సుబ్బారావు ద్వారా తెలిసిన (ఆర్టికల్‌లో) సమాచారమేమంటే తీర్పు వెలువడిన అనంతరం చీఫ్ సెక్రటరీ ఒడిషా వెళ్లి ఒక కమిటీ తీర్పుకు అంగీకరించారని అనంతరం ఎవరూ దీని విషయం పట్టించుకోలేదట. కాని జగన్మోహన్‌రెడ్డి హయాంలో జరిగిన ఒక సమీక్ష సమావేశంలో సుప్రీంకోర్టులో కేసు పరిష్కారమైతే తప్ప ముందుకు వెళ్లలేమని రాష్ట్ర జల వనరుల శాఖాధికారులు తెలియజేశారు. ఇందులో ఏది వాస్తవమో కొమ్ములు తిరిగిన నేతలు శ్రీకాకుళం జిల్లాలో ఉన్నా ఎవరూ పట్టించుకోలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన వారి సేవలు ఈ సందర్భంగా ఉపయోగించుకొంటే ఇలాంటి మరుగు పడిన అనేక అంశాలు వెలుగుచూస్తాయి.

# జియో వినియోగదారులకు బంపర్ ఆఫర్.. తక్కువ ధరల్లో 200 రోజుల చెల్లుబాటు ప్లాన్




ఈ ప్లాన్‌లో జియో తన కస్టమర్లకు అనేక అదనపు ప్రయోజనాలను అందిస్తోంది. ఈ ప్లాన్ లో మీకు 90 రోజుల పాటు జియో హాట్ స్టార్ సబ్ స్క్రిప్షన్ ఉచితంగా లభిస్తుంది. దీనితో పాటు, కంపెనీ 50% క్లౌడ్ స్టోరేజీని.. నేటి యుగంలో రోజువారీ పనులు చాలా మొబైల్ ద్వారానే జరుగుతున్నాయి. అయితే రీఛార్జ్ ప్లాన్‌లు ఖరీదైనవి కాబట్టి, ప్రతి నెలా మొబైల్ ఫోన్‌ను రీఛార్జ్ చేయడం కూడా కొంచెం ఖరీదైనది. కానీ దేశంలోని ప్రముఖ టెలికాం సంస్థ ఇప్పుడు ఖరీదైన రీఛార్జ్ ప్లాన్‌లతో కోట్లాది మంది వినియోగదారులకు పెద్ద ఉపశమనం కలిగించింది. జియో తన పోర్ట్‌ఫోలియోకు తక్కువ ధరలకు దీర్ఘకాలిక చెల్లుబాటును అందించే అనేక ప్రణాళికలను జోడించింది. టెలికాం రంగంలో రిలయన్స్ జియో అతిపెద్ద రీఛార్జ్ ప్లాన్‌లను కలిగి ఉంది. జియో పోర్ట్‌ఫోలియోలో చౌకైన, ఖరీదైన ప్లాన్‌లు రెండూ అందుబాటులో ఉన్నాయి. అదేవిధంగా, కంపెనీ తన కస్టమర్లకు స్వల్పకాలిక,దీ ర్ఘకాలిక రీఛార్జ్‌లను అందిస్తుంది. మీరు జియో సిమ్ ఉపయోగిస్తుంటే, మీ బడ్జెట్, అవసరానికి అనుగుణంగా ఏదైనా ప్లాన్‌ను ఎంచుకోవచ్చు. మీరు ఖరీదైన నెలవారీ రీఛార్జ్ ప్లాన్‌లను మళ్లీ మళ్లీ తీసుకోకూడదనుకుంటే జియో మీ కోసం దాని జాబితాలో అనేక సరసమైన ప్లాన్‌లను జోడించింది. మీరు 365 రోజులు తగినంత డబ్బు ఖర్చు చేయలేకపోతే జియో పోర్ట్‌ఫోలియోలో 200 రోజుల పాటు ఉండే రీఛార్జ్ ప్లాన్ కూడా ఉంది. ఈ అద్భుతమైన ప్రీపెయిడ్ ప్లాన్ గురించి తెలుసుకుందాం. రిలయన్స్ జియో ప్రస్తుతం జాబితాలో ఉన్న 46 కోట్ల మంది కస్టమర్లకు రూ.2025 ఆఫర్ చేస్తోంది. మీరు ఒకేసారి అనేక నెలలు రీఛార్జ్ చేయడంలో ఇబ్బందిగా ఉంటే ఈ ప్లాన్‌ను ఎంచుకోవచ్చు. ఈ ప్లాన్‌లో జియో వినియోగదారులకు పూర్తి 200 రోజుల చెల్లుబాటును అందిస్తోంది. కూడా అందిస్తుంది.

### ఈ ప్లాన్ లో మీకు చాలా డేటా లభిస్తుంది:

ఈ రీఛార్జ్ ప్లాన్‌లో జియో కస్టమర్లకు అన్ని నెట్‌వర్క్‌లకు అపరిమిత కాలింగ్ సౌకర్యం అందిస్తుంది. మీరు స్థానిక, నెట్‌వర్క్‌లలో మాట్లాడవచ్చు. దీనితో పాటు, ఈ ప్యాక్ రోజుకు 100 ఉచిత లను కూడా అందిస్తుంది. దీనిలో లభించే డేటా ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఇందులో మొత్తం 500% డేటా లభిస్తుంది. మీరు ప్రతిరోజూ 2.5% వరకు హై-స్పీడ్ డేటాను ఉపయోగించవచ్చు. ఈ ప్లాన్‌లో జియో తన కస్టమర్లకు అనేక అదనపు ప్రయోజనాలను అందిస్తోంది. ఈ ప్లాన్ లో మీకు 90 రోజులఉచిత క్లౌడ్ స్టోరేజీని అందిస్తోంది. మీరు టీవీ ఛానెల్స్ చూస్తుంటే మీకు జియో టీవీ సౌకర్యం కూడా లభిస్తుంది

# ప్రపంచానికి 'బంగారు కొండ' ఆ దేశం
# మనమేమి తక్కువ కాదండోయ్..!



పసిడి పరుగులు పెడుతోంది.. సామాన్యునికి అందని రీతిలో వాటి ధరలు ఆకాశదేశాన విహరిస్తున్నాయి. మన దేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ద్రవ్యోల్బణ భయాలు, వాణిజ్య యుద్ధాల ఆందోళనలు, ఆర్థిక మాంద్యం ముప్పు వాంటి ప్రధాన కారణాలతో బంగారం ధరలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. ఈ క్రమంలో ప్రపంచంలోని అనేక కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోళ్లపై ఫోకస్ పెట్టాయి. ముఖ్యంగా అమెరికా, జర్మనీ, ఇటలీ, ఫ్రాన్స్, చైనా వంటి దేశాలు భారీగా బంగారం నిల్వలను సమకూర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. మన దేశంలోని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) కూడా ఇదే ఉద్దేశంతో ముందుకు సాగుతోంది. వీలైనంత ఎక్కువ బంగారం కొనుగోలు చేసేందుకు పావులు కదుపుతోంది. ఈ నేపథ్యంలో మన దేశంలో అసలు బంగారం నిల్వలు ఎన్ని ఉన్నాయి? ఇంకా ఎంత బంగారాన్ని కొనుగోలు చేయాలనుకుంటోంది? అందుకు గల ప్రధాన కారణాలు ఏమిటి? తెలుసుకుందాం రండి..

### ఆర్బీఐ వద్ద బంగారం ఎంతంటే..?

ప్రపంచ దేశాలన్నీ వీలైనంత ఎక్కువ బంగారం నిల్వలు ఉండేలా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి. ప్రస్తుతం మన దేశంలో 879టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయి. ఈ జాబితాలో అమెరికా నంబర్ వన్ స్థానంలో ఉంది. దాని వద్ద 8,133.46 టన్నులు ఉంది. ఆ తర్వాత స్థానంలో జర్మనీ 3,351.53 టన్నులు, ఇటలీ వద్ద 2,452.84 టన్నులు, ఫ్రాన్స్ 2,436.94 టన్నులు, చైనా 2,264.32 టన్నులు, స్విట్జర్లాండ్ 1,039.94 టన్నులు ఉన్నాయి. ఈ జాబితాలో భారత్ స్థానం ఏడు కాగా.. ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన జపాన్ 845.97 టన్నులతో ఎనిమిదో స్థానంలో ఉంది. మన ఆర్బీఐ వద్ద ఉన్న బంగారం కిలోలలో చూస్తే 8,79,000గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్ ధరల ప్రకారం దీని విలువ వేల కోట్ల డాలర్లు ఉంటుంది. మన కరెన్సీలో చూస్తే గ్రాముకు రూ. 10వేల చొప్పున లెక్కిస్తే సుమారు రూ. 8.79 లక్షల కోట్లు అవుతుంది. మన దేశ విదేశీ మారక నిల్వలో బంగారం వాటా 11.7శాతంగా ఉంది.

### నిల్వలు ఎందుకు పెంచుకోవాలి..

ప్రపంచ మార్కెట్ పై ద్రవ్యోల్బణ భయాలు, వాణిజ్య యుద్ధాల ఆందోళనలు, ఆర్థిక మాంద్యం ముప్పు వంటి ప్రభావం అధికంగా కనిపిస్తోంది. అంతేకాక అత్యంత విశ్వసనీయ రిజర్వ్ కరెన్సీగా ఉన్న అమెరికన్ డాలర్ తన ప్రాధాన్యతను కోల్పోతోంది. ఈ క్రమంలో బంగారం అనేది ఒక సురక్షితమైన పెట్టుబడి సాధనంగా పరిగణిస్తున్నారు. ఆర్థిక సంక్షోభం సమయంలో ఇది విలువను కాపాడుతుంది. అందుకే అన్ని దేశాల కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోళ్లపై దృష్టి పెట్టాయి. ఆర్బీఐ కూడా ఈ విషయంలో చురుకుగానే వ్యవహరిస్తోంది. 2024లో 72.6 టన్నులు, 2025 జనవరి, ఫిబ్రవరి నెలల్లో మరో 2.8 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది..

# కస్టమర్లకు దిమ్మదిరిగే ఆఫర్.. ఓలా స్కూటర్లపై రూ.40 వేల తగ్గింపు!



ఓలా వినియోగదారులకు బంపర్ ఆఫర్. అక్షయ తృతీయ సందర్భంగా ఓలా ఎలక్ట్రిక్ స్కూటర్‌లపై ఏకంగా రూ.40 వేల వరకు తగ్గింపును అందిస్తోంది. అంతేకాదు ఒక రోజులోనే డెలివరీ కూడా చేయనుంది. మరి ఏయే స్కూటర్లపై ఎలాంటి ఆఫర్ ఉందో చూద్దాం..ప్రస్తుతం మార్కెట్లో ఎలక్ట్రిక్ వాహనాలు దూసుకుపోతున్నాయి. కంపెనీ వివిధ రకాల ఎలక్ట్రిక్ వాహనాలను తయారు చేస్తూ వాహనదారులను ఆకట్టుకుంటున్నాయి. ఇక పెట్రోల్,డీజిల్ ధరలను దృష్టిలో ఉంచుకుని చాలా మంది వినియోగదారులు ఎలక్ట్రిక్ వాహనాల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ఓలా తన ఎలక్ట్రిక్ వాహనాలపై బంపర్ ఆఫర్‌ను ప్రకటించింది. అక్షయ తృతీయ శుభ సందర్భానికి ముందు ఓలా ఎలక్ట్రిక్ మొత్తం 1 పోర్ట్‌ఫోలియోపై ప్రత్యేక ఆఫర్‌లు, ప్రయోజనాలతో సహా 72-గంటల ఆఫర్లను ప్రకటించింది. 72 గంటల రష్‌లో భాగంగా వినియోగదారులు 2,3 మోడళ్లపై భారీ తగ్గింపును అందిస్తోంది. ఓలా ఎస్1 పోర్ట్ పోలియోపై బంపర్ రాయితీని ప్రకటించింది. జెన్2, జెన్3 మోడళ్లపై ఏకంగా రూ.40వేల వరకు డిస్కౌంట్ అందిస్తోంది. అంతేకాదు.. ఉచితంగా వారంటీని కూడా అందిస్తోంది. ఈ తగ్గింపు ఆఫర్లు ఏప్రిల్ 30వ తేదీ వరకు అందుబాటులో ఉండనున్నాయి. అయితే ఓలా ఎంపిక చేసిన స్కూటర్లపై మాత్రమే ఈ ఆఫర్ల ఉండనుంది. అంతేకాదు బుకింగ్ చేసుకున్న స్కూటర్లను ఒకే రోజులో కస్టమర్లకు డెలివరీ చేయనుంది.

# భారతీయ డ్రైవింగ్ లైసెన్స్‌తో ప్రపంచంలోని ఈ 25 దేశాలలో డ్రైవ్ చేయవచ్చు!



మీరు భారతీయ లైసెన్స్ తో ఎటువంటి అదనపు అనుమతులు లేకుండా ప్రపంచవ్యాప్తం గా మొత్తం 25 దేశాలలో డ్రైవ్ చేయవచ్చు. అదనంగా, డ్రైవింగ్ చేయడానికి అంతర్జాతీయ డ్రైవింగ్ పర్మిట్ (%×ఖూ%) అవసరమయ్యే కొన్ని దేశాలు ఉన్నాయి. అవేంటో చూద్దాం..

భారతదేశంలో డ్రైవింగ్ లైసెన్స్ ఉంటే వేరే దేశంలో డ్రైవ్ చేయవచ్చా? అంటే అవుననే సమాధానం వస్తుంది. మన భారత డ్రైవింగ్ లైసెన్స్‌తో కొన్ని దేశాల్లో డ్రైవింగ్ చేయవచ్చు. మీరు భారతీయ లైసెన్స్‌తో, ఎటువంటి అదనపు పర్మిట్లు లేకుండా, ప్రపంచవ్యాప్తంగా మొత్తం 25 దేశాలలో ఎటువంటి పరిమితులు లేకుండా డ్రైవ్ చేయవచ్చు. అదనంగా, డ్రైవింగ్ చేయడానికి అంతర్జాతీయ డ్రైవింగ్ పర్మిట్ (%×ఖూ%) అవసరమయ్యే కొన్ని దేశాలు ఉన్నాయి. ఆ పర్మిట్‌తో, మీరు 150 దేశాలలో డ్రైవ్ చేయవచ్చు. అయితే, భారతీయ లైసెన్సులు చెల్లుబాటు అయ్యే దేశాలకు అనేక షరతులు ఉన్నాయి. భారతీయ లైసెన్స్ వాస్తవానికి అక్కడ తాత్కాలికంగా చెల్లుతుంది. దీనికి కూడా అనేక షరతులు ఉన్నాయి

# అధిక భద్రత.. మంచి రాబడి మహిళలకు ఈ పథకాలు బెస్ట్

భారతదేశంలోని ప్రజలు భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని పొదుపు చేసే వారి సంఖ్య అధికంగా ఉంటుంది. ముఖ్యంగా మహిళల్లో పొదుపు శక్తిని పెంపొందించేందకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో మహిళల కోసం అందుబాటులో ఉన్న ప్రత్యేక పథకాల గురించి తెలుసుకుందాం. మహిళా సాధికారత కోసం ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెడుతున్నాయి. వారు ఆర్థిక స్వావలంభన సాధించేందుకు దోహదపడుతున్నాయి. అయితే అలాంటి పథకాలపై మన మహిళలకు అంతగా అవగాహన ఉండటం లేదు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక భద్రత కోసం లాభదాయకమైన అనేక పథకాలు ప్రవేశపెడుతోంది. ఇప్పటికే కొన్ని పథకాలు అందుబాటులో ఉండగా.. ఇంకా కొత్త పథకాలు తీసుకురావడంతో పాటు పాత పథకాలను కూడా ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ చేస్తూ.. మరింత ఆకర్షణీయంగా మార్చుతోంది. అలాంటి బెస్ట్ పథకాలు ప్రత్యేకించి మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

### పోస్టాఫీస్ మంత్లీ ఇన్ కమ్ స్కీమ్(ఎంఐఎస్)..

పోస్టాఫీస్ నిర్వహించే ఈ పథకం స్థిరమైన ఆదాయం నెలనెలా కావాలనుకునే వారికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. దీనిలో ఒకసారి పెట్టుబడి పెట్టి.. ప్రతి నెలా వడ్డీని పొందొచ్చు. ప్రస్తుతం వడ్డీ రేటు 7.40గా ఉంది. సింగిల్ గా లేదా జాయింట్ అకౌంట్ ఓపెన్ చేయొచ్చు. దీనిలో కనిష్టంగా రూ. 1000 నుంచి గరిష్టంగా సింగిల్ అకౌంట్లో రూ. 9లక్షలు, జాయింట్ ఖాతాలో అయితే రూ. 15లక్షల వరకూ పెట్టుబడి పెట్టొచ్చు.

### సుకన్య సమృద్ధి యోజన(ఎస్ఎస్‌వై)



ఇది ఆడ పిల్లలకు ఉద్దేశించిన పథకం. వారి చదువులు, పెళ్లి ఖర్చుల కోసం తల్లిదండ్రులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఉద్దేశించిన పథకం ఇది. ఇది అత్యధిక వడ్డీని అందించే స్కీమ్. 8.20శాతం వడ్డీ రేటు ఉంటుంది. 10ఏళ్ల లోపు వయసున్న ఆడ పిల్లల పేరు మీ అకౌంట్ ఓపెన్ చేయాలి. 15ఏళ్ల పాటు పెట్టుబడి కొనసాగించాలి. రూ. 250 నుంచి రూ. 1.50లక్షల వరకూ ఏడాది పెట్టుబడి పెట్టొచ్చు. మెచ్యూరిటీ తర్వాత అసలు, వడ్డీ కలిపి చెల్లిస్తారు. ఆదాయ పన్ను కూడా పడదు.

### మహిళా సమ్మాన్ సర్టిఫికెట్(ఎంఎస్ఎస్సీ)..

మహిళలకు ఉద్దేశించిన మరో మంచి స్కీమ్ ఉంది. దీనిని కేంద్ర ప్రభుత్వం 2023లో ప్రారంభించింది. దీనిలోకనిష్టంగా రూ. 1000 నుంచి గరిష్టంగా రూ. 2లక్షల వరకూ పెట్టుబడి పెట్టొచ్చు. ఈ స్కీమ్ రెండేళ్లలో మెచ్యూర్ అవుతుంది. 7.5శాతం వడ్డీ చెల్లిస్తారు. వాస్తవానికి మార్చి 31తోనే ఈ పథకం ముగిసింది. కేంద్ర ప్రభుత్వం దీనిని కొనసాగిస్తుందో లేదో తెలీదు. అయితే ఇప్పటికే పెట్టుబడి పెట్టిన వారు మెచ్యూరిటీ కోసం ఎదురు చూస్తున్నారు.

### పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్(పీపీఎఫ్)..

దీనిలో ఏటా పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. పోస్టాఫీసు లేదా ఏదైనా జాతీయ బ్యాంకులో ఈ ఖాతాను ప్రారంభించవచ్చు. ఒకరి పేరుతో మాత్రమే ఖాతాను ఓపెన్ చేయాల్సి ఉంటుంది. కాల వ్యవధి 15ఏళ్లు ఉంటుంది. మెచ్యూరిటీ తర్వాత అసలు, వడ్డీ కలిపి చెల్లిస్తారు. వడ్డీ రేటు 7.10శాతం వరకూ ఉంటుంది. ఏడాదికి కనీసం రూ. 500 నుంచి గరిష్టంగా రూ. 1.50లక్షల వరకూ డిపాజిట్ చేసే అవకాశం ఉంటుంది. ఇది కేవలం మహిళలకే ప్రత్యేకించింది కాదు.. అందరూ దీనిలో పెట్టుబడి పెట్టొచ్చు.

### నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్(ఎన్ఎస్సీ)..

మంచి ప్రయోజనాలు అందించే స్కీమ్ ఇది. ఈ పథకం వ్యవధి ఐదేళ్లు. 18 ఏళ్లు నిండిన వారు ఎవరైనా ఈ అకౌంట్ తెరవొచ్చు. అకౌంట్ హోల్డర్ మైనర్ అయితే వారి పేరున సంరక్షకులు ఖాతా తెరవొచ్చు. కనిష్టంగా రూ. 1000నుంచి గరిష్ట పరిమితి లేదు. దీనిపై వడ్డీ రేటు 7.70శాతంగా ఉంటుంది. మెచ్యూరిటీ తర్వాత అసలు, వడ్డీ కలిపి అందిస్తారు.అధిక భద్రత.. మంచి రాబడి.. మహిళలకు ఈ పథకాలు బెస్ట్..! భారతదేశంలోని ప్రజలు భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని పొదుపు చేసే వారి సంఖ్య అధికంగా ఉంటుంది. ముఖ్యంగా మహిళల్లో పొదుపు శక్తిని పెంపొందించేందకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో మహిళల కోసం అందుబాటులో ఉన్న ప్రత్యేక పథకాల గురించి తెలుసుకుందాం.

# రైలు ప్రయాణికులకు అలర్ట్ మే 1 నుంచి కొత్త రూల్ ఇక వారు స్లీపర్, ఏసీ బోగీల్లో ప్రయాణించలేరు!



సాధారణంగా వెయిటింగ్ టిక్కెట్లు ఉన్న ప్రయాణికులు స్లీపర్, ఏసీ కోచ్‌లలోకి ప్రవేశించి, కన్ఫర్మ్ అయిన టిక్కెట్లు ఉన్న ప్రయాణికుల సీట్లపై బలవంతంగా కూర్చోబెట్టడానికి ప్రయత్నించడం, దీనివల్ల ఇతర ప్రయాణీకులకు అసౌకర్యం కలుగుతుంది. అంతేకాకుండా, స్లీపర్ మరియు ఏసీ కోచ్‌లలో.. మీరు ఎక్కువగా రైలు ప్రయాణం చేసేవాళ్లు అయితే ఈ వార్త మీ కోసమే. భారత రైల్వే మే 1 నుండి టికెట్ నిబంధనలను కఠినతరం చేయబోతోంది. ఇప్పుడు వెయిటింగ్ టిక్కెట్లు ఉన్న ప్రయాణికులను స్లీపర్ లేదా %ూజ% కోచ్‌లలో ప్రయాణించడానికి అనుమతించరు. ఒక ప్రయాణికుడికి వెయిటింగ్ టికెట్ ఉంటే, వారు జనరల్ కోచ్‌లో మాత్రమే ప్రయాణించవచ్చు. మే 1 నుండి ఈ నిబంధనను కఠినంగా అమలు చేసిన తర్వాత ప్రయాణికులు వెయిటింగ్ టిక్కెట్లతో స్లీపర్, ఏసీ కోచ్‌లలో ప్రయాణించకుండా నిషేధించబడతారు. ఒక ప్రయాణికుడు స్లీపర్, %ూజ% కోచ్‌లో వెయిటింగ్ టికెట్ కలిగి ఉన్నట్లు తేలితే, %ుజు% అతనికి జరిమానా విధించవచ్చు లేదా జనరల్ కోచ్‌కు పంపవచ్చు. కన్ఫర్మ్ టిక్కెట్లతో ప్రయాణించే ప్రయాణికుల సౌలభ్యం కోసం ఈ నిబంధనను రూపొందించామని నార్త్ వెస్టర్న్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ కెప్టెన్ శశి కిరణ్ తెలిపారు. తద్వారా కన్ఫర్మ్ టిక్కెట్లు ఉన్న ప్రయాణికులు వేచి ఉన్న టిక్కెట్లు ఉన్న ప్రయాణికుల కారణంగా ప్రయాణంలో అసౌకర్యాన్ని ఎదుర్కోరు. సాధారణంగా వెయిటింగ్ టిక్కెట్లు ఉన్న ప్రయాణికులు స్లీపర్, ఏసీ కోచ్‌లలోకి ప్రవేశించి, కన్ఫర్మ్ అయిన టిక్కెట్లు ఉన్న ప్రయాణికుల సీట్లపై బలవంతంగా కూర్చోబెట్టడానికి ప్రయత్నించడం, దీనివల్ల ఇతర ప్రయాణీకులకు అసౌకర్యం కలుగుతుంది. అంతేకాకుండా, స్లీపర్ మరియు ఏసీ కోచ్‌లలో వెయిటింగ్ టిక్కెట్లు ఉన్న ప్రయాణికుల సంఖ్య పెరిగినప్పుడు, ప్రయాణికుల కదలికలు నిరోధించబడతాయి, దీనివల్ల ప్రయాణికులకు అసౌకర్యం కలుగడమే కాకుండా వారి ప్రయాణం చాలా కష్టమవుతుంది.

# బంగారం ప్రియులకు బ్యాడ్ న్యూస్.. తులం గోల్డ్ ఎంత పెరిగిందో తెలిస్తే షాకవుతార

అక్షయ తృతీయ మహా పండుగకు ముందే, బులియన్ మార్కెట్ లో పసిడి పరుగులు పెడుతోంది. తగ్గినట్లే తగ్గి పెరుగుతోంది. పన్ను , ఎక్సైజ్ సుంకం కారణంగా బంగారం, వెండి ధరలలో ప్రతిరోజూ హెచ్చుతగ్గులకు లోనవుతాతుంది. తాజాగా మరోసారి బంగారం ధర పెరిగింది.. పసిడి.. ప్రపంచ వ్యాప్తంగా బంగారానికి ఓ ప్రత్యేక స్థానముంది. గత కొన్ని రోజులుగా పసిడి పరుగులు పెడుతోంది. ఒక రోజు వంద తగ్గితే మరో రోజు అంతకు రెండింతింతలు పెరుగుతోంది. అయితే తాజాగా ఏప్రిల్ 29న దేశంలో గోల్డ్ రేట్లు పెరిగాయి. తులం బంగారంపై 440 రూపాయలు ఎగబాకింది. ఇక దేశంలోని ముఖ్యమైన నగరాల్లో గోల్డ్ ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర 89 వేల 995 రూపాయలు ఉండగా, అదే 24 క్యారెట్ల రేటు 98 వేల 120 రూపాయల వద్ద ఉంది. ఇక ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల



గోల్డ్ ధర 89,800 రూపాయలు ఉండగా, అదే 24 క్యారెట్ల ధర 97 వేల 970 రూపాయలు ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 89 వేల 800 రూపాయలు ఉండగా, 24 క్యారెట్ల ధర 97 వేల 970 రూపాయల వద్ద ఉంది. ఇక బెంగళూరులో 22 క్యారెట్ల తులం బంగారం 89 వేల 800 రూపాయల వద్ద ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర 97 వేల 970 రూపాయల ఉంది. ఇక వెండి ధరను పరిశీలిస్తే కిలో సిల్వర్ ధర లక్షా 5 వేల రూపాయల వద్ద ఉంది. గత ఒక సంవత్సరంలో పెట్టుబడిదారుల పోర్ట్‌ఫోలియోలలో బంగారం ప్రకాశించింది . మే 10, 2024 నుండి ఇప్పటివరకు బంగారం 30% కంటే ఎక్కువ రాబడిని ఇచ్చింది. అక్షయ తృతీయ (ఏప్రిల్ 30) సమీపిస్తున్న కొద్దీ, విలువైన ఎల్లో మెటల్ ఆకర్షణ మరింత బలంగా ఉంటుంది. అయితే, అధిక ధరల కారణంగా, కస్టమర్ సెంటిమెంట్‌లో మార్పు కనిపిస్తోంది.

# నెలకు రూ.127 ఖర్చుతో ఏడాది పాటు వ్యాలిడిటీ.. డేటా అపరిమిత కాల్స్

బీఎస్ఎన్ఎల్ తన కస్టమర్ల కోసం రెండు అద్భుతమైన వార్షిక ప్రీపెయిడ్ ప్లాన్‌లను ప్రవేశపెట్టింది. ఇవి డేటా, అపరిమిత కాలింగ్, రోజువారీ వంటి సౌకర్యాలను చాలా తక్కువ ధరకు అందిస్తున్నాయి. ఇందులో మీరు ఒక సంవత్సరం అంటే పూర్తి 365 రోజులు చెల్లుబాటు పొందుతారు..

ప్రైవేట్ టెలికాం కంపెనీలు తమ రీఛార్జ్ ప్లాన్‌లను ఖరీదైనవిగా మార్చినప్పటి నుండి, ప్రభుత్వ టెలికాం కంపెనీ బీఎస్ఎన్ఎల్ లక్షలాది మంది వినియోగదారులకు ఇష్టమైన టెలికాం కంపెనీగా మారింది. ప్రభుత్వ టెలికాం కంపెనీ ఎల్లప్పుడూ బడ్జెట్ ఫ్రెండ్లీ ప్లాన్‌లకు ప్రసిద్ధి చెందింది. ఇప్పుడు బీఎస్ఎన్ఎల్ తన కస్టమర్ల కోసం రెండు అద్భుతమైన వార్షిక ప్రీపెయిడ్ ప్లాన్‌లను ప్రవేశపెట్టింది. ఇవి డేటా, అపరిమిత కాలింగ్, రోజువారీ వంటి సౌకర్యాలను చాలా తక్కువ ధరకు అందిస్తున్నాయి. ఈ ప్లాన్‌ల ధర రూ. 1,515, రూ.1,499. ఇందులో మీ సగటు నెలవారీ ఛార్జీ రూ. 127 వరకు మాత్రమే వస్తుంది.

### బీఎస్ఎన్ఎల్ రూ.1,515 ప్లాన్:

దీని ధర రూ.1,515, దీనిలో మీరు ఒక సంవత్సరం అంటే పూర్తి 365 రోజులు చెల్లుబాటు పొందుతారు. అలాగే, ఈ ప్లాన్‌లో, వినియోగదారులు ప్రతిరోజూ 2% హై-స్పీడ్ డేటాను పొందుతారు. ఇది మాత్రమే కాదు, ఈ ప్లాన్ అపరిమిత వాయిస్ కాలింగ్ సౌకర్యం, రోజుకు 100 లను కూడా అందిస్తుంది. ఈ ప్లాన్‌లో ఎలాంటి సబ్‌స్క్రిప్షన్ లేనప్పటికీ, వినియోగదారులు మొత్తం సంవత్సరంలో మొత్తం 720 డేటాను పొందుతారు.

### నెలకు రూ. 127 మాత్రమే:

ఈ రూ.1,515 ప్లాన్‌ను 12 నెలలుగా విభజిస్తే, నెలవారీ ఖర్చు కేవలం రూ.126.25 అవుతుంది. అంటే దాదాపు రూ.127 చెల్లించడం ద్వారా మీరు ఒక సంవత్సరం పాటు రీఛార్జ్ టెన్షన్ నుండి విముక్తి పొందవచ్చు. మీరు ప్రతి నెలా రీఛార్జ్ చేయడం ఇబ్బందిగా భావిస్తే, నిరంతర కాలింగ్, ఇంటర్నెట్ ప్రయోజనాన్ని కోరుకుంటే, ఇది మీకు ఉత్తమ రీఛార్జ్ ప్లాన్ కావచ్చు.

### బీఎస్ఎన్ఎల్ రూ.1,499 ప్లాన్

ఇక మరో ప్లాన్ ధర రూ.1,499. దీనిలో మీరు 336 రోజులు, ఒక సంవత్సరం కన్నా కొంచెం తక్కువ చెల్లుబాటు పొందుతారు. అలాగే, ఈ ప్లాన్ మొత్తం 24%+దీ% డేటాను అందిస్తోంది కానీ ఇది మొత్తం చెల్లుబాటు వరకు ఉంటుంది. అంటే, మీరు ప్రతిరోజూ కాదు, ఒకసారి మాత్రమే డేటాను పొందుతారు. దీనితో పాటు, ఈ ప్లాన్ అపరిమిత కాలింగ్‌ను కూడా అందిస్తోంది. దీనితో మీరు ప్రతిరోజూ 100 సౌకర్యాన్ని కూడా పొందుతారు.

# కూటమి ఖాతాలో మరో మునిసిపాలిటీ.. బొబ్బిలి యుద్ధంలో నెగ్గిన కూటమి

విజయనగరం జిల్లా బొబ్బిలి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకున్నారు కూటమి నేతలు. అందుకోసం పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని నెగ్గించుకున్నారు. ఎలాగైనా మున్సిపల్ పీఠం దక్కించుకోవాలని కూటమి నేతలు, తమ పీఠాన్ని పదిలపరచుకోవాలని వైసీపీ నేతలు ఎవరికి వారే పక్కా స్కెచ్ తో క్యాంప్ పొలిటికల్స్‌కి తెరలేపినా చివరికి కూటమి నేతలే నెగ్గారు. కూటమి ఖాతాలో మరో మునిసిపాలిటీ.. బొబ్బిలి యుద్ధంలో నెగ్గిన కూటమి విజయనగరం జిల్లా బొబ్బిలి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకున్నారు కూటమి నేతలు. అందుకోసం పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని నెగ్గించుకున్నారు. ఎలాగైనా మున్సిపల్ పీఠం దక్కించుకోవాలని కూటమి నేతలు, తమ పీఠాన్ని పదిలపరచుకోవాలని వైసీపీ నేతలు ఎవరికి వారే పక్కా స్కెచ్ తో క్యాంప్ పొలిటికల్స్‌కి తెరలేపినా చివరికి కూటమి నేతలే నెగ్గారు. ఈ అంశంతో విజయనగరం జిల్లా రాజకీయాలు ఒక్కసారిగా రసవత్తరంగా మారాయి. నాలుగేళ్ల క్రితం వైసీపీ దక్కించుకున్న బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ పదవిని ఇప్పుడు అధికార కూటమి దక్కించుకునేందుకు పక్కా ప్రణాళిక రూపొందించుకుంది. బొబ్బిలి మున్సిపాలిటీపై ఎలాగైనా తమ జెండా ఎగురవేయాలని కూటమి చేసిన ప్రయత్నం సక్సెస్ ఫుల్ గా నెరవేరింది. అవిశ్వాసానికి కావలసిన మ్యాజిక్ ఫిగర్ ను సొంతం చేసుకునేందుకు ముందుగానే వైసీపీ కౌన్సిలర్లను తమ వైపు తిప్పుకుంది. బొబ్బిలి మున్సిపాలిటీలో మొత్తం 30 మంది కౌన్సిలర్లు ఉండగా, అవిశ్వాస తీర్మానంలో చైర్మన్ కు వ్యతిరేకంగా 20 మంది ఓటేస్తే వైసీపీ చైర్మన్ పదవి కోల్పోయే అవకాశం ఉంది. అనంతరం 16 మంది చేతులెత్తి కొత్త చైర్మన్ ను ఎన్నుకోవడానికి



అవకాశం ఉంటుంది.

# పల్లెటూరి అందంలో కేతిక సొగసు!



కేతిక శర్మ.. సోషల్ మీడియాలో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ను సంపాదించుకున్న ఈ బ్యూటీ నిత్యం గ్లామర్ తో వైరల్ అవుతూ ఉంటుంది. కా తన తాజా ఫోటోషూట్‌లో మాత్రం అమ్మడు ఊహించని విధంగా దర్శనమిచ్చింది. గ్రామీణ వాతా వరణంకు తగ్గట్టుగా సాంప్రదాయ టచ్‌తో అభిమానులను ఆకట్టుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఈ ఫోటోల్లో కేతిక తెలుగింటి అమ్మాయి రూపంలో సైకిల్ పక్కన నిలబడి కనిపిస్తుంది. / పసుపు రంగు బ్లౌజ్, పచ్చని లంగా, గోధుమ రంగు పట్టు శాలువాతో ఆమె లుక్ సంప్రదాయ సొగసుకు కొత్త డెఫినిషన్ ఇస్తోంది. “ఆమె ఎక్కడికి వెళ్లినా ఒక చిన్న మెరుపును వదిలి వేస్తుంది” అంటూ క్యాప్షన్ జత చేసి ఆమె పోస్ట్ చేసిన ఈ ఫోటోలు వైరల్‌గా మారాయి. బహుశా ఒక కొత్త పాత్రకు సంబంధించి హింట్ ఇచ్చినట్లు అర్ధమవుతుంది. ఈ లుక్‌లో కేతిక తన లంగా ఓనికి వెన్నెల హంగులు జోడించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇలాంటి ట్రెడిషనల్ లుక్‌లో కూడా ఆమె గ్లామర్‌ను ఫోటోషూట్ ద్వారా పంచుకోవడం ఆమె ప్రత్యేకత. ఈ ఫోటోల్లో మామూలుగా కాకుండా కేతిక తనలోని ఇన్నర్ బ్యూటీని ప్రదర్శించింది. ఆమె అందంలో ఎక్కడా లోపం లేకుండా సింపుల్‌గా ఉండేలా ఫోటోలను ప్లాన్ చేసిన విధానం ప్రత్యేకంగా చెప్పుకోవాలి. కేతిక శర్మ తన కెరీర్ విషయానికి వస్తే, ‘రొమాంటిక్’ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తరువాత ‘లక్ష్య’, ‘రంగ రంగ వైభవంగా’ వంటి సినిమాల్లో నటించి ప్రేక్షకుల దృష్టిని ఆక ర్షించింది. కానీ, ఈ చిత్రాలు ఆమెకు పెద్దగా విజయాలు ఇవ్వలేదు. బ్రో సినిమాలో చేసినప్పటికీ ఆమెకు టాలీవుడ్ లో బ్రేక్ రావడం కాస్త ఆలస్యం అయింది. అయినప్పటికీ ఆమె తన ప్రత్యేకమైన లుక్స్‌తో సోషల్ మీడియాలో మాత్రం క్రేజ్ సం పాదించు కుంటోంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండటం ద్వారా కేతిక యువతలో మంచి ఫాలోయింగ్ సంపాదించింది. రెగ్యులర్‌గా ఇలాంటి ట్రెడిషనల్ లుక్స్‌లో కూడా ఫోటోషూట్ చేయడం ద్వారా తన అభిమానులకు కొత్త అనుభూతిని పంచుతోంది.




# ‘మట్కా’ బ్యూటీ కన్నుల విందు

ఫెమినా మిస్ ఇండియా గ్రాండ్ ఇంటర్నేషనల్ 2018 కిరీటాన్ని సొంతం చేసుకుని సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి. 2021లో తెలుగు సినిమా ‘ఇచ్చట వాహనములు నిలుపరాదు’ తో టాలీవుడ్‌కి పరిచయం అయిన ఈ అమ్మడు తక్కువ సమయంలోనే స్టార్ హీరోల సినిమాల్లో హీరోయిన్‌గా నటించే అవకాశాలు దక్కించుకుంది. ఈ ఏడాది ఆరంభంలో మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబో మూవీ ‘గుంటూరు కారం’ లో నటించి ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా చేసినప్పటికీ మంచి గుర్తింపు దక్కిందని మీనాక్షి చౌదరి ఆనందం వ్యక్తం చేసింది. తాజాగా దుల్కర్ సల్మాన్‌తో కలిసి నటించిన ‘లక్కీ భాస్కర్’ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన మీనాక్షి చౌదరికి పాన్ ఇండియా స్థాయిలో భారీ విజయం దక్కింది. ఈ అమ్మడు నటించిన మట్కా సినిమా ఈనెల 14న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. మెగా హీరో వరుణ్ తేజ్, కరుణ కుమార్ కాంబోలో రూపొందిన మట్కా సినిమాలో మీనాక్షి చౌదరి లుక్ తో పాటు, పాత్ర చాలా విభిన్నంగా ఉంటుందని, కీలకంగా ఉంటుందని సమాచారం అందుతోంది. లక్కీ భాస్కర్‌తో సక్సెస్ జోరు మీదున్న మీనాక్షికి మట్కా సినిమా సైతం విజయాన్ని తెచ్చి పెట్టే అవకాశాలు ఉన్నాయని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. మట్కా సినిమా విడుదల అయిన వెంటనే మీనాక్షి చౌదరి ‘మెకానిక్ రాకీ’ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. విశ్వక్ సేన్ హీరోగా నటించిన మెకానిక్ రాకీ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆ సినిమాలో హీరోయిన్‌గా నటించిన మీనాక్షి చౌదరి మరోసారి హిట్ కొట్టే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. మొత్తానికి సినిమాలతో బిజీ బిజీగా ఉన్న మీనాక్షి చౌదరి సోషల్ మీడియాలోనూ మంచి ఫోటోలను షేర్ చేయడం ద్వారా పెద్ద ఎత్తున ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. ఇండస్ట్రీకి వచ్చి కొంత కాలమే అయినా అప్పుడే రెండు మిలియన్‌ల ఫాలోవర్స్ కి చేరువైంది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఎల్లో చీర కట్టు ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. నడుము అందం చూపిస్తూ చాలా పద్ధతిగా మీనాక్షి చౌదరి కనిపిస్తూ ఉన్నా నెట్టింట వైరల్ అవుతోంది. సోషల్ మీడియాలో ఈ ఫోటోలకు పెద్ద ఎత్తున లైక్స్ మరియు షేర్స్ దక్కుతున్నాయి. షేర్ చేసిన గంట వ్యవధిలోనే లక్షకు పైగా లైక్స్‌ను సొంతం చేసుకున్న ఈ ఫోటోలు కన్నుల విందుగా ఉన్నాయంటూ కామెంట్స్ వస్తున్నాయి. రాబోయే కాలంలో స్టార్ హీరోలకు మీనాక్షి చౌదరి మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా మారడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.



# చూపు తిప్పనివ్వని అందాల పాయల్





తెలుగు ప్రేక్షకులకు ‘ఆర్‌ఎక్స్ 100’ సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ పాయల్ రాజ్ పూత్ ఆ తర్వాత టాలీవుడ్‌లో బిజీ హీరోయిన్‌గా మారింది. తక్కువ సమయంలోనే ఎక్కువ సినిమాల్లో నటించింది. కేవలం హీరోయిన్‌గానే కాకుండా తనకు వచ్చిన ప్రతి ఆఫర్‌ను సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నాలు చేసింది. అంతే కాకుండా ఐటెం సాంగ్స్‌లోనూ నటించడం ద్వారా ఈ అమ్మడు తన పాపులారిటీని పెంచుకునే ప్రయత్నం చేసింది. సినిమాల్లో ఈ అమ్మడు బిజీ బిజీగా నటించడం మాత్రమే కాకుండా పలు సినిమాలతో మంచి నటిగా పేరు సొంతం చేసుకుంది, అలాగే కొన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. రాజ్‌పూత్ చివరగా గత ఏడాది మంగళవారం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్‌ను సొంతం చేసుకుంది. ఆ సినిమాలో పాయల్ నటన అవార్డ్ విన్నింగ్ లెవల్‌లో ఉందని విమర్శకులు సైతం ప్రశంసలు కురిపించారు. ఆ తర్వాత రక్షణ అనే సినిమాతో వచ్చినప్పటికీ పెద్దగా మెప్పించలేదు. ఈ ఏడాది ఒకే సినిమాకు పరిమితం అయిన పాయల్ వచ్చే ఏడాది తన నుంచి మూడు నాలుగు సినిమాలు వస్తాయని ఇటీవల ఒక చిట్‌చాట్ లో చెప్పుకొచ్చింది. త్వరలోనే సినిమాకు సంబంధించిన షూటింగ్స్‌ను ముగించాలని భావిస్తున్నట్లుగా పేర్కొంది. %యాశ్రీంశీ =ఘుం% – దీపికా పదుకొణేతో రోహిత్ శెట్టి సోలో సింగం! సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా పాయల్ రాజ్‌పూత్ సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడం జరుగుతోంది. తాజాగా మరోసారి తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా నెట్టింట అందరి దృష్టిని ఈ అమ్మడు ఆకర్షించింది. క్లీ వేజ్ షో తో పాటు టాప్ యాంగిల్ ఫోటోను షేర్ చేసిన పాయల్ రాజ్ పూత్ కన్నుల విందు చేసింది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. నెట్టింట గతంలో పాయల్ ఎన్నో స్కిన్ షో ఫోటోలు షేర్ చేసింది. అయితే ఈ ఫోటో చాలా స్పెషల్‌గా అందంగా ఉందని ఆమె ఫ్యాన్స్ తో పాటు పలువురు కామెంట్స్ చేస్తూ లైక్ షేర్ చేస్తూ ఉన్నారు. 2017లో పంజాబీ మూవీ తో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన పారాఇండస్ట్రీలో అడుగు పెట్టింది. తెలుగులో 2018లో ఆర్‌ఎక్స్ 100 సినిమాజ్ యల్ పూత్ తదుపరి సంవత్సరం వీరే కి వెడ్డింగ్ సినిమాతో హిందీ తో అడుగు పెట్టింది. ఆసినిమా తర్వాత పాయల్ రాజ్ పూత్ వెంకీ మామ, డిస్కో రాజా, ఆర్‌డీఎక్స్ లవ్, మంగళవారం ఇలా పలు సినిమాల్లో నటించింది. లేడీ ఓరియంటెడ్ సినిమాలతో పాటు ఐటెం సాంగ్స్‌లోనూ నటించడం ద్వారా ఈ అమ్మడు ఇండస్ట్రీలో మంచి గుర్తింపు సొంతం చేసుకుంది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332